


# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

జగన్‌రెడ్డి పాలనలో ప్రజలపై బాదుడు, పన్ను పోటు ప్రత్యక్షంగా చూశాం. పేదల్ని సుసంపన్నుల్ని చేయడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పని చేస్తోంది. గతంలోనూ అదే సంకల్పంతో పని చేసింది. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని సవాల్ చేసి చూపించాం. అలాంటి పరిస్థితులు మళ్లీ సృష్టిస్తాం. ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి నిత్యావసరాల ధరల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. ధరలు, ఛార్జీలు నియంత్రణలో పెట్టి పేదలపై భారం లేని వ్యవస్థల్ని ఏర్పాటు చేస్తాం. - నారా చంద్రబాబునాయుడు

**యువగళం పైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2904.9** కి.మీ.

29-11-2023 నడిచిన దూరం: **18.6** కి.మీ.



# యువగళానికి 'గోదావరి' సలాం!

## చంద్రబాబు అరెస్టుతో జగన్ సెల్ఫ్ గోల్!



- అవినీతి మరక అంటించాలని చూశారు...
- బాబు గొప్పతనమేంటో ప్రపంచానికి తెలిసింది!
- జగన్ సెల్ఫ్ గోల్ వల్లే టీడీపీ-జనసేన పొత్తు
- జగన్ జైలుకు వెళ్తున్నాడని తెలిసి అధికారుల పరార్
- జరిగేది క్లాస్‌వార్ కాదు... నిశ్శబ్ద విప్లవం...!
- ముమ్మిడివరాన్ని అవినీతికి అడ్డాగా మార్చిన పొన్నాడ!
- ముమ్మిడివరం బహిరంగసభలో యువనేత నారా లోకేష్

5

ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై

## సుప్రీం కోర్టులో నేడు విచారణ

**కీలక 17 ఏ తీర్పు ఎప్పుడా అని సర్వత్రా ఉత్కంఠ**



- ఎట్టి ఆధారాలు లేకుండా చంద్రబాబుపై సీఐడీ కేసు
- 17 ఏ తీర్పునిచ్చాకే ఫైబర్ నెట్ కేసులో బెయిల్ విషయం చేపడతామన్న సుప్రీం కోర్టు
- ధర్మాసనం ముందు నేడు కూడా లిస్ట్ కాని 17 ఏ తీర్పు
- పలు కేసులపై పడనున్న 17 ఏ తీర్పు ప్రభావం
- తీర్పు ఆలస్యంపై సర్వత్రా ఉత్కంఠ

2

## ఓటర్ల జాబితాలో అక్రమాలపై తెదేపా ఫిర్యాదు..

తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మీనా

8



## నేడు తిరుమలకు చంద్రబాబు

**రేపు శ్రీవారి దర్శనం**

అమరావతి: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం 5 గంటలకు తిరుమల చేరుకుంటారు. డిసెంబర్ 1వ తేదీ (శుక్ర వారం) ఉదయం శ్రీవారి దర్శనం అనంతరం తిరుమల నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1 గంట లకు గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి ఉండవల్లిలోని తన నివాసానికి వెళతారు.

## 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై నేడు సంకేతాలు

**ఓటరు మహాశయుని కరుణ ఎవరిపైన?**

9

ఈ రోజు సాయంత్రం వెల్లడి కానున్న ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు

ఏ పార్టీ హవా ఎట్లుందో తెలిసే అవకాశం ● ఊహించని ఫలితాలు ఏ మేరకు ఉండవచ్చు?

**దళితుల పంతం.. జగన్‌రెడ్డి అంతం:**

దళిత శంఖారావంలో నేతలు

11

**తెలంగాణలో నేడు పోలింగ్ సర్వం సిద్ధం**

17

చైతన్యరథం

## విశాఖ రుషికొండ తవ్వకాలపై హైకోర్టులో విచారణ డిసెంబరు 27కి వాయిదా

అమరావతి:విశాఖలోని రుషికొండపై అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేపడుతున్నారని టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్ వేసిన పిటిషన్ బుధవారం హైకోర్టు ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. ఈ విచారణలో కేంద్ర ప్రభుత్వం కూడా వాదనలు వినిపించింది. రుషికొండ పరిస్థితులపై డిసెంబరు మొదటి వారంలో కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ పంపే బృందం పరిశీలన చేపడుతుందని కేంద్రం తరపు న్యాయవాది వివరించారు. ఆ బృందం రుషికొండ పరిస్థితులపై నివేదిక రూపొందించి సమర్పిస్తుందని తెలిపారు. వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను డిసెంబరు 27వ తేదీకి వాయిదా వేసింది.

## ఏయూ మాజీ వీసీ అవినీతిపై పిటిషన్ విచారణ 8 వారాలు వాయిదా

అమరావతి: ఆంధ్రా యూనివర్సిటీ(ఏయూ)లో మాజీ వీసీ ప్రసాదరెడ్డి హయాంలో నిధుల మళ్లింపు, అవినితిపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. గవర్నర్ తీసుకునే నిర్ణయం మేరకు తదుపరి విచారణ చేపడతామని హైకోర్టు తెలిపింది.తదుపరి విచారణను 8వారాల పాటు వాయిదా వేసింది. ఏయూ మాజీ వీసీ పీవీజీడీ ప్రసాదరెడ్డి తన పదవీ కాలంలో ఏపీ విశ్వవిద్యాలయాల చట్టం, యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా పలు నియామకాలు చేపట్టారని ఆరోపిస్తూ ఇటీవల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అలుమ్ని అసోసియేషన్ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేసింది. నోటిఫికేషన్ లేకుండా వీసీ ప్రసాదరెడ్డి పోస్టులు భర్తీ చేశారని... వర్సిటీల పరిధిలో ఉన్న కళాశాలల్లో అక్రమ నియామకాలు చేపట్టారని పిటిషన్‌లో పేర్కొన్నారు. అలాగే ఆయా వివరాలతో కూడిన వినతిపత్రాన్ని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు కూడా సంఘం ప్రతినిధులు పంపారు. వీసీగా ప్రసాదరెడ్డి పదవీ కాలం ఈ నెల 24న ముగిసింది. నాలుగేళ్ల తన పదవీకాలంలో ఆయనతీసుకున్న అనేక నిర్ణయాలు వివాదా స్పదమయ్యాయి. ఆయన తీసుకున్న అడ్డగోలు నిర్ణయాల వల్ల పలువురు సీనియర్ ప్రొఫెసర్లు తమ అవకాశాలు కోల్పోయారని అలుమ్ని అసోసియేషన్ ఆరోపించింది. ప్రసాదరెడ్డిపై లోకాయుక్త లేదా హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని గవర్నర్‌కు పంపిన వినతిపత్రంలో కోరింది.

## స్కిల్ కేసులో ఉండవల్లి పిటిషన్‌పై హైకోర్టులో విచారణ డిసెంబర్ 13కి వాయిదా!

### సీబీఐతో విచారణ జరపాలని కోరుతూ పిటిషన్

అమరావతి: స్కిల్ డెవలప్ మెంట్ కేసు విచారణను సీబీఐకి అప్పజెప్పాలని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ హైకోర్టులో పిటిషన్ వేసిన సంగతి విదితమే. ఈ పిటిషన్‌ను బుధవారం హైకోర్టు విచారించింది. ఈ కేసులో కొందరికి మాత్రమే నోటీసులు అందాయని... మరికొందరికి అందలేదని పిటిషనర్ తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. 39మంది ప్రతివాదులకు నోటీసులు ఇచ్చామని,మిగతావారి అడ్రస్‌లు తప్పుగా ఉండటంతో అవి వారికి చేరలేదని కోర్టుకు రిజిస్ట్రార్ తెలిపారు. వీరికి వ్యక్తిగతంగా నోటీసులు ఇచ్చేందుకు సమయం కోరారు. ఈ నేపథ్యంలో తదుపరి విచారణను హైకోర్టు డిసెంబర్ 13కు వాయిదా వేసింది.

## ఐఆర్ఆర్ కేసులో చంద్రబాబు బెయిల్‌పై విచారణ రేపటికి వాయిదా

అమరావతి: ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్) కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఐఆర్ఆర్ ఎలైన్‌మెంట్‌లో అవకతవకలు జరిగాయంటూ సీఐడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. చంద్రబాబు తరపున ఇప్పటికే సీనియర్ న్యాయవాది నాగముత్తు వాదనలు వినిపించారు. ఈ కేసుకు సంబంధించి చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణకు రాగా ఏజీ వాదనల కోసం కేసును డిసెంబర్ 1వ తేదీకి వాయిదా వేశారు.

### అసైన్డ్ భూముల కేసు విచారణ 11కి వాయిదా

అటు, అసైన్డ్ భూముల వ్యవహారంలో మాజీ మంత్రి నారాయణ పిటిషన్లపైనా హైకోర్టులో విచారణ జరిగింది. నారాయణ ముందస్తు బెయిల్ పిటిషన్, క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం డిసెంబరు 11కి వాయిదా వేసింది. అంతేకాదు, తనపై లుకౌట్ నోటీసులు జారీ చేయడంపై నారాయణ అల్లుడు వరుణ్ దాఖలు చేసిన పిటిషన్ కూడా హైకోర్టులో విచారణకు వచ్చింది. సీఐడీ లుకౌట్ సర్క్యులర్ ను సవాల్ చేస్తూ వరుణ్ హైకోర్టును ఆశ్రయించారు. వరుణ్ సైతం అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో నిందితుడిగా ఉన్నారు. వరుణ్ పిటిషన్‌పై నేడు హైకోర్టులో విచారణ సందర్భంగా... కౌంటర్ దాఖలుకు మరింత సమయం కావాలని సీఐడీ తరపు న్యాయవాది విజ్ఞప్తి చేశారు. వాదనలు ముగిసిన పిమ్మట తదుపరి విచారణను హైకోర్టు డిసెంబరు 6వ తేదీకి వాయిదా వేసింది.

### ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టులో నేడు విచారణ

# కీలక 17 ఏ తీర్పు ఎప్పుడా అని సర్వత్రా ఉత్కంఠ

- ఎట్టి ఆధారాలు లేకుండా చంద్రబాబుపై సీఐడీ కేసు
- 17 ఏ తీర్పునిచ్చాకే ఫైబర్ నెట్ కేసులో బెయిల్ విషయం చేపడతామన్న సుప్రీం కోర్టు
- ధర్మాసనం ముందు నేడు కూడా లిస్ట్ కాని 17 ఏ తీర్పు
- పలు కేసులపై పడనున్న 17 ఏ తీర్పు ప్రభావం
- తీర్పు ఆలస్యంపై సర్వత్రా ఉత్కంఠ



ఫైబర్ నెట్ ప్రాజెక్టు అమలుకు సంబంధించి రాష్ట్ర సీఐడీ నమోదుచేసిన కేసులో తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన ముందస్తు బెయిలు పిటిషన్ పై సుప్రీం కోర్టులో నేడు విచారణ తిరిగి ప్రారంభం కానుంది. ఈ మేరకు న్యాయమూర్తులు అనిరుద్ధ బోస్, శ్రీమతి బేలా త్రివేది లతో కూడిన ప్రత్యేక ధర్మాసనం ముందు ఈ రోజు మధ్యాహ్నం విచారణ కోసం బెయిల్ పిటిషన్ లిస్ట్ అయింది.

గత తెలుగుదేశం ప్రభుత్వం దేశంలోకెల్ల అత్యంత తక్కువ ఖర్చుతో రాష్ట్ర వ్యాప్తంగా ఫైబర్ గ్రిడ్ ను ఏర్పాటు చేసి, అతి తక్కువ రేటుకు వినియోగదారులకు టీవీ, అంతర్జాలం(ఇంటర్నెట్), టెలిఫోన్ సేవలు అందించినా రాజకీయ కక్షతో ఎట్టి ఆధారాలు లేకుండా జగన్‌రెడ్డి ప్రభుత్వం తన కనుసన్నల్లో నడిచే సీఐడీ చేత చంద్రబాబుపై అక్రమంగా కేసు బనాయించింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు పెట్టుకున్న పిటిషన్ దీపావళి సెలవులకు ముందు అదే ద్విసభ్య ధర్మాసనం ముందు రెండుసార్లు విచారణకు వచ్చినా ఇరు పక్షాలు తమ వాదనలు వినిపించడానికి అవకాశం లభించలేదు. అంతకుముందే.. తనపై గవర్నర్ అనుమతి లేకుండా కేసులు నమోదు చేయటాన్ని ప్రశ్నిస్తూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసును క్వాష్ చేయాలంటూ సుప్రీం కోర్టులో చంద్రబాబు పిటిషన్ దాఖలు చేశారు. అవినీతి నిరోధక సవరణ చట్టం, 2018లోని సెక్షన్ 17ఏ ప్రకారం గతంలో ముఖ్యమంత్రిగా చేసిన తమపై గవర్నర్ అనుమతి లేకుండా కేసు పెట్టటాన్ని ప్రశ్నిస్తూ చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించడంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. చంద్రబాబుకు 17ఏ వర్తిస్తుందని ఆయన తరపు సీనియర్ లాయర్లు గట్టిగా వాదించారు.

### 17 ఏ తీర్పు ప్రాముఖ్యత

చంద్రబాబుకు 17ఏ వర్తింపుపై అనిరుద్ధ బోస్, శ్రీమతి బేలా త్రివేదిలతో కూడిన ధర్మాసనం ముందు సుదీర్ఘంగా జరిగిన ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత తీర్పును రిజర్వ్ చేసింది. ఈ విచారణతో పాటు ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా ధర్మాసనం ముందుకు వచ్చింది. బెయిల్ పిటిషన్‌పై విచారణను పలు మార్లు వాయిదా వేసిన ధర్మాసనం.. 17ఏ పై తమ తీర్పును ప్రకటించాక ఆ పిటిషన్ ను చేపడతామని చెబుతూ, దీపావళి సెలవులకు ముందు జరిగిన విచారణ సందర్భంగా ముందస్తు బెయిలు విచారణను నవంబర్ 30కి వాయిదావేస్తూ.. అప్పటి వరకు చంద్రబాబును అరెస్టు చేయొద్దని సీఐడీని ధర్మాసనం ఆదేశించింది.

సుప్రీం కోర్టు ధర్మాసనం రెండు మూడు సార్లు ఇచ్చిన సంకేతాల ప్రకారం ఇప్పటికే 17ఏపై తీర్పు రావాల్సివుంది. అయితే.. నేటి లిస్టులో కూడా ఈ తీర్పు విషయాన్ని పొందుపరచలేదు.

ఈ నేపథ్యంలో.. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబుకు ఇటీవల రాష్ట్ర హైకోర్టు మంజూరు చేసిన బెయిల్ ను రద్దు చేయాలంటూ జగన్ రెడ్డి ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ అంశాన్ని మంగళవారం విచారణకు చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. 17ఏ పై తీర్పు వచ్చిన తరువాతనే చంద్రబాబు బెయిలు రద్దు విషయాన్ని పరిశీలిస్తామని స్పష్టం చేసింది.

17ఏ సెక్షన్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు అన్వయిస్తుందని సుప్రీంకోర్టు తీర్పునిస్తే ఆయనపై రాష్ట్ర సీఐడీ అక్రమంగా నమోదుచేసిన 6 కేసులు(అంగళ్లు కేసు తప్ప) వీగిపోతాయని న్యాయకోవిదుల అభిప్రాయం.

17ఏ తీర్పునిచ్చాకే ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిలు విషయం చేపడతామన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలు, ఆ తీర్పు వచ్చాకే స్కిల్ కేసులో చంద్రబాబు బెయిలు రద్దు అంశాన్ని విచారిస్తామన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలు కూడా 17 ఏ తీర్పు ప్రాధాన్యతను వెల్లడించాయి. అందుకనే.. 17ఏ తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. మరి ఆ తీర్పు ఎప్పుడో?

# ‘వై ఏపీ నీడ్స్ జగన్’ కార్యక్రమంపై పిటిషన్

## సజ్జల, సీఎస్ సహా పలువురికి హైకోర్టు నోటీసులు

- రాజకీయ కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యక్రమంగా మార్చారంటూ పిటిషన్
- అధికార పార్టీకి ఓటు వేసేలా ప్రజలను ప్రభావితం చేస్తున్నారని ఆరోపణ
- జగన్‌ను కీర్తించడానికి కోట్లు ఖర్చు చేస్తున్నారన్న పిటిషనర్





అమరావతి: ‘వై ఏపీ నీడ్స్ జగన్’ అనే కార్యక్రమాన్ని వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలయింది. రాజకీయ పరమైన ఈకార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యక్రమంగా మార్చారంటూ మంగళగిరికి చెందిన జర్నలిస్టు కట్టెపోగు వెంకయ్య అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. ఆయన తరపున న్యాయవాదులు నర్రా శ్రీనివాస్,ఉమేశ్ చంద్ర పిటిషన్ వేశారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొనకుండా నియంత్రించాలని పిటిషన్‌లో కోరారు. ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సూచనల మేరకు ప్రభుత్వ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొంటు న్నారని ఆరోపించారు. సజ్జలతో పాటు చీఫ్ సెక్రటరీ, సాధారణ పరిపాలనశాఖ ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ్, పురపాలకశాఖ, గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీరు శాఖల ముఖ్య కార్యదర్శులను ప్రతివాదులుగా చేర్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీతో కలిసి ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు పనిచేయాలని మీడియా సమావేశంలో సజ్జల బహిరంగంగా చెప్పారని పిటిషన్‌లో పేర్కొన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టారని... అధికార పార్టీకి ఓటు వేసేలా ప్రజలను ప్రభావితం చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్‌ను కీర్తించడానికి కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. ఈ పిటిషన్‌ను బుధవారం హైకోర్టు విచారించింది. సజ్జల,చీఫ్ సెక్రటరీ, సాధారణ పరిపాలనశాఖ ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ్, పురపాలకశాఖ, గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీరు శాఖల ముఖ్య కార్యదర్శులకి నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణను 2 వారాలకు వాయిదా వేసింది.

# నా సన్నిహితుడికి జగన్ పాలనలో పదవి ఇచ్చారా: లోకేష్

### సాక్షి పత్రికకు సిగ్గు లేదా అని ప్రశ్న

ముఖ్యమంత్రి జగన్ భార్య భారతీరెడ్డి నడుపుతున్న సాక్షి పత్రికపై టీడీపీ యువనేత నారా లోకేశ్ విమర్శలు గుప్పించారు. తన సన్నిహితుడికి జగన్ పాలనలో టీటీడీ బోర్డు మెంబర్ పదవి ఇచ్చారా? ఏమ్మా భారతీ రెడ్డిగారు.. తప్పుడు సాక్షి పత్రికకు సిగ్గు అనేది లేదా అని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. పక్క రాష్ట్రాల్లో అక్రమాలకు పాల్పడ్డాడని అరెస్ట్ చేసిన బూదాటి లక్ష్మీనారాయణకు వైసీపీ పాలనలో టీటీడీ బోర్డు మెంబర్ పదవి ఎలా వచ్చింది అని ప్రశ్నించారు. ముడుపులు అందుకోకుండానే బూదాటి లక్ష్మీనారాయణను టీటీడీ బోర్డు మెంబర్ చేయాలని కరకట్ట కమల్ హాసన్ (మంగళగిరి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి) సిఫారసు చేశారా అని అడిగారు. ఇక డ్రామాలు కట్టిపెట్టు కరకట్ట కమల్ అని




ఎద్దేవా చేశారు. టీడీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త అబద్దయ్య మాట్లాడింది నూటికి నూరు శాతం నిజం.. అందుకు ఆయనను తాను అభినందిస్తున్నానని లోకేష్ చెప్పారు. ఈ మేరకు వార్తా పత్రికలో వచ్చిన ఒక కథనాన్ని ఎక్స్‌లో షేర్ చేశారు.

# యువగళం-జనవాణి

# 212వ రోజు




## 29-11 -2023

**సుంకరపాలెం, ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.**

### సైకో ముఖ్యమంత్రి అనాలోచిన నిర్ణయాలతో పోలీసులకూ తప్పని కష్టాలు!

ఈరోజు ముమ్మిడివరం ఉమెన్స్ కాలేజి వద్ద క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభించాను. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యంగా జనగళమే యువగళమై మహా ప్రభంజనంలా సాగుతున్న నా పాదయాత్ర ఈరోజు ముమ్మిడివరం నియోజకవర్గం ఐ.పోలవరం మండలం పాతఇంజరం వద్ద 2900 కి.మీ.ల మైలురాయి చేరుకోవడం ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా అధికారంలోకి వచ్చాక కల్లుగీత, కొబ్బరి దింపు కార్మికులకు బీమా అమలు చేస్తామని హామీ ఇస్తూ శిలాఫలకం ఆవిష్కరించాను. దీనివల్ల కోనసీమలోని వేలాది కార్మికులకు మేలు జరుగుతుంది. మార్గమధ్యలో ఓ స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ తమ సమస్యలను చెబుతూ... నక్సలైట్ ప్రభావిత ప్రాంతంలో విధులు నిర్వహించే వారితోపాటు మాకు కూడా ఇటీవల ప్రభుత్వం అలవెన్సులు తగ్గించింది. గతంలో వచ్చే జీతంతో పోలిస్తే నాకు నెలకు రూ.9వేల కోత పడింది. అవసరాన్ని బట్టి డ్యూటీ నిమిత్తం మేము రాష్ట్రమంతా వెళ్లాల్సి ఉంటుంది. అయినా అనాలోచితంగా ప్రభుత్వం మా అలవెన్సులో కోత విధించింది. రెండేళ్ల క్రితం నాకు విధినిర్వహణలో మోచేయికి దెబ్బ తగిలింది. పూర్తిగా కోలుకునేవరకు ప్రభుత్వం వైద్యసౌకర్యం కల్పించకపోవడంతో నా సొంత డబ్బుతో చికిత్స చేయించుకున్నా. జీతాలు కూడా సమయానికి పడక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయాడు. సైకో సిఎం అనాలోచిత నిర్ణయాల కారణంగా రాష్ట్రచరిత్రలో ఇదివరకెన్నడూ లేనివిధంగా పోలీసులు కూడా ప్రభుత్వం చేతిలో బాధితులుగా మారడం దురదృష్టకరం. కొందరు పోలీసులు అధికారపార్టీకి తొత్తులుగా మారి ప్రజలను, ప్రతిపక్షాలను ఇబ్బందులకు గురిచేస్తున్నా... వారి సమస్యలను చంద్రబాబు నేతృత్వంలో రాబోయే ప్రజాప్రభుత్వం పెద్దమనసుతో పరిష్కరిస్తుంది.

పాదయాత్ర దారిలో కొమనాపల్లికి చెందిన జనార్దన్ అనే మత్స్యకార సోదరుడు తమ కష్టాలను చెబుతూ.... మేము గోదావరి పాయలు, సముద్రంలో చేపలు పట్టుకుంటూ జీవనం సాగిస్తుంటాం. మాకు ప్రభుత్వం ప్రకటించిన మత్స్యకార భరోసా అందడం లేదు.గతంలో మాకు సబ్సిడీపై వలలు, బోట్లు ఇవ్వగా, ఇప్పుడు ఇవ్వడం లేదు. సొంతంగా కొనాలంటే రూ.3,500 దాకా ఖర్చవుతోంది. అవికూడా నాణ్యత లేక రెండు,మూడు నెలలకే చిరిగిపోతున్నాయి. వేటకు వెళ్లని సమయంలో ఇచ్చే సాయం కూడా మాకు రావడం లేదని ఆవేదన చెందాడు. ముమ్మిడివరం బస్టాండు కాలనీకి చెందిన పసుపులేటి చిట్టెమ్మ తన బాధలను చెబుతూ... తాత్కాలిక ప్రాతిపదికన పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్న నా భర్తకు రూ.12 వేలు జీతంగా ఇస్తున్నారు. దీనిని సాకుగా చూపి మా బిడ్డకు అమ్మఒడి, నాకు చేయూత ఆపేశారు. నేను కూలీ పనికి వెళ్తుంటాను. రెక్కాడినా డొక్కాడని మాలాంటి వారికి ప్రభుత్వ పథకాలను నిలిపేస్తే ఎలా జీవనం సాగించాలని వాపోయింది. ఉత్తుత్తి బటన్లు నొక్కుతూ పేదలను మోసగిస్తున్న ముఖ్యమంత్రి చిట్టెమ్మకు ఏం సమాధానం చెబుతారు?!

ముమ్మిడివరంలో కొందరు స్థానికులు ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ అవినీతి లీలల చిట్టాను నాకు అందజేశారు. నియోజకవర్గంలోని పాడైపోయిన రోడ్లపై తట్టెడు మట్టిపోయడం చేతగాని ఎమ్మెల్యే... అవినీతిలో మాత్రం మాస్టర్స్ డిగ్రీ సాధించాడు. అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో పొన్నాడ అక్రమార్జన రూ.400 కోట్ల పైమాటే. పేదల సెంటుపట్టాల కోసం ఆవాసయోగ్యం కాని భూములను తక్కువ ధరకి కొని ప్రభుత్వానికి బినామీ పేర్లతో అధిక ధరకు అమ్మి సొమ్ము చేసుకున్నాడు. ఎకరా రూ.15 లక్షల విలువ కూడా చేయని భూములను రూ.50 లక్షలకు అంటగట్టాడు. లే అవుట్లు వేసే రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి ఎకరానికి రూ.10 లక్షల చొప్పున వసూలు చేస్తున్నాడు. మత్స్యకార సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యే పొన్నాడ... ఓఎన్ జిసి ఇచ్చే పరిహారంలో వాటాల వసూళ్లు, వారికి కేటాయించిన డీజిల్ దారి మళ్లించడం ద్వారా అమాయకులైన మత్స్యకారుల పొట్టగొడుతున్నాడు. నియోజకవర్గంలో ఇసుక, మట్టిని అక్రమంగా తరలిస్తూ భారీగా అవినీతికి పాల్పడుతున్నాడు. ముమ్మిడివరం మండల పరిధిలోని గేదెల్లంక ఇసుక రీచ్‌లో ఎమ్మెల్యే అనుచరులు అడ్డగోలుగా దోచేస్తున్నారు. ఎమ్మెల్యే బావమరిది యానాం నుండి లిక్కర్ తెచ్చి ముమ్మిడివరంలో అమ్ముతూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నాడు. అభివృద్ధిని గాలికొదిలేసి దోచుకోవడమే పనిగా పెట్టుకున్న ఎమ్మెల్యే పొన్నాడ లాంటి అవినీతి అనకొండల బాగోతాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగట్టడానికే నేను యువగళం పాదయాత్ర చేస్తున్నాను... ప్రజలంతా నాతో గొంతుకలపండి.

Yours
Nara Lokesh

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

| ఇప్పటి వరకు నడిచిన దూరం: | బుధవారం నడిచిన దూరం: | 213వ రోజు 30-11-2023) |
|---|---|---|
| 2904.9 కి.మీ. | 18.6 కి.మీ. | ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గం |

**ఉదయం**

- 8.00 - సుంకరపాలెం క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.
- 9.00 - లచ్చిపాలెంలో స్థానికులతో సమావేశం.
- 9.15 - బాపనపల్లి సెంటర్‌లో స్థానికులతో సమావేశం.
- 10.00 - పి.మల్లవరంలో స్థానికులతో సమావేశం.
- 11.30 - తాళ్లరేవు వినాయకుడి గుడి వద్ద స్థానికులతో సమావేశం.
- 11.45 - తాళ్లరేవు సెంటర్ లో స్థానికులతో సమావేశం.
- 12.15 - సీతారాంపురంలో కార్పెంటర్లతో సమావేశం.
- 1.00 - కోరంగి సెంటర్ లో స్థానికులతో మాటామంతీ.
- 1.10 - కోరంగిలో శెట్టిబలిజ సామాజికవర్గీయులతో ముఖాముఖి.
- 2.10 - కోరంగిలో భోజన విరామం.

**సాయంత్రం**

- 4.00 - కోరంగి నుంచి పాదయాత్ర కొనసాగింపు.
- 4.45 - పటవల జంక్షన్ లో రైతులతో సమావేశం.
- 6.00 - మట్లపాలెంలో స్థానికులతో మాటామంతీ.
- 6.30 - జి.వేమవరంలో స్థానికులతో సమావేశం.
- 6.45 - చొల్లంగిపేట సెంటర్ లో బిసిలతో సమావేశం.
- 8.15 - చొల్లంగిపేట విడిది కేంద్రంలో బస.

# గుంతలున్నాయి చూస్కోండి

**వైసీపీ బస్సు యాత్రపై అయ్యన్న చమత్కారం**

Ayyanna Patrudu @AyyannaPatruduC · 2h ·
గుంతలున్నాయి చూస్కోండి 😂 #GunthalaRajyamAP
#WhyAPHatesJagan

YSR Congress Party @YSRCParty · 7h
Day 24 - సామాజిక సాధికార యాత్ర! 🚌

నేడు కురుపాం, మచిలీపట్నం నియోజకవర్గాల్లో సామాజిక సాధికార బస్సు యాత్ర.

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు అయ్యన్న పాత్రుడు మరోసారి తనదైన చమత్కారంతో ఎక్స్ వేదికగా వైసీపీ ప్రభుత్వానికి కౌంటర్ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం ఇటీవల మొదలు పెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర కురుపాం, మచిలీపట్నం నియోజకవర్గాల్లో సాగుతుందని బుధవారం వైసీపీ సోషల్ మీడియాలో పోస్టు చేసింది. దీనిపై అయ్యన్న స్పందించారు. వైసీపీ చేపట్టిన బస్సు యాత్ర సాఫీగా సాగాలంటే రాష్ట్రంలో రోడ్లుబాగుండాలని, కానీ వైసీపీ ప్రభుత్వంలో రోడ్లపై గజానికో గుంత... అడుగుకో గొయ్యి ఉందన్నారు. రోడ్లపై అన్ని గుంతలున్నాయి చూస్కోండి అంటూ ఎక్స్ వేదికగా కామెంట్ చేశారు. అయ్యన్నపాత్రుడు కామెంట్‌కు పలువురు లైక్ కొట్టి ప్రభుత్వ తీరును ఎండగట్టారు.

**X COUNTER**

# వినాశకాలే విపరీత బుద్ధి అంటే ఇదేగదా?

**ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలపై వర్ల రామయ్య మండిపాటు**

Varla Ramaiah
@VarlaRamaiah
బుద్దిలేని ఎమ్ ఎల్ ఏ లు రాష్ట్రంలో చాల మంది వున్నారు. అందులో ప్రముఖుడు కాకినాడ ద్వారంపూడి రెడ్డి గారు. ముఖ్యమంత్రి పదవి రాజ్యాంగం ప్రకారం ఏ మతానికి రిజర్వ్ చేయలేదు. కాని, కాకినాడ రెడ్డి మాత్రం,మన సి ఎమ్ క్రైస్తవుడే వుండాలంటున్నాడు. వినాశకాలే -విపరీత బుద్ధి: అంటే ఇదేగదా?హత విధీ!

కాకినాడ నగర ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యాలు చేశారు. ఎన్నికలకు మహా అయితే 140 రోజుల గడువుంది... ఆ తర్వాత రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎవరో తేలిపోతుంది. తప్పకుండా ఒక క్రైస్తవుడు.. అదే జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండాలనేది నా కోరిక..' అని కాకినాడ నగర ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ విషయంపై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య స్పందించారు. "బుద్ధిలేని ఎమ్మెల్యేలు రాష్ట్రంలో చాలా మంది వున్నారు. అందులో ప్రముఖుడు కాకినాడ ద్వారంపూడిరెడ్డి గారు. ముఖ్యమంత్రి పదవి రాజ్యాంగం ప్రకారం ఏ మతానికి రిజర్వ్ చేయలేదు. కాని, కాకినాడరెడ్డి మాత్రం, మన సి ఎమ్ క్రైస్తవుడే వుండాలంటున్నాడు. వినాశకాలే - విపరీత బుద్ధి అంటే ఇదేగదా? హత విధీ!" అని వర్ల రామయ్య ఎక్స్ వేదికగా మండిపడ్డారు.

# 350 కోట్ల ఇసుక డబ్బు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి?

**ఇసుక టెండర్ సొమ్ములో సగం మాయం**

**ఎక్స్ వేదికగా జగన్ ప్రభుత్వంపై దేవినేని ఉమా మండిపాటు**

అమరావతి (చైతన్యరథం): వైసీపీ అధికారంలోకి వచ్చీ రాగానే... నూతన ఇసుక విధానం పేరుతో నెలల తరబడి ఇసుక అందుబాటులో లేకుండా చేసింది. చివరకు జేపీ వెంచర్స్ కు ఇసుక టెండర్లు అప్పగించారు. జేపీ వెంచర్స్‌కు ఇచ్చిన రెండేళ్ల ఇసుక కాంట్రాక్టు ఈ ఏడాది మే 2వ తేదీతో ముగిసిపోయింది. అప్పటికి ఉన్న రూ.350 కోట్ల ఇసుక నిల్వలు మాయం అయ్యాయి. నిబంధనల ప్రకారం ఆ ఇసుకను జేపీ సంస్థ గనుల శాఖ డైరెక్టర్‌కు అప్పగించాలి. కానీ.... అలా అప్పగించలేదు. వైసీపీ నేతలే ఎక్కడికక్కడ ఇసుకను సొంత అడ్డాలకు తరలించి అమ్మేసుకున్నారని దేవినేని ఎక్స్ వేదికగా జగన్ ప్రభుత్వం తీరును ఎక్స్ వేదికగా ఎండగట్టారు.







## ముమ్మిడివరం నియోజకవర్గంలో


# హోరెత్తిన యువగళం

**అడుగడుగునా యువనేతకు నీరాజనాలు ◆ పాత ఇంజరం వద్ద 2,900 కి.మీ.లకు చేరిన పాదయాత్ర**

ముమ్మిడివరం: యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు కోనసీమలో అపూర్వ స్పందన లభిస్తోంది. ముమ్మిడివరం నియోజకవర్గంలో కొనసాగుతున్న లోకేష్ పాదయాత్ర జన నీరాజనాలతో హెూరెత్తుతోంది. 212వ రోజు బుధవారం ముమ్మిడివరం ఉమెన్స్ కళాశాల వద్ద క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన పాదయాత్రకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ముమ్మిడివరం సెంటర్ లో జరిగిన బహిరంగసభకు భారీగా జనం హాజరయ్యారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యంగా జనగళమే యువగళమై మహా ప్రభంజనంలా సాగుతున్న యువగళం పాదయాత్ర ముమ్మిడివరం నియోజకవర్గం ఐ.పోలవరం మండలం పాతఇంజరం వద్ద 2900 కి.మీ.ల మైలురాయి చేరుకుంది. ఈ సందర్భంగా కల్లుగీత, కొబ్బరి దింపు కార్మికులకు బీమా అమలు చేస్తామని హామీ ఇస్తూ యువనేత లోకేష్ శిలాఫలకం ఆవిష్కరించారు. దీనివల్ల కోనసీమలోని వేలాది కార్మికులకు మేలు జరుగుతుంది. ముమ్మిడివరం, కొమానపల్లి, అన్నంపల్లి, మురమళ్ల, కొమరగిరి, ఎదుర్లంక, పాత ఇంజరం మీదుగా సుంకరపాలెం సెంటర్ వరకు పాదయాత్ర కొనసాగింది. మురమళ్ల సమీపంలోని గోదావరి పాయ వద్ద మత్స్యకారులు బోట్లపై యువగళం జెండాలు, బెలూన్లను ప్రదర్శించి లోకేష్ కు సంఘీభావం తెలిపారు. దారిపొడవునా వివిధ వర్గాల ప్రజలు యువనేతను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టారు. యువనేతను కలిసిన వారిలో డ్వాక్రా మహిళలు, గౌడలు, దళితులు, బుడగజంగాలు, వివిధ గ్రామాల ప్రజలు ఉన్నారు. యువగళం పాదయాత్రకు సంఘీభావంగా జనసేన కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు. 212వ రోజు యునేత లోకేష్ 18.6 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2904.9 కి.మీ.ల మేర పూర్తయింది. గురువారం కోరంగిలో యువనేత లోకేష్ శెట్టిబలిజలతో ముఖాముఖి సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు.



















# చంద్రబాబు అరెస్టుతో జగన్ సెల్ఫ్ గోల్!

- అవినీతి మరక అంటించాలని చూశారు...
- బాబు గొప్పతనమేంటో ప్రపంచానికి తెలిసింది!
- జగన్ సెల్ఫ్ గోల్ వల్లే టీడీపీ-జనసేన పొత్తు
- జగన్ జైలుకు వెళ్తున్నాడని తెలిసి అధికారుల పరార్
- జరిగేది క్లాస్‌వార్ కాదు... నిశ్శబ్ద విప్లవం...!
- ముమ్మిడివరాన్ని అవినీతికి అడ్డాగా మార్చిన పొన్నాడ!
- ముమ్మిడివరం బహిరంగసభలో యువనేత నారా లోకేష్



ముమ్మిడివరం: జగన్ ఒక సెల్ఫ్ గోల్ స్పెషలిస్ట్... సింపుల్ గా చెప్పాలి అంటే భస్మాసురుడు.. తాజాగా జగన్ వేసుకున్న సెల్ఫ్ గోల్ చంద్రబాబు అరెస్ట్ అని టీడీపీ యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ముమ్మిడివరంలో జరిగిన యువగళం బహిరంగసభలో యువనేత లోకేష్ మాట్లాడుతూ... జగన్ అనుకున్నది ఒక్కటి... అయ్యింది ఇంకొకటన్నారు. చంద్రబాబుకి అవినీతి మరక అంటించాలని అక్రమంగా అరెస్ట్ చేసాడు. కానీ చంద్రబాబు గొప్పతనం ప్రపంచానికి తెలిసింది. ఇప్పటి యువత కి ఆయన విజన్ ఏంటో అర్థమైంది. కుటుంబాన్ని కూడా కాదనుకొని ప్రజల కోసం ఆయన పడ్డ కష్టం అందరికీ తెలిసింది. చంద్రబాబు అవినీతి చేసారు అంటే ఎవరూ నమ్మడం లేదని ప్యాలెస్ బ్రోకర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నాడు. ప్రజల్ని నమ్మించడానికి మేము తిప్పలు పడుతున్నామని బహిరంగంగా చెప్పాడు. 53 రోజులు న్యాయానికి సంకెళ్లు వేసారు. చంద్రబాబుని జైల్లో బంధించారు. కానీ ఆఖరికి నిజమే గెలిచిందని లోకేష్ ఉద్ఘాటించారు.

### ఫ్యాన్ మాడి మసైపోవడం ఖాయం

ముమ్మిడివరం మాస్ జాతర అదిరిపోయింది. లోక్ సభ స్పీకర్‌గా ఎదిగిన దివంగత నేత బాలయోగి రాజకీయం ప్రస్థానం మొదలైంది ముమ్మిడివరం నియోజకవర్గం నుండే. బాలయోగీశ్వరస్వామి దేవాలయం ఉన్న పుణ్యభూమి ముమ్మిడివరం. ఎంతో ఘన చరిత్ర ఉన్న ముమ్ముడివరం నేలపై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం. ఉభయ గోదావరి జిల్లాల్లో జన ప్రభంజనం చూసాను. మరో మూడు నెలల్లో ఫ్యాన్లు మాడి మసై పోవడం ఖాయమని లోకేష్ అన్నారు.

### టీడీపీ-జనసేన పొత్తు కుదరొద్దని కుయుక్తులు!

జగన్ కి ఆత్మలతో మాట్లాడే జబ్బు ఉంది... టీడీపీ - జనసేన పొత్తు కుదరకుండా చూడమని ఆత్మ చెప్పినా జగన్ సెల్ఫ్ గోల్ వలన పొత్తు కుదిరింది. చంద్రబాబు అక్రమ అరెస్ట్ ని ఖండించి పవన్ కళ్యాణ్ పొత్తు ప్రకటించారు. మరో మూడు నెలల్లో రాబోయేది టీడీపీ - జనసేన ప్రభుత్వమే. బాంబులకే భయపడని కుటుంబం మనది...జగన్ పెట్టే కేసులకు, అరెస్టులకు భయపడతామా? భయం మా బ్లడ్ లో లేదు బ్రదర్ జగన్. యువగళాన్ని ఆపడానికి జగన్ అనేక ప్రయత్నాలు చేసాడు. రాజారెడ్డి రాజ్యాంగం ఇచ్చి పోలీసుల్ని పంపాడు... నేను అంబేద్కర్ రాజ్యాంగం చూపించి సమాధానం చెప్పాను. పిల్ల సైకోలను పంపి గుడ్లు వేయించాడు.. పసుపు సైన్యం వాళ్ల మొహం మీద ఆమ్లెట్ వేసి పంపిందని లోకేష్ చమత్కరించారు.

### మరో మూడునెలల్లో వైసీపీ ప్యాకప్!

జగన్ ఆపితే ఆగిపోవడానికి నేను ప్యాలస్ లో బ్రోకర్ ని కాదు... నేను ప్రజల్లో ఒక్కడిని.. నేను ముందే చెప్పా సాగనిస్తే పాదయాత్ర.. అడ్డుకుంటే దండయాత్ర అని. జగన్ పనైపోయింది. మరో మూడు నెలల్లో వైసీపీ ప్యాకప్ ఖాయం. ఈ మాట నేను అనడం లేదు. జగన్ దగ్గర పనిచేసిన అధికారులే అంటున్నారు. కొంతమంది అధికారులు ఢిల్లీ కి వెళ్లేందుకు దరఖాస్తులు పెట్టుకున్నారు అంట. వాళ్లు ఢిల్లీకి వెళ్తున్నారు అంటే అర్థం ఏంటి? జగన్ జైలుకి వెళ్ళిపోతున్నాడు. డెప్యుటేషన్ పెట్టుకున్న వారిలో కొంతమంది జగన్ చెప్పిన మాట విని చట్టాన్ని ఉల్లంఘించిన వాళ్లు కూడా ఉన్నారు. ఢిల్లీకి వెళ్ళిపోయినా చేసిన తప్పులకు శిక్ష అనుభవించడం తప్పదని లోకేష్ స్పష్టం చేశారు.

### జగన్‌కి టీచర్లు అంటే కోపమెందుకంటే?

జగన్ కి టీచర్లు అంటే కోపం. టెన్త్ క్లాస్ పేపర్లు కొట్టేసినప్పుడు టీచర్లు జగన్ ని గట్టిగా వాయించారు. అప్పటి నుండి టీచర్లు పై జగన్ కక్ష పెంచుకున్నాడు. కరోనా టైం లో టీచర్ల ను మద్యం దుకాణాల ముందు నిలబెట్టి అవమానించాడు. రకరకాల యాప్స్ పెట్టి వేధించాడు. ఆ తరువాత ఎన్నికల విధుల నుంచి తొలగించాడు. ఎన్నికల సంఘం ఉపాధ్యాయులను ఎన్నికల విధుల్లో వినియోగించాలని చెప్పింది. టీచర్లు లేకుండా చేసి ఎన్నికల్లో అక్రమాలు చెయ్యాలని జగన్ వేసుకున్న ప్లాన్ తుస్సుమంది. మరోసారి జగన్ కి టీచర్ల మీద కోపం వచ్చింది. ఇప్పుడు ఏకంగా మెమోలు ఇస్తున్నారు. ఏ తప్పు చేయకపోయినా అడ్డగోలుగా మెమోలు ఇస్తున్నారు. ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, ఇతర బెనిఫిట్స్ రాకుండా మెమోలు ఇస్తున్నారు. టీడీపీ - జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే టీచర్ల సమస్యలు అన్ని పరిష్కరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### జగన్ మందు విషం కంటే ప్రమాదం!

రోజుకి క్వార్టర్ మద్యం తాగే వాళ్ల దగ్గర నుండి జగన్ సొంతానికి ఎంత కొట్టేస్తున్నాడో తెలుసా? క్వార్టర్ పై రూ.25 రూపాయలు. నెలకి రూ. 750, ఏడాదికి రూ. 9 వేలు, 5 ఏళ్లకు ఎంత.. రూ.45 వేలు. అంటే రోజుకి క్వార్టర్ తాగే వ్యక్తి జగన్ కి కడుతున్న జే ట్యాక్స్ రూ.45 వేలు. ప్రభుత్వానికి కట్టే ట్యాక్స్ గురించి నేను చెప్పడం లేదు. ఇది జనం రక్తం తాగుతూ జగన్ సంపాదిస్తున్న సొమ్ము. ఎన్నికల ముందు మద్యపాన నిషేధం తరువాతే ఓట్లు అడుగుతా అన్నాడు. కానీ గెలిచిన తరువాత సొంత లిక్కర్ కంపెనీలు, ప్రభుత్వ మద్యం దుకాణాలు తెరిచాడు. జగన్ అమ్ముతున్న జే బ్రాండ్ మద్యం విషం లాంటిది. విషం కంటే ప్రమాదం.

రాష్ట్రంలో ఏ ఆసుపత్రి కైనా వెళ్లి డేటా తీసుకోండి. గత నాలుగున్నర ఏళ్లలో జే బ్రాండ్ లిక్కర్ తాగి చనిపోతున్న వాళ్లు వేల సంఖ్యలో ఉన్నారు. జే బ్రాండ్ లిక్కర్ లో ఉండే ప్రమాదకరమైన కెమికల్స్ దెబ్బకి శరీరంలో అవయవాలన్నీ డ్యామేజ్ అవుతున్నాయి. మహిళల తాళిబొట్లు తెంచుతున్నావ్, పసుపు కుంకుమ చెరిపేస్తున్నావ్. ఈ పాపం నిన్ను ఊరికే వదలదు జగన్ అని లోకేష్ హెచ్చరించారు.

### క్లాస్ వార్ కాదు... సైలెంట్ వార్!

జగన్ క్లాస్ వార్ జరుగుతోంది అంటున్నాడు. కానీ జరగబోయేది సైలెంట్ వార్. నిశబ్ద విప్లవం. జగన్ పేదలకు - పెత్తందారులకు మధ్య యుద్ధం అంటున్నాడు. జరగబోయేది పేదలకు - దోపిడీదారులకు మధ్య యుద్ధం. లక్ష కోట్లు ఆస్తి ఉన్నవాడు పేదవాడా? లక్ష రూపాయల చెప్పులు వేసుకునే వాడు పేదవాడా? వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ తాగేవాడు పేదవాడా? బెంగుళూరులో ప్యాలస్, హైదరాబాద్‌లో ప్యాలస్, తాడేపల్లి లో ప్యాలస్, ఇడుపులపాయలో ప్యాలస్, ఇప్పుడు వైజాగ్ లో మరో ప్యాలస్ కట్టాడు.

ఇన్ని ప్యాలస్‌లు ఉన్నవాడు పేదవాడా? సిమెంట్ కంపెనీలు, పవర్ ప్లాంట్లు, సొంత పత్రిక, టీవీ ఛానల్ ఉన్నవాడు పేదవాడా? రుషి కొండను కొట్టేసి రూ. 450 కోట్లతో ప్యాలస్ కట్టుకున్నవాడు పేదవాడా? పేదవాళ్లకు జగన్ కట్టే ఇళ్లు చిన్నపిల్లాడు తోస్తే పడిపోతున్నాయి. జగన్ పేదవాడు కాదు... దేశంలోనే అతిపెద్ద దోపిడీదారు. జగన్ కి పేదవాళ్లు మంచి ఇంట్లో ఉండటం ఇష్టం ఉండదు. అందుకే టీడీపీ కట్టిన టిడ్కో ఇళ్లు ఇవ్వకుండా వేధిస్తున్నాడని లోకేష్ విమర్శించారు.

### కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్ జగన్!

జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా. జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. కిలో టమాటో రూ.100, కిలో పచ్చిమిర్చి రూ.100. జగన్ కి దమ్ముంటే స్టిక్కర్ ఇంటికి వెయ్యటం కాదు.. కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న బీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ జగన్ అని లోకేష్ అన్నారు.

### మహిళలను ఆదుకునేందుకు మహాశక్తి

జగన్ మహిళల్ని నమ్మించి మోసం చేసాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు ఏం మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు రూ. 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తా అని మోసం చేసాడు. 2900 కి.మీ.ల పాదయాత్రలో మీ కష్టాలు చూసాను...కన్నీళ్లు తుడుస్తాను . భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించాం. మహాశక్తి పథకం కింద... 1) ఆడబిడ్డ నిధి: 18 ఏళ్లు నిండిన మహిళలకు - నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు. 2) తల్లికి వందనం: పాఠశాలకు వెళ్లే ప్రతి బిడ్డకు ఏడాదికి రూ.15 వేలు. ఇద్దరు ఉంటే రూ.30 వేలు. 3) దీపం పథకం: ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం 4) ఉచిత ప్రయాణం: మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అని లోకేష్ వివరించారు.

### అధికారంలోకి వచ్చాక ప్రతిఏటా జాబ్ నోటిఫికేషన్

జగన్ యువత భవిష్యత్తు పై దెబ్బకొట్టాడు. యువత ఎప్పుడూ పేదరికంలో ఉండాలి అని జగన్ కోరుకుంటున్నాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు, గ్రూప్ 2 లేదు, డీఎస్సీ లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జీఓ 77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తాం. టీడీపీ - జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం. పెండింగ్ పోస్టులు అన్ని భర్తీ చేస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### మోటార్లకు మీటర్లు పెడితే పగులగొట్టండి!

జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. జగన్ పరిపాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో రైతులు నష్టపోతున్నారు. రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే ఏపీ నంబర్ 3, కౌలు రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 2. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మోటార్లకు మీటర్లు పెడుతున్నాడు. ఆ మీటర్లు రైతులకు ఉరితాళ్లు. మీటర్లు బిగిస్తే పగలగొట్టండి. టీడీపీ మీకు అండగా ఉంటుంది. రైతుల బాధలు చూసాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని లోకేష్ చెప్పారు.

### ఉద్యోగులు, పోలీసులను మోసగించారు!

జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. ఇప్పుడు జీపీఎస్ అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టాడు. పోలీసులకు సరెండర్స్ లీవులు, టీఏ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జీపీఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది. ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని దివాలాకోరు ప్రభుత్వం ఇది. ఇప్పుడు ఏకంగా పోలీసులకు ఇచ్చే అలవెన్స్ కూడా కోతపెట్టాడు జగన్. 15 శాతం అలవెన్స్ కట్ చేసాడు. ఎస్ఐ కి 10 వేలు, హెడ్ కానిస్టేబుల్ కి 8 వేలు, కానిస్టేబుల్ కి 6 వేలు కట్ చేసాడు. జగన్ తెచ్చిన జీఓ 79 రద్దు చేస్తాం. అలవెన్స్‌లు యథాతథంగా ఇస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం!

బీసీలు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూసాను. బాపట్ల జిల్లాలో బీసీ బాలుడు అమర్నాధ్ గౌడ్ ని పెట్రోల్ పోసి కాల్చేసి చంపేసారు. సైకో పాలనలో 26 వేల మంది బీసీలపై అక్రమ కేసులు పెట్టారు. బీసీలకు నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లు ఇచ్చారు. టీడీపీ - జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం. డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి కొవ్వూరు లో మహేంద్ర వరకూ జగన్ పాలనలో దళితుల్ని ఎలా చంపారో చూసారు. దళితుల్ని చంపడానికి జగన్ వైసీపీ నాయకులకు స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు. 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. టీడీపీ- జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తాం.

- మిగతా వివరాలు 6వ పేజీలో

# చంద్రబాబు అరెస్టుతో జగన్ సెల్ఫ్ గోల్!

(5వ పేజీ తరువాయి)

**మైనారిటీలకు తప్పని చిత్రహింసలు**

జగన్ పాలనలో మైనార్టీలను చిత్ర హింసలకు గురిచేసాడు. అబ్దుల్ సలాం, కరీముల్లా, ఇబ్రహీం, మిస్బా, హాజీరా.. చెప్పుకుంటూ పోతే ఇలా ఎంతో మంది బాధితులు. మైనార్టీలకు ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా, ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం, మసీదుల అభివృద్ధికి నిధులు కూడా ఇవ్వడం లేదు. టీడీపీ - జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే ఆపేసిన మైనార్టీ సంక్షేమ కార్యక్రమాలు, ఇస్లామిక్ బ్యాంక్ ప్రారంభిస్తామని లోకేష్ అన్నారు.

**ముమ్మిడివరాన్ని అవినీతి అడ్డాగా మార్చేశారు!**

ముమ్మిడివరాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తారని సతీష్ కుమార్‌ను గెలిపించారు. ముమ్ముడివరం అభివృద్ధి చెందిందా? సతీష్ కుమార్ ముమ్మిడివరాన్ని అవినీతి కి అడ్డాగా మార్చేసారు. అందుకే ఆయన పేరు మార్చా, ఆయన సతీష్ కుమార్ కాదు కలెక్షన్ కుమార్. సెంటు స్థలాల్లో భారీ స్కాం చేశారు. తక్కువ ధర కి భూములు కొని ప్రభుత్వానికి ఎక్కువ ధర కి అమ్మేసారు. రూ.15 లక్షలు విలువ చేసే భూమిని రూ. 50 లక్షలకు ప్రభుత్వానికి అమ్మేసారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులను వేధిస్తున్నారు. లే అవుట్ వేసే వారి నుండి ఎకరానికి రూ. 10 లక్షలు వసూలు చేస్తున్నారని లోకేష్ ఆరోపించారు.

**మత్స్యకారుల పరిహారంలోనూ చేతివాటం**

మత్స్యకార సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యే కలెక్షన్ కుమార్ మత్స్యకారులకు ఓఎన్జీసీ ఇచ్చే పరిహారంలోనూ వాటాలు వసూలు చేస్తూ పేద మత్స్యకారులకు తీరని అన్యాయం చేస్తున్నారు. మత్సకారులకు కేటాయించిన డీజిల్ దారి మళ్లించేస్తూ పెద్దఎత్తున దోపిడీకి పాల్పడుతున్నారు. ఇసుక, మట్టిని అక్రమంగా రవాణా చేస్తూ తీవ్ర అవినీతికి పాల్పడుతున్నారు. ముమ్మడివరం మండల పరిధిలోని గేదెల్లంక ఇసుక రీచ్ లో ఎమ్మెల్యే అనుచరులు భారీఎత్తున దోపిడీకి పాల్పడుతున్నారు. ఎమ్మెల్యే బావమరిది, కుటుంబసభ్యులు నియోజకవర్గాన్ని దోచుకుంటున్నారు. యానాం నుండి లిక్కర్ తెచ్చి ముమ్మిడివరంలో అమ్మేస్తున్నారు. ఈ నాలుగున్నర ఏళ్లలో ఎమ్మెల్యే కరెప్షన్ కుమార్ అక్రమార్జన రూ. 400 కోట్ల పైమాటే. ఇది నేను చెబుతుంది కాదు వైసీపీ నాయకులు, కార్యకర్తలే చెబుతున్నారని లోకేష్ అన్నారు.

**జగన్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?**

ముమ్ముడివరానికి జగన్ అనేక హామీలు ఇచ్చాడు. కానీ ఒక్కటి కూడా నిలబెట్టుకోలేదు. ఎదుర్లంక వద్ద రూ.79 కోట్లతో గ్రోయిన్ల నిర్మాణానికి 2019లో శంకుస్థాపన చేశారు. అది శిలాఫలకానికే పరిమితమైంది. 2022 మే నెలలో ఐ. పోలవరం మండలానికి రక్షణ వలయంగా ఉన్న 22 కిలోమీటర్ల ఏటిగట్టు ఆధునికీకరణకు హామీ ఇచ్చి, తర్వాత పట్టించుకోలేదు. రూ.71 కోట్లతో పల్లకుర్రు-మూలపొలం వంతెన నిర్మాణానికి, రూ.45 కోట్లతో గోగుల్లంక వంతెన నిర్మాణానికి, రూ.24 కోట్లతో ముమ్మిడివరం కాట్రేనికోన రహదారి నిర్మాణానికి శిలాఫలకాలను ఆవిష్కరించి గాలికొదిలేశారు. నదీ కోత నివారణకు నియోజకవర్గంలో రివిట్మెంట్ నిర్మాణానికి రూ.150 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి, ఆ తర్వాత పట్టించుకోలేదని లోకేష్ ధ్వజమెత్తారు.

**ముమ్మిడివరాన్ని అభివృద్ధి చేసింది టీడీపీనే!**

ముమ్మిడివరాన్ని అభివృద్ధి చేసింది టీడీపీ ప్రభుత్వమే. అప్పటి ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు రూ.1800 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసారు. తాగు, సాగునీటి ప్రాజెక్టులు, సీసీ రోడ్లు, 11 సైక్లోన్ రిలీఫ్ సెంటర్లు ఏర్పాటు చేసాం, స్కూల్స్ ని అభివృద్ధి చేసాం, రోడ్లు వేసాం, పేదలకు ఇళ్లు, వంతెనలు, కమ్యూనిటీ భవనాలు ఆఖరికి శ్మశానాలు కూడా అభివృద్ధి చేసింది టీడీపీ. ముమ్మిడివరంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. తాగునీటి సమస్య పరిష్కారం కోసం టీడీపీ ప్రభుత్వం రూ.110 కోట్లు నిధులు కేటాయించింది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత పనులు నిలిపేసింది. టీడీపీ - జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతి ఇంటికి ఉచితంగా కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తాం. నియోజకవర్గంలో రోడ్లు చూస్తుంటే భయం వేస్తుంది. టీడీపీ - జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే కొత్త రోడ్లు వేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

**డ్రెయిన్ల ఆధునీకరణ చేపడతాం!**

పంట కాలువలు, డ్రెయిన్లు ఆధునికీకరణకు నోచుకోక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పంట కాలువలు, డ్రెయిన్లు ఆధునీకరిస్తాం. ముమ్మిడివరంలో డిగ్రీ కళాశాలకు సొంత భవనం, జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు కల్పిస్తాం. జోన్, నాన్ జోన్ తో సంబంధం లేకుండా రూ. 1.50 కే ఆక్వా రైతులకు విద్యుత్ అందిస్తాం. కొబ్బరి రైతులు, కార్మికుల కష్టాలు నాకు తెలుసు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే మిమ్మల్ని ఆదుకుంటాం. టీడీపీ కార్యకర్తల్ని వేధించిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టను. చట్టాన్ని ఉల్లంఘించిన అందరి పేర్లు రెడ్ బుక్ లో రాస్తున్నా. టీడీపీ నాయకుల్ని, కార్యకర్తల్ని వేధించిన వైసీపీ నాయకులు ముమ్మడివరం లో ఉన్నా మలేషియా పారిపోయినా పట్టుకొని లోపలేస్తాం. సైకో పాలన పోతుంది.. సైకిల్ పాలన వస్తుందని లోకేష్ అన్నారు.

## చాలా ఇబ్బందులు పడుతున్నాం: డ్వాక్రా మహిళలు



ముమ్మిడివరంలో డ్వాక్రా మహిళలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా నియోజకవర్గంలోని డ్వాక్రా సభ్యులు వైసీపీ అధికారంలోకి వచ్చాక చాలా ఇబ్బందులు పడుతున్నారు. టీడీపీ పాలనలో 60ఏళ్లు నిండిన సభ్యులకు అభయహస్తం పెన్షన్ ఇచ్చేవారు. వైసీపీ పాలనలో దీన్ని నిలిపేసి సభ్యులు కట్టిన డబ్బులను కూడా లాగేసుకున్నారు. మా ప్రాంతంలో రోడ్లు పాడైపోయి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. మద్యపాన నిషేధంపై జగన్మోహ్మన్ రెడ్డి మాట తప్పడంతో మహిళలు ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి పెరగడంతో మహిళలకు రక్షణ కరువైంది. మీరు అధికారంలోకి వచ్చాక డ్రగ్స్, గంజాయిని అరికట్టాలి.

**డ్వాక్రా మహిళలకు ఆర్థిక తోడ్పాటునందిస్తాం**

జగన్మోహన్ రెడ్డికి మోసం చేయడం, దోచుకోవడం తప్ప ఏమీ తెలియదు. మహిళలు దాచుకున్న రూ.2500 కోట్లు దోచుకున్న గజదొంగ జగన్. చంద్రబాబు పాలనలో డ్వాక్రా మహిళలకు అభయహస్తం పథకం ద్వారా ఆర్థిక చేయూతనిచ్చాం. మేం అధికారంలోకి వచ్చాక మహిళలకు ఆర్థిక తోడ్పాటునందిస్తాం. అభయహస్తం పథకాన్ని పునరుద్ధరిస్తాం. పాడైపోయిన రోడ్లను బాగుచేయించి రాకపోకలకు ఇబ్బందిలేకుండా చేస్తాం. రాష్ట్ర యువతను నాశనం చేస్తున్న డ్రగ్స్, గంజాయి మాపియాపై ఉక్కుపాదం మోపుతాం. మహిళలు, యువత రక్షణకు కల్పించే చర్యలను విస్తృతంగా చేపడతాం



## సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి: దళితులు

ముమ్మడివరం నియోజకవర్గం పల్లెపాలెం సెంటర్ లో ఎస్సీ సామాజిక వర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసి, దళితుల సాధికారితను దెబ్బతీసింది. మీరు అధికారంలోకి వచ్చాక జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రద్దుచేసిన ఎస్సీ సంక్షేమ పథకాలన్నింటినీ పునరుద్దరించాలి. నాలుగున్న రేళ్లలో 6వేల మంది దళితులపై అక్రమ కేసులు పెట్టి, 21మందిని హత్యచేసిన జగన్ ప్రభుత్వంపై జ్యుడీషియల్ విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి.

**27 ఎస్సీ సంక్షేమ పథకాలను పునరుద్దరిస్తాం**

నా ఎస్సీలు, నా బీసీలు అంటూ కపటప్రేమను ఒలకబోస్తున్న జగన్... ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నించే దళితులను ఊచకోత కోస్తూ రాక్షసానందం పొందుతున్నాడు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేయడమేగాక రూ.28,147 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి తీరని అన్యాయం చేసింది. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ సర్కారు రద్దు చేసిన 27 ఎస్సీ సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తాం. దళితులను వేధించిన వైసీపీ నేతలు, పోలీసులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటాం.









# పేదలను ఏడిపించి పైశాచికానందం పొందడం సైకో లక్షణం!

ప్రజలు సంతోషంగా ఉంటే ఓర్వలేకపోవడం, వారిని ఇబ్బందులు పెట్టి పైశాచికానందం పొందడం సైకో లక్షణాలు. గత టీడీపీ ప్రభుత్వం ముమ్మడివరంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ భవనం ఇది. ప్రస్తుతం వార్డు సచివాలయంగా మార్చేశారు. నిరుపేదలు ఆకలితో ఉండకూడదన్న ఉద్దేశంతో చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేసి లక్షలాదిమంది క్షుద్బాధ తీరిస్తే, వాటిని రద్దుచేసి పేదోళ్ల నోటికాడ కూడు లాగేశాడు సైకో జగన్.

సిగ్గు, లజ్జా వదిలేసి తాను పేదల పక్షమంటూ వేదికలెక్కి ఉపన్యాసాలిస్తున్నాడు. ఆకలితో అలమటించే పేదోళ్ల కడుపుమంటలే నీ అరాచక ప్రభుత్వానికి చితిమంటలు కాబోతున్నాయి... రాసిపెట్టుకో జగన్మోహన్ రెడ్డీ!!



## ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు

### గౌడ సంఘం ప్రతినిధులు

కోనసీమ జిల్లా గౌడ సంఘం ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో జీఓ-16 ద్వారా గౌడ ఉపకులాలకు గౌడలుగా అవకాశం కల్పించారు. ఈడిగ, శ్రీశయన, యాత, శెట్టిబలిజ కులాలు నాటి నుండి గౌడ కులంలో ఉన్నాయి. నేటికాలంలో గౌడ కులస్తులకు జీవనోపాధి లేక ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాయి. మద్యం దుకాణాల్లో 30శాతం గౌడ కులస్తులకు కేటాయించాలి. కోనసీమ ప్రాంతంలో గౌడలకు రాజకీయాల్లో ప్రాధాన్యత లేదు. రాష్ట్ర, జిల్లా, మండల, నియోజకవర్గ స్థాయిలో మాకు రాజకీయ ప్రాధాన్యతనివ్వాలి. రాజకీయ నాయకులు గౌడ కులస్తులను సొంత ప్రయోజనాలకు వాడుకుంటున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక గౌడ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలి. మా కులస్తుల పిల్లలకు విదేశీవిద్యకు చర్యలు తీసుకోవాలి. మా జిల్లాకు గౌడ కళ్యాణ మండపం ఏర్పాటు చేయాలి.

**గౌడలను అన్ని విధాలా ఆదుకుంటాం**

బీసీలకు స్థానిక సంస్థల్లో 24శాతం రిజర్వేషన్ కల్పించింది ఎన్టీఆర్. 34శాతానికి పెంచిన ఘనత చంద్రబాబుది. బీసీలకు రాజకీయాల్లో ప్రాధాన్యతనిచ్చిన ఘనత చంద్రబాబుది. జగన్మోహన్ రెడ్డి బీసీలకు స్థానిక సంస్థల్లో 10శాతం రిజర్వేషన్ రద్దు చేశాడు. 16వేల మందిని రాజకీయ పదవులకు దూరం చేసిన బీసీ ద్రోహి జగన్. బీసీ సబ్ ప్లాన్ నిధులు రూ.75,760కోట్లు దారి మళ్లించిన దుర్మార్గపు ప్రభుత్వం వైసీపీది. జగన్ పెట్టిన 56కార్పొరేషన్లు అలంకారప్రాయంగా మారాయి. మేం అధికారంలోకి వచ్చాక బీసీలకు రాజకీయ ప్రాధాన్యతనిస్తాం. గౌడ కులస్తులకు మేం అధికారంలో ఉండగా టీవీఎస్, పనిముట్లు అందించాం. మేం అధికారంలోకి వచ్చాక గౌడలను అన్ని విధాలా ఆదుకుంటాం. మద్యం దుకాణాల్లో అవకాశం కల్పిస్తాం. నీరా కేఫ్ లు పెట్టి ప్రోత్సహిస్తాం. బీసీ విద్యార్థులకు విదేశీవిద్యను అందించి ఆదుకుంటాం.

## పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలి: కొమరగిరి గ్రామస్తులు

ముమ్మడివరం నియోజకవర్గం కొమరగిరి గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కొమరగిరి సమీప లంకగ్రామాలైన పశువుల్లంక, శేర్లంక, చింతపల్లిలంక, మురమళ్ల, పాత ఇంజరం గ్రామాలకు ఎన్ హెచ్-216కి చేర్చి ఒక ఎకరం ప్రభుత్వ భూమి ఉంది. అందులో పీహెచ్‌సీ ఏర్పాటుచేస్తే సమీప గ్రామాల ప్రజలకు సౌలభ్యంగా ఉంటుంది. ఎన్ హెచ్ -216 విస్తరణ సమయంలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాన్ని తొలగించారు. ఆ ఆలయాన్ని పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకోండి. 8ఎకరాల్లో విస్తరించి ఉన్న కొమరగిరి గ్రామపంచాయితీ చెరువును మంచినీటి చెరువుగా అభివృద్ధి చేయాలి. కొమరగిరి శ్రీ జగ్గరాజు జిల్లాపరిషత్ హైస్కూలుకు హాస్టల్ సౌకర్యం కల్పించారు. కొమరగిరిలో రోడ్లు, ఇల్లులేని పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలి.



**పీహెచ్‌సీ, వెంకటేశ్వరస్వామి ఆలయాలను నిర్మిస్తాం**

జగన్మోహన్ రెడ్డి పాలనలో గ్రామసీమలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. గ్రామ పంచాయతీలకు కేంద్రం విడుదల చేసిన రూ.9వేల కోట్ల ఫైనాన్స్ కమిషన్ నిధులను జగన్ ప్రభుత్వం దొంగిలించింది. దీంతో గ్రామాల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లేందుకు కూడా నిధులు లేని పరిస్థితి నెలకొంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కొమరగిరిలో పీహెచ్‌సీ, వెంకటేశ్వరస్వామి ఆలయాలను నిర్మిస్తాం. కొమరగిరి చెరువును అభివృద్ధి చేసి ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం. ఇల్లు లేని ప్రతిపేదవాడికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తాం, విద్యార్థుల సంఖ్యను బట్టి హాస్టల్ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలిస్తాం.



## చెప్పులు కుట్టుకునే వారికి కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి

### మాదిగ సామాజికవర్గ ప్రతినిధులు

ముమ్మిడివరం నియోజకవర్గం అన్నంపల్లి సెంటర్ లో కోనసీమ జిల్లా మాదిగ సామాజికవర్గ ప్రతినిధులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆరోగ్యశ్రీ ద్వారా మాకు న్యాయం జరగడం లేదు. సొంత డబ్బులతో వైద్యం చేయించుకోవాల్సి వస్తోంది. గుండె సంబంధిత వ్యాధులు వస్తే ఇళ్లు, ఆస్తులు అమ్మి వైద్యం చేయించుకుంటున్నాం. కొబ్బరి దింపు, వలుపు కార్మికులకు పెన్షన్ సదుపాయం కల్పించాలి. పేద విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించి భవిష్యత్తు కాపాడాలి. జగన్ ప్రభుత్వం తొలగించిన 27 ఎస్సీ సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలి. అమలాపురంలో చెప్పులు కుట్టుకునే వారికి కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి.

**కాంప్లెక్స్ ఏర్పాటును పరిశీలిస్తాం**

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అత్యధికంగా నష్టపోయింది దళితులే. గత టీడీపీ ప్రభుత్వంలో మాదిగలకు లిడ్ క్యాప్ కార్పొరేషన్ కు నిధులు ఇచ్చి, యువతకు నైపుణ్య శిక్షణతో ఉపాధి కల్పించాం. చర్మకారులకు షరతులు లేకుండా పెన్షన్లు ఇచ్చి ఆదుకున్నాం. జగన్మోహన్ రెడ్డి వచ్చాక ఈ పథకాలన్నీ రద్దు చేశాడు. టీడీపీ అధికారంలోకి వచ్చాక జగన్ రద్దు చేసిన దళిత పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. దింపు, వలుపు కార్మికులను గుర్తించి పెన్షన్లకు చర్యలు తీసుకుంటాం. అమలాపురంలో చెప్పులు కుట్టుకునే వారికి కాంప్లెక్స్ ఏర్పాటును పరిశీలిస్తాం.

## ఇసుకపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు

### కొమానపల్లి ప్రజలు

ముమ్మిడివరం నియోజకవర్గం కొమానపల్లి ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గత టీడీపీ ప్రభుత్వంలో మాకు ట్రాక్టర్ ఇసుక వెయ్యి నుండి రూ.1,500 మధ్య ఇంటికి చేరేది. వైసీపీ పాలనలో కొమానపల్లి, గేదెల్లంక, కమిని, తానేల్లంక, చింతపల్లిలంక, అన్నంపల్లి, ముమ్మిడివరం, మురమళ్ల గ్రామాల్లో ఇసుక బంగారమైంది. ట్రాక్టర్ ఇసుక రూ.11వేల వరకు పెంచారు. ఇదేంటని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక అక్రమ కేసులను రద్దుచేసి, మాకు ఇసుకను అందుబాటులో ఉంచాలి.



**తప్పుడు కేసులు ఎత్తేస్తాం..**

**ఇసుక అందుబాటులోకి తెస్తాం**

జగన్మోహన్ రెడ్డి పాలనలో అధికారంలోకి వచ్చాక బినామీలను అడ్డుపెట్టుకొని ఇసుకపై రూ.40వేల కోట్లు దోచేశాడు. సామాన్యులకు ఇసుక అందుబాటులో లేకుండా చేయడంతో 40లక్షలమంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డునపడ్డారు. పనుల్లేక ఎంతోమంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. టీడీపీ పాలనలో ఇసుకను ఉచితంగా అందించి పేదలకు, భవన నిర్మాణదారులకు అండగా నిలిచాం. టీడీపీ అధికారంలోకి వచ్చాక మెరుగైన ఇసుకపాలసీతో ప్రజలకు ఇసుక అందుబాటులోకి తెస్తాం. వైసీపీ అక్రమాలపై పోరాడిన వారిపై తప్పుడు కేసులు మాఫీ చేస్తాం.

## కుల ధృవీకరణ పత్రాలు నిలిపివేశారు: బేడ,బుడగ జంగం ప్రతినిధులు

ముమ్మిడివరం నియోజకవర్గ బేడ, బుడగ జంగం ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కోనసీమ జిల్లాలో సుమారు 500 మంది బేడ, బుడగ జంగాల వారు నివసిస్తున్నారు. గతంలో మాకు ఎస్సీలుగా కుల ధృవీకరణ పత్రాలు వచ్చేవి. 2008లో బోగస్ సర్టిఫికెట్లు వచ్చాయనే నెపంతో మాకు సర్టిఫికెట్లు నిలిపేశారు. గత ప్రభుత్వంలో ఈ విషయాన్ని చంద్రబాబుకు చెబితే జేసీ శర్మ కమిషన్ వేశారు. కమిషన్ నివేదిక నేటికీ కేంద్రం వద్ద ఆమోదం పొందలేదు. మాకు సర్టిఫికెట్లు లేక మా పిల్లల చదువులు మధ్యలోనే ఆగిపోతున్నాయి. మాకు న్యాయంగా అందాల్సిన సంక్షేమ పథకాలు కూడా మాకు అందడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మాకు సర్టిఫికెట్లు ఇచ్చి ఆదుకోవాలి.

**శాశ్వత కుల ధృవీకరణ పత్రాలను అందిస్తాం**

జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని సామాజికవర్గాలు మోసపోయాయి. నాలుగున్నరేళ్లుగా శర్మ కమిషన్ రిపోర్టును గాలికొదిలేయడం దురదృష్టకరం. టీడీపీ అధికారంలోకి కేంద్రం వద్ద ఉన్న శర్మ కమిషన్ నివేదిక ఆమోదింపజేసి, బేడ, బుడగ జంగాలకు శాశ్వత కుల ధృవీకరణ పత్రాలను అందిస్తాం. బేడ, బుడగ జంగాలకు సంక్షేమ పథకాలు, విద్యకు ఆటంకం లేకుండా అందజేస్తాం.



# ఓటర్ల జాబితాలో అక్రమాలపై తెదేపా ఫిర్యాదు..

## తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మీనా

- 11 లక్షల తెదేపా దరఖాస్తులపై తగు చర్యల్లేవు
- 8 జిల్లాల కలెక్టర్లు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారు
- 17 నియోజకవర్గాలపై దృష్టి పెట్టాలని కోరిన తెదేపా
- కొందరు తహశీల్దార్లు ఆగడాలు మితామీరుతున్నాయి
- తక్షణం స్పందించకుంటే కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం



విజయవాడ: రాష్ట్రప్రభుత్వ వైఖరి, ముఖ్యమంత్రి తీరు దొంగే దొంగ అని అరిచినతీరుగా ఉందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు.ఓటర్ల జాబితాలో యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నారు. దొంగఓట్లు చేరుస్తూ అర్హుల ఓట్లు తీసేస్తున్నారు. ఈవ్యవహారాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడానికి తామువస్తున్నామని తెలిసి,అంతకు ముందే హడావుడిగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని వైసీపీ నేతలు.. మంత్రులు కలిసి, తెదేపాపై ఫిర్యాదు చేశారు. తప్పు చేస్తున్నది జగన్‌రెడ్డి నాయకత్వంలోని వైసీపీ నేతలు.. ప్రభుత్వం.కానీ నిందలేమో తెదేపాపై వేస్తున్నారని అచ్చెనాయుడు మండిపడ్డారు.

అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో తెదేపా బృందం బుధవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనాను కలిసింది. ఓట్ల నమోదు విషయంలో అక్రమాలు జరుగుతున్నాయని అచ్చెన్నాయుడు, ఇతర తెదేపా నేతలు ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. భారీ సంఖ్యలో దొంగ ఓట్లు నమోదుచేస్తూ, అదే సమయంలో అర్హులైనవారి ఓట్లను తొలగిస్తున్నారని ఫిర్యాదు చేశారు. గతంలో తాము చేసిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని అడిగారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిని కలిసినవారిలో తెదేపా నేతలు వర్ల రామయ్య, పయ్యావుల కేశవ్, బొండా ఉమామహేశ్వరరావు, నక్కా ఆనంద్‌బాబు, గద్దె రామ్మోహన్‌రావు, పరుచూరి అశోక్‌బాబు, పులివర్తి నాని,సుధారెడ్డి, కోవెలమూడి రవీంద్ర, రామాంజనేయులు, నసీర్ అహ్మద్, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, పిల్లి మాణిక్యరావు తదితరులు ఉన్నారు. అనంతరం సచివాలయంలో అచ్చెన్నాయుడు, బొండా ఉమామహేశ్వరరావు, పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడారు. అచ్చెనాయుడు మాట్లాడుతూ ఓటమి ఖాయమని తెలిసే జగన్‌రెడ్డి, వైసీపీ నేతలు బరితెగించి ఓట్ల అక్రమాలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు.

### వైసీపీ కార్యకర్తల్లా 8 జిల్లాల కలెక్టర్లు

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా జగన్‌రెడ్డి, అతని పార్టీ చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని వారికి అర్థమైంది. అందుకే బరితెగించి మరీ రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లతోపాటు, అర్హుల ఓట్లు కూడా తొలగిస్తున్నారు. ప్రభుత్వ కుట్రలకు కొందరు అధికారులు వత్తాసు పలుకుతున్నారు. 8 జిల్లాల కలెక్టర్లయితే వైసీపీ కార్యకర్తలకంటే దారుణంగా పనిచేస్తూ, పాలకుల కుట్రలు.. కుయుక్తులకు సహకరిస్తున్నారు. వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. శ్రీకాకుళం, కోనసీమ, గుంటూరు, బాపట్ల, నెల్లూరు, అనంతపురం, అన్నమయ్య, తిరుపతి జిల్లాల కలెక్టర్లు పూర్తిగా అధికార పార్టీకి సరెండర్ అయ్యారు. వారి పనితీరుపైనా,జరుగుతున్న పరిణమాలపైనా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఆధారాలతో సహా ఫిర్యాదు చేశాం. కిందిస్థాయి అధికారులు.. కొందరు కలెక్టర్లు ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను బుట్టదాఖలు చేస్తున్నారని తెలియచేశాం.ఫామ్-6, ఫామ్-7, ఫామ్-8 సహా, నకిలీ ఓట్ల తొలగింపు, ఇతర తెదేపా దరఖాస్తులపై ఎలాంటి చర్యలు లేవు.అవన్నీ కలిపి దాదాపు రాష్ట్రంలో 11లక్షల వరకు ఉన్నాయి. వాటన్నింటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరామని అచ్చెన్నాయుడు తెలిపారు.

### నియోజకవర్గాల వారీగా జరుగుతున్న అక్రమాలను ఆధారాలతో సహా తెలియచేశాం

రాప్తాడు నియోజకవర్గంలో 20 వేల బోగస్ ఓట్లు ఉన్నాయని, తక్షణమే వాటిని తొలగించాలని మా పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ మంత్రి పరిటాల సునీత చేసిన ఫిర్యాదును అనంతపురం జిల్లా కలెక్టర్ పట్టించుకోవడం లేదు. ఫామ్-7 దరఖాస్తులు పెట్టుకోండి.. విచారణ జరిపించి తీసేస్తామని కలెక్టర్ చెబుతున్నారు. అదే అధికారులు వైసీపీ నేతలు చెప్పిన వెంటనే టీడీపీవారి ఓట్లతో పాటు..ఇతరుల ఓట్లు కూడా తొలగిస్తున్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో స్థానిక వైసీపీ ఇన్‌ఛార్జ్ చెప్పిన వెంటనే అదే కలెక్టర్ హుటాహుటిన 10వేల టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించడానికి సిద్ధమయ్యాడు. అనంతపురం కలెక్టర్.. రాప్తాడులో ఒకరకంగా, ఉరవకొండలో మరోరకంగా వ్యవహరించడం ముమ్మాటికీ అధికార పార్టీకి ఊడిగం చేయడమే. చంద్రగిరి నియోజకవర్గంలో దాదాపుగా 20వేల ఓట్లు తొలగించారు. అక్కడి టీడీపీ ఇన్‌ఛార్జ్ పులివర్తి నాని.. ఆయన సతీమణి ఎందరు అధికారులకు ఫిర్యాదు చేసినా స్థానిక యంత్రాంగం స్పందించలేదు.

దేశంలో ఎక్కడా లేని విధంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గమైన చంద్రగిరి లో 79 కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, 59 పోలింగ్ స్టేషన్ల మార్పిడిని ఇష్టానుసారం చేసేశారు. పోలింగ్ స్టేషన్ల మార్పు..కొత్తవి ఏర్పాటు చేయడమనేది ఎన్నికల నిబంధనల ప్రకారమే జరగాలి. రాజకీయ పార్టీల్ని సంప్రదించాలి. కానీ అక్కడ అలా జరగలేదు. ఈ అంశంపై గతంలోనే ఫిర్యాదు చేశాం. పర్చూరు నియోజకవర్గంలో ఒక వ్యక్తే గంపగుత్తగా ఫామ్-7లు అప్ లోడ్ చేస్తున్నాడు. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో నిత్యం జరుగుతూనే ఉన్నాయి. ఉరవకొండ, చంద్రగిరి, పర్చూరు, విజయవాడ సెంట్రల్, రాప్తాడు, కాకినాడ సిటీ, గుంటూరు వెస్ట్, మచిలీపట్నం, గురజాల, మాచర్ల, విశాఖపట్నం దక్షిణం, తిరుపతి నియోజకవర్గాల్లో జరుగుతున్న ఓట్ల అవకతవకలపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేశాం. ప్రధానంగా ఈ 17 నియోజకవర్గాల పై దృష్టి పెట్టి, తప్పుచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరామని అచ్చెన్నాయుడు చెప్పారు.

### న్యాయపోరాటం చేసైనా సరే తప్పుడు అధికారుల్ని శిక్షించే తీరుతాం : బొండా

ఓటర్ల జాబితా అక్రమాలపై గతంలో కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా టీడీపీ ఫిర్యాదు చేసిందని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు చెప్పారు. దానికి సంబంధించి వచ్చేనెల 10వ తేదీన కేంద్ర ఎన్నికల సంఘం అధికారుల బృందం రాష్ట్రంలో పర్యటించి, మేము చేసిన ఫిర్యాదులపై విచారణ చేపట్టనుంది. 8 మంది కలెక్టర్లపై కూడా కేంద్ర ఎన్నికల బృందానికి ఫిర్యాదు చేస్తాం. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా తాడేపల్లి ఆదేశాలతో పనిచేసే కలెక్టర్లు, ఇతర అధికారులు, బీఎల్ వోలు ఎవరూ చేసిన తప్పుల నుంచి తప్పించుకోలేరు. మరో మూడునెలల్లో జగన్ రెడ్డి రాష్ట్రం విడిచిపోవడం, అతని ప్రభుత్వం బంగాళాఖాతంలో కలవడం ఖాయం. ఈ విషయం గ్రహించి ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న 8 జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు వారి పనితీరు మార్చుకుంటే మంచిది. వారిపై చర్యలు తీసుకునేవరకు టీడీపీ వదిలిపెట్టదు. అవసరమైతే న్యాయపోరాటం చేసైనా సరే తప్పుడు అధికారుల్ని శిక్షించే తీరుతామని బొండా ఉమా హెచ్చరించారు.

### అనంతపురం ఓట్ల అక్రమాలు తెలుసుకుని నివ్వెరపోయారు : పయ్యావుల కేశవ్

అనంతపురం జిల్లా కలెక్టర్ నియోజకవర్గానికో విధంగా నిబంధనలు మారుస్తున్నారని పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో జరుగుతున్న ఓట్ల అక్రమాల గురించి చెప్పగానే రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కూడా నివ్వెరపోయారు. ఎన్నికల సంఘం పకడ్బందీగా రూపొందించిన విధానాలను కొందరు అధికారులు వైసీపీ నేతలకు అనుకూలంగా మార్చేస్తున్నారు. కొత్తగా ఓటు పొందాలనుకునే వారు దరఖాస్తు చేసుకునే ఫామ్-6 ను రెండు రకాలుగా ప్రాసెస్ చేయవచ్చు. బీ.ఎల్.వో లకు నేరుగా ఇవ్వడం.. ఆన్‌లైన్లో దరఖాస్తు చేయడం. కానీ వైసీపీ నేతలు ఉరవకొండ నియోజకవర్గంలో భారీస్థాయిలో ఫామ్-6 దరఖాస్తులు ఆన్ లైన్లో నమోదు చేయించారు. వాటిని ఏ.ఈ.ఆర్.వోలు పరిశీలించి స్థానిక బీ.ఎల్.వోలకు పంపించాలి. అప్పుడు బీ.ఎల్.వోలు ఇంటింటికీ తిరిగి దరఖాస్తుల్లోని నిజానిజాలు పరిశీలించి పూర్తి సమాచారాన్ని తిరిగి ఏ.ఈ.ఆర్.వోలకు పంపిస్తే, వారు వాస్తవాలు తెలుసుకొని ఆ దరఖాస్తుల్ని తిరిగి ఈ.ర్.వోలకు పంపిస్తారు. ఈ.ఆర్.వోలు ఓకే అంటే ఓటర్ లిస్టులో కొత్త ఓటర్ల వివరాలు నమోదు అవుతాయి.

కానీ ఉరవకొండలో ఇందుకు విరుద్ధంగా జరుగుతోంది. వైసీపీ నేతలు ఆన్ లైన్లో ఫామ్-6 దరఖాస్తులు అప్ లోడ్ చేసి, వాటి వివరాల్ని నేరుగా తహశీల్దార్లకు తెలియచేస్తారు. వైసీపీ నేతలు ఆన్ లైన్లో అప్‌లోడ్ చేయగానే.. తహశీల్దార్లు నేరుగా ఈ.ఆర్.వోకు పంపిస్తున్నారు. దాంతో ఈ.ఆర్.వో నేరుగా ఓటర్ జాబితాలో వివరాలు అప్ లోడ్ చేస్తున్నారు. కింద బీ.ఎల్.వోల వెరిఫికేషన్ లేకుండానే ఇదంతా జరిగిపోతోంది. వైసీపీ నేతల ఆదేశాలతో పగలు పనిచేయని తహసీల్దార్లు దొంగఓట్లు నమోదు చేయడానికి మూడురోజులు ఏకబిగిన రాత్రిళ్లు పనిచేశారు. ఇదంతా ఎన్నికల ప్రధాన అధికారికి చెబితే, ఆయన కూడా అవాక్కయ్యారు. ఎమ్మార్వో కార్యాలయాల్లోని కంప్యూటర్ ఆపరేటర్లు ఔట్ సోర్సింగ్ సిబ్బంది. వారిద్వారానే చాలా తతంగం నడుస్తోంది. కానీ దొంగలు దొరక్కుండా తప్పించుకోలేరు. అసలు దరఖాస్తు ఎవరికి ఎన్ని గంటలకు వచ్చింది.. ఎవరి నుంచి ఏ సమయానికి ఇతరులకు వెళ్లిందనేది తెలుస్తుంది. డిజిటల్ ఫుట్ ప్రింట్ లో వారు చేసే తప్పులన్నీ కనిపిస్తాయి. ఉరవకొండలో ఇలా జరిగిన ఓట్ల అక్రమాలు ఎన్ని అనేది ఇంకా తెలియదు. ఓటర్ల జాబితాలోని తప్పులపై ఎమ్మెల్యే ఫిర్యాదు చేస్తే ఆ వ్యవహారం అంతా రహస్యమన్నట్టు అధికారులు వ్యవహరిస్తున్నారు. ఒకవైపు ఇంటింటి సర్వే జరుగుతుండగానే వారంలోనే రాజకీయ పార్టీలు.. బీ.ఎల్.ఏలకు చెప్పకుండానే నేరుగా పై అధికారులకు పంపిస్తున్నారు. ఈ వ్యవహారంపై స్థానిక అధికారులకు 5 లేఖలు రాసినా ఆయన నుంచి స్పందనలేదు. ఇంటింటి సర్వే ముగియగానే నేరుగా వివరాలను ఎన్నికల సంఘానికి పంపించారని కేశవ్ చెప్పారు.

స్పష్టమైన హామీ ఇచ్చాకే బయటకు వచ్చాం. ఇదలా ఉంటే.. మరోపక్క రహస్య సర్వేలు చేస్తున్నారు. ఈ సర్వేలపై కూడా ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేశాం. ఉరవకొండలో మొదటిసారి 6,604 ఓట్లు తొలగించారని మేము చేసిన ఫిర్యాదుపై ఇద్దరు ఈ.ఆర్.వోలను సస్పెండ్ చేశారు. సస్పెండ్ చేసి 5 నెలలు అవుతున్నా.. జిల్లా కలెక్టర్ సదరు అధికారులకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదు. ఈ విషయంపై కూడా ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేశాం. అధికారులపై చర్యలు తీసుకోనివారు కూడా బాధ్యులు అవుతారని ఆయన చెప్పారు. అవసరమైతే తానే స్వయంగా సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు. ఇలా అనేక సమస్యలు ఉన్నాయి. మా విజ్ఞప్తులపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి గట్టిగా స్పందించారు. వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చాకే బయటకు వచ్చాం. తప్పులుచేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేసేవారికి కచ్చితంగా మెమోలు ఇస్తామని కూడా చెప్పారు. ఇప్పటికిప్పుడు కాకున్నా ఎప్పుడో ఒకరోజు తప్పులు చేసే వారికి శిక్ష తప్పదు. రాజకీయ నేతలమైన మేం ప్రజలపక్షాన పోరాడాలా..లేక ఓటర్ల జాబితా లో జరుగుతున్న అవకతవకలపై పోరాడాలా అని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని ప్రశ్నించాం. ఆయన స్పష్టమైన హామీ ఇచ్చాకే బయటకు వచ్చామని పయ్యావుల కేశవ్ చెప్పారు.

### నిబంధనలకు విరుద్ధంగా పనిచేసే కలెక్టర్ సహా ప్రతి అధికారికి మెమోలు ఇస్తామన్నారు

ఈ రోజు నుంచి ఫామ్-6, ఫామ్-7, డూప్లికేషన్స్, మైగ్రేషన్స్ వంటి వాటికి సంబంధించి నోటీసులు ఇవ్వకుండా ఇష్టమొచ్చినట్టు చేస్తే దానికి బీఎల్‌వోలే బాధ్యులు అవుతారంటూ అన్ని జిల్లాల కలెక్టర్లకు సమాచారం ఇస్తామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి చెప్పారు. వైసీపీ వాళ్లు చెప్పినట్టు చేసే ప్రతి బీ.ఎల్.వో, ఇతర అధికారులు, కలెక్టర్‌కు మెమోలు ఇస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ కూడా ఇకనుంచి తప్పుచేసే కలెక్టర్లు, ఇతర అధికారులు, బీ.ఎల్.వో లపై కఠినంగా వ్యవహరిస్తుంది. త్వరలో రాష్ట్రానికి రానున్న కేంద్ర ఎన్నికల సంఘం బృందానికి కూడా ఆధారాలతో సహా అన్ని అంశాలపై ఫిర్యాదు చేస్తామని అచ్చెన్నాయుడు తెలిపారు.

చైతన్యరథం

## టూకీగా..!

### భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా ద్రవిడ్ కొనసాగింపు



ముంబయి: ఎట్టకేలకు భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా కొనసాగేందుకు రాహుల్ ద్రవిడ్ అంగీకరించాడు. దీంతో బీసీసీఐ అధికారిక ప్రకటన జారీ చేసింది. రాహుల్‌తోపాటు ఇప్పటికే ఉన్న సహాయక సిబ్బంది పదవీకాలాన్ని కూడా బీసీసీఐ పొడిగించింది. దీని ప్రకారం బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్, బౌలింగ్ కోచ్ పరాస్ మాంబ్రే, ఫీల్డింగ్ కోచ్ దిలీప్‌కు పొడిగింపు లభించినట్లైంది. అయితే, వీరు ఎప్పటి వరకు ఈ పదవిలో ఉంటారనేది మాత్రం బీసీసీఐ వెల్లడించలేదు. వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్, 2025లో ఛాంపియన్స్ ట్రోఫీ జరగనున్నాయి. వన్డే ప్రపంచ కప్ తర్వాత కోచ్‌గా ద్రవిడ్ పదవీకాలం ముగిసిన సంగతి తెలిసిందే. దీంతో అతడిని అదే పదవిలో కొనసాగమని క్రికెట్ మాజీలు, బీసీసీఐ పెద్దలు కొంతకాలంగా అడుగుతూనే ఉన్నారు. కెప్టెన్ రోహిత్ శర్మ, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ కూడా ఇదే కోరుకున్నారు. తొలుత విముఖత చూపిన ద్రవిడ్... చివరికి అంగీకరించాడు.

### కౌన్‌బనేగా కరోడ్‌పతిలో రూ.కోటి గెల్చుకున్న 14 ఏళ్ల బాలుడు

ముంబయి: బాలీవుడ్ దిగ్గజం అమితాబ్ బచ్చన్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న గేమ్ షో 'కౌన్ బనేగా కరోడ్‌పతి'. అశేష ప్రేక్షకాదరణ సొంతం చేసుకున్న ఈ షోలో పాల్గొన్న 14ఏళ్ల బాలుడు సంచలనం సృష్టించాడు. ఏకంగా రూ.కోటి గెలుచుకుని రికార్డు సృష్టించాడు. కేబీసీ జూనియర్స్ స్పెషల్‌లో భాగంగా హరియాణాలోని మహేంద్రగఢ్‌కు చెందిన మయాంక్ 8వ తరగతి చదువుతున్నాడు. తాజాగా మంగళవారం జరిగిన ఎపిసోడ్‌లో అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పి రూ.కోటిని సొంతం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆ బాలుడిపై సామాజిక మాధ్యమాల్లో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

### విరాట్ కోహ్లీ, బ్రాడ్‌మాన్ రికార్డును సమం చేసిన కేన్ విలియమ్సన్

**టెస్టు కెరీర్‌లో 29వ సెంచరీని సాధించిన కివీస్ స్టార్ బ్యాట్స్‌మెన్**

సిల్హెట్:అద్భుతమైన ఫామ్‌లో ఉన్న న్యూజిలాండ్ స్టార్ బ్యాట్స్‌మెన్ కేన్ విలియమ్సన్ కీలకమైన మైలురాయిని చేరుకున్నాడు. టెస్టు కెరీర్‌లో 29వ సెంచరీని పూర్తి చేసి ఆల్‌టైమ్ గ్రేట్, ఆసీస్ దిగ్గజం బ్రాడ్‌మన్, టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ రికార్డును సమం చేశాడు. సిల్హెట్ వేదికగా జరుగుతున్న బంగ్లాదేశ్ వర్సెస్ న్యూజిలాండ్ తొలి టెస్టు మ్యాచ్‌లో విలియమ్సన్ 205 బంతుల్లో 104 పరుగులు కొట్టి ఔటయ్యాడు. 95వ టెస్టు మ్యాచ్‌లో విలియమ్సన్ ఈ రికార్డును సొంతం చేసుకున్నాడు. విరాట్ కోహ్లీ( 111 మ్యాచ్‌లు) కంటే 16 మ్యాచ్‌లు ముందుగానే ఈ రికార్డును అందుకోవడం విశేషం. కాగా అంతర్జాతీయ క్రికెట్ కెరియర్‌లో కేన్‌కు ఇది 42వ సెంచరీ కావడం గమనార్హం.

మరోవైపు న్యూజిలాండ్ తరపున వరుసగా నాలుగు సెంచరీలు నమోదు చేసిన తొలి ఆటగాడిగా కేన్ విలియమ్సన్ రికార్డు సృష్టించాడు. బంగ్లాదేశ్ కంటే ముందు ఈ ఏడాదే జరిగిన ఇంగ్లండ్, శ్రీలంక సిరీస్‌లలోనూ వరుస సెంచరీలు బాదాడు. దీంతో 2010లో టెస్టు క్రికెట్ ఫార్మాట్‌లో అరంగేట్రం చేసిన విలియమ్సన్ స్వల్పకాలంలోనే 29 సెంచరీలు అందుకున్నాడు. ఇదిలావుండితే మొదటి టెస్టు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 310 పరుగులకు ఆలౌట్ అయ్యింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ 8 వికెట్లు నష్టపోయి 266 పరుగులు చేసింది.

# 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై నేడు సంకేతాలు

## ఓటరు మహాశయుని కరుణ ఎవరిపైన?

- **ఈ రోజు సాయంత్రం వెల్లడి కానున్న ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు**
- **ఏ పార్టీ హవా ఎట్లుందో తెలిసే అవకాశం**
- **ఊహించని ఫలితాలు ఏ మేరకు ఉండవచ్చు?**

తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో నేటి సాయం త్రం ముగియనున్న పోలింగ్‌తో 5 రాష్ట్రాల్లో చేపట్టిన ఎన్నికల ప్రక్రియ పూర్తవనుంది. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఈ రోజు సాయంత్రం 5.30 గంటలకు వివిధ మీడియా, ఇతర సంస్థలు 'ఎగ్జిట్ పోల్స్' ఫలితాలను వెల్లడించనున్నాయి.

తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మిజోరాం లలో శాసనసభ ఎన్నికలు వివిధ రోజుల్లో జరిగాయి. ఈ 5 రాష్ట్రాల్లో మొత్తం జనాభా దాదాపు రూ.25 కోట్లు ఉండగా.. అందులో మొత్తం ఓటర్లు సుమారు 17కోట్లు ఉన్నారు. ఎన్నికలు జరిగిన 5 రాష్ట్రాల మొత్తం జనాభా దేశ జనాభాలో 17శాతం ఉండగా.. ఈ రాష్ట్రాల్లోని మొత్తం ఓటర్లు దేశంలోని ఓటర్ల సంఖ్యలో సుమారు 18శాతం మంది.ఈ ఎన్ని కల్లో కనిష్టంగా రాజస్థాన్‌లో 70శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా.. అత్యధికంగా మిజోరంలో 78శాతం పోలింగ్ జరిగింది.

ఈ 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు.. మరో నాలు గైదు నెలల్లో జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు ముందు వెల్లడౌతుండటంతో దేశవ్యాప్తంగా వీటిపై తీవ్ర ఆసక్తి నెలకొంది. పైన పేర్కొన్న అంకెల ప్రకారం జనాభా, ఓటర్ల శాతం ప్రకారంగా ఈ ఎన్నికల ఫలితాలు దేశ వ్యాప్త రాజకీయ పరిస్థితిని అంచనా వేయటానికి ఆధారపడదగ్గ సూచిక అని పరిశీలకుల అభిప్రాయం. ఈ 5రాష్ట్రాల్లో రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉండగా, మధ్యప్రదేశ్‌లో బీజేపీ, తెలంగాణలో భారతీయ రాష్ట్ర సమితి, మిజోరంలో మిజో నేషనల్ ఫ్రంట్ అధికారంలో ఉన్నాయి.

తెలంగాణలో రెండు సార్లు ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కోసం ప్రయత్నిస్తోంది. రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ లలో 2018 ఎన్నికల్లో బీజేపీని ఓడించి కాంగ్రెస్ అధికారం చేపట్టింది. ఆ ఎన్నికల్లో మధ్యప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయగా.. ఆ తర్వాత జ్యోతిరాదిత్య సింధియా నాయకత్వంలో కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేయడంతో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. మిజోరాంలో మిజో నేషనల్ ఫ్రంట్ పదేళ్ల విరామం తరువాత 2018 లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

2014, 2019 లోక్ సభ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ తన పరిస్థితిని మెరుగుపరచుకోవటానికి శాయశక్తులా కృషి చేస్తోంది. ఈ రెండు ఎన్నికల్లో నరేంద్ర మోదీ నాయకత్వంలో భారీ విజయాలను సాధించిన బీజేపీ తన పట్టును ఇంకా పెంచుకోవటానికి సర్వశక్తులు ఒడ్డుతోంది. ఓటర్లు శాసనసభ ఎన్నికల్లో ఒకవిధంగా, లోక్ సభ ఎన్నికల్లో మరో విధంగా ఓటు వేస్తున్నారన్న అభిప్రాయం ప్రజలు, పరిశీలకుల్లో బాగా నెలకొంది.

ఇటీవల జరిగిన కర్నాటక శాసనసభ ఎన్నికల్లో విజయాన్ని సాధించిన కాంగ్రెస్ పార్టీ కొంతమేరకు ఆత్మస్థైర్యాన్ని పుంజుకుంది. ఈ నేపథ్యంలో.. తెలంగాణలో విజయం కోసం భాజపా ఈ ఎన్నికల్లో గట్టి ప్రయత్నం చేసింది. రాజస్థాన్ లో గత పాతికేళ్లుగా ప్రభుత్వాలు మారుతూ వచ్చాయి. ఈ రివాజు కొనసాగుతుందా.. లేక కాంగ్రెస్ కు చెందిన ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ చరిత్ర మారుస్తారా అన్న విషయంపై ఆసక్తి నెలకొంది.

**నేటి సాయంత్రం ఎగ్జిట్‌పోల్స్ వెల్లడికానున్న తరుణం లో ప్రజలు,పరిశీలకుల్లో ఆసక్తి రేకెత్తిస్తున్న అంశాలు:**

1. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌లలో ఎవరు పైచేయి సాధిస్తారు?
2. రెండు రాష్ట్రాల్లో అధికారంలోఉన్న కాంగ్రెస్, ఒక రాష్ట్రంలో ప్రభుత్వం నడుపుతున్న బీజేపీ తమ పరిస్థితిని పదిలం చేసుకోగలరా? అదనంగా ఏ మేరకు లాభం పొందగలరు?
3. బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్ రావు హ్యాట్రిక్ సాధించగలరా?
4. తెలంగాణలో భాజపా ఎటువంటి ఫలితాలను సాధించనుంది?
5. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్నికల ప్రచారం ప్రభావం ఏమేరకు ఉంది?
6. మొత్తంమీద ఈ 5ఫలితాలు ఎటువంటి రాజకీ య సందేశాన్ని ఇవ్వనున్నాయి?
7. ఫలితాలు త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల గురించి ఎటువంటి చర్చకు దారితీస్తాయి? ఏ మేరకు ప్రభావితం చేయగలవు?

ఎగ్జిట్ పోల్స్

ఎన్నికల వాస్తవ ఫలితాల వెల్లడికి ముందే వస్తున్న ఎగ్జిట్ పోల్స్ పై గత 20 సంవత్సరాలకు పైగా ప్రజల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. కొన్నిసార్లు కొన్ని ఎగ్జిట్ పోల్స్ వాస్తవానికి విరుద్ధంగా వచ్చినా వాటి పట్ల ఆసక్తి తగ్గటం లేదు. కొన్ని సంస్థలు ఇచ్చే అంచనాలు కొన్నిసార్లు తప్పినా మొత్తం మీద ఎగ్జిట్ పోల్స్ వాస్తవ ఫలితాలను దగ్గరగా సూచించగలుగుతున్నాయి.

ఈ నేపథ్యం లో.. నేటి సాయంత్రం వెల్లడికానున్న ఎగ్జిట్ పోల్స్ మరో మూడు రోజుల్లో వెల్లడయ్యే వాస్తవ ఫలితాల పట్ల ప్రజల ఉత్కంఠతను కొంతమేరకు తగ్గించగలవు. ఓటరు కరుణ ఎవరిపై ఉందో ఈ సాయంత్రం చాలావరకు వెల్లడి కావచ్చు.

## డిసెంబరు3న అతి భారీ వర్షాలు...

# రాయలసీమకు ఆరెంజ్ అలర్ట్

**ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం**

**4 నాటికి తుపాను మారే అవకాశం**

**కోస్తాంధ్రలో 2 నుంచి 4 వరకు విస్తారంగా వర్షాలు**

అమరావతి: ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్ప పీడనం ఏర్పడిందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. ఇది నవంబరు 30 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపిం ది. అనంతరం, డిసెంబరు 2 కల్లా నైరుతి బంగాళా ఖాతంలో ఆగ్నేయ బంగాళాఖాతాన్ని ఆనుకుని తుపా నుగా బలపడుతుందని ఐఎండీ వివరించింది. దీని ప్రభావంతో డిసెంబరు 3న రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆమేరకు రాయలసీమకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిం ది.115.6 మిల్లీమీటర్ల నుంచి 204.4 వరకు మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశాలున్నాయని తెలిపింది.

కోస్తాంధ్రలో డిసెంబరు 2 నుంచి 4 వరకు విస్తా రంగా వర్షాలు కురుస్తాయని, అక్కడక్కడ భారీ వర్షా లు పడతాయని వెల్లడించింది. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు తిరిగొచ్చేయాలని ఐఎండీ హెచ్చరించింది.

**తుపాను పేరు మిచౌంగ్**

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడ నం క్రమంగా బలపడి వాయుగుండంగా,ఆపై తుపా నుగా మారనుంది. కాగా, బంగాళా ఖాతంలో తుపా ను ఏర్పడితే దానికి 'మిచౌంగ్' అని పిలుస్తారు. ఈ పేరును మయన్మార్ సూచించింది.ఇది డిసెంబరు 2 నాటికి ఆగ్నేయ బంగాళాఖాతం, నైరుతి బంగాళా ఖాతం మధ్య బలపడనుంది. ప్రస్తుతం వాతావరణ సంస్థలు పేర్కొంటున్న వివరాల ప్రకారం ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర తీరాల మధ్య ఇది భూభాగంపైకి ప్రవేశం చనుంది. అయితే, ఇది దిశ మార్చుకునే అవకాశాలు కూడా లేకపోలేదని విశాఖ వాతావరణ కేంద్రం శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రస్తుతంపేర్కొంటున్న గమనదిశలోనే తుపాను పయ నిస్తే ఏపీకి ముప్పు ఉంటుందని పేర్కొంటున్నారు.

## చిత్తూరు జిల్లాలో ఏనుగుల గుంపు బీభత్సం.. పంట పొలాలపై దాడి

చిత్తూరు : చిత్తూరు జిల్లాలో ఏనుగుల గుంపు బీభత్సం సృష్టించింది. జిల్లాలోని బైరెడ్డిపల్లి మండలం కడతట్లపల్లెలో పంట పొలాలపై ఏనుగుల గుంపు దాడి చేసింది. కోత దశలో ఉన్న మూడు ఎకరాల అరటి తోటను ఏనుగుల గుంపు నేలమట్టం చేసింది. తోట బాగా పండి కోతకు వచ్చిందని ఇక పంట కోయాలి అనుకుంటున్న సమయంలో ఏనుగుల గుంపు ఒక్కసారిగా వచ్చి తోట పైన దాడి చేసి అరటి చెట్లను నాశనం చేసిందని మహిళ రైతు వరలక్ష్మి తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఘటనతో సుమారుగా మూడు లక్షల పైగా పంట నష్టం వాటిల్లిందని మహిళ రైతు వాపోయింది. ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి తమను ఆదుకోవాలని బాధిత రైతు కుటుంబం వేడుకుంది.

ఏనుగుల గుంపుతో స్థానికులు తీవ్ర భయాందోళనలో ఉన్నారు. అటవీ అధికారులు ఏనుగును పట్టుకోవాలని కోరుతున్నారు. కాగా ఏనుగుల గుంపు ఎక్కడ గ్రామాలపై పడి దాడి చేస్తుందోనని అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉన్న గ్రామ ప్రజలు తీవ్రభయాందోళనకు గురవుతున్నారు. అదేవిధంగా ఇప్పటి వరకు ఏనుగులు సృష్టించిన బీభత్సంతో సుమారు రూ.లక్షల్లో పంట నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు స్పందించి తమను, తమ పంట పొలాలను కాపాడాలని రైతులు కోరుతున్నారు. ఈ ఘటనతో రైతులు పొలాల వైపు వెళ్లాలంటేనే వణికిపోతున్నారు. గత కొంతకాలంగా చిత్తూరు జిల్లాలో గజరాజుల సంచారం ఎక్కువైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బీటెక్ రవికి బెయిల్ మంజూరు

**ఈ నెల 14 నుంచి కడప జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న రవి**



కడప: టీడీపీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవికి కడప కోర్టులో ఊరట లభించింది. ఆయనకు కడప జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నెల 14వ తేదీ నుంచి కడప జైల్లో ఆయన రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ నెల 14న బీటెక్ రవిని వల్లూరు పోలీసులు అరెస్ట్ చేశారు. బీటెక్ రవి అరెస్ట్ వివరాల్లోకి వెళ్తే... నారా లోకేశ్ యువగళం పాదయాత్రకు రెండు రోజుల ముందు జనవరి 25న కడపలోని దేవుని కడప ఆలయం, పెద్ద దర్గా సందర్శనకు వచ్చారు. ఆ సందర్భంగా లోకేశ్ కు స్వాగతం పలికేందుకు బీటెక్ రవి పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఎయిర్ పోర్ట్ కు వెళ్లారు. విమానాశ్రయంలోకి వెళ్లడానికి ఆయన ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులతో ఆయన వాగ్వాదానికి దిగారు. తోపులాట చోటుచేసుకుంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## చిరుత దాడిలో మరణించిన చిన్నారికి టీటీడీ అదనపు ఎక్స్‌గ్రేషియా చెల్లించకపోవడంపై హైకోర్టు అభ్యంతరం

అమరావతి: తిరుమల కాలిబాటలో చిరుత దాడిలో మరణించిన లక్షిత కుటుంబానికి అదనం గా 5 లక్షలు ఇవ్వకపోవడంపై ఏపీ హైకోర్ట్ అభ్యం తరం తెలిపింది. కోర్టు ఆదేశించినా చెల్లించక పోవడం ఏమిటని టీటీడీపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశంలో ధనిక ఆలయం ఆయినా డబ్బు చెల్లించక పోవడం ఏమిటని ప్రశ్నించింది. ఇలాఉంటే నడకదారిలో ఫెన్సింగ్ వేసేందుకు ఆఫిడవిట్‌లో వైల్డ్ లైఫ్ కార్పొరేషన్ సుముఖత వ్యక్తం చేసింది. అవసరమైన ప్రాంతాల్లో అండర్ పాస్‌లు ఏర్పాటు చేసేందుకు కూడా అభ్యంతరం లేదని తెలిపింది.

చైతన్యరథం

# వైసీపీ నేతల ధనదాహానికి దళితులు బలవుతున్నారు: జవహర్

రాజమహేంద్రవరం: రాష్ట్రంలో ఇసుక దోపిడీ పరాకాష్టకు చేరిందని మాజీ మంత్రి కేఎస్ జవహర్ ధ్వజమెత్తారు. రాజమహేంద్రవరంలోని టీడీపీ పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.....ఇసుక దోపిడీ మాటున సీఎం జగన్ రెడ్డి, వైసీపీ నేతలు దళితుల ప్రాణాలు బలిగొంటున్నారు. మంత్రి తానేటి వనిత ఎమ్మెల్యే గా ప్రమాణ స్వీకారం చేయక ముందు కొవ్వూరు నియోజకవర్గంలో 7 రీచ్ లు ఉంటే ఇప్పుడు 7 కిలో మీటర్లకు పైగా రీచ్ లు ఏర్పాటు చేసుకుని ఇసుక సామ్రాజ్యాన్ని విస్తృతపరచుకున్నారని విమర్శించారు.

జేపీ వెంచర్స్ సంస్థ వచ్చాక వారికి కప్పం కట్టలేక ప్రేమ్‌రాజు అనే యువకుడు బలవన్మరణం చెందాడు. జేపీ వెంచర్స్ మాటున జగన్మోహన్ రెడ్డికి, పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి కి కప్పం కట్టలేక రైల్వే ట్రాక్ కింద తలపెట్టి ప్రేమ్ రాజ్ చనిపోయాడు. ఇలాంటి దుర్మార్గమైన పరిస్థితులు కొవ్వూరు నియోజకవర్గంలో చూస్తున్నాం.

తాజాగా ఇసుక ర్యాంప్ బాట ను నీటి ట్యాంకర్ తో తడుపుతూ ట్రాక్టర్ డ్రైవర్ దుర్గారావు గోదావరిలో పడి చనిపోయాడు. అసలు.. ఎవరు చెబితే ఆ ర్యాంప్ తడపడడానికి వచ్చి అతను ప్రాణాలు కోల్పోయాడో హోం మంత్రి చెప్పాలి. హోంమంత్రి అమాయకంగా మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తున్నారు. దుర్గారావు శవానికి దండేసి రూ. 3 లక్షలు ప్రభుత్వం ఇస్తుంది, 5 లక్షలు ర్యాంపు యజమాని ఇస్తాడని హోంమంత్రి చెబుతున్నారు. ఇసుక తవ్వకాలకు జేపీ వెంచర్స్ గడువు ముగిసింది, కొత్తగా టెండర్లు పిలిచే ప్రక్రియ పూర్తవలేదు. మరి ఆ ఇసుక ర్యాంప్ యజమాని ఎవరో తెలియాలి. ఈనాడులో వచ్చిన వార్తకు కొందరు ఉలికిపాటుకు గురవుతున్నారు. ఏపీలో ఇసుక క్రాంట్రాక్టులు ఎవరికి అప్పగించారు, కేసీఆర్ బంధువులకా? ఇసుకలో జరుగుతున్న అక్రమాల్లో అధికారులకు వాటా ఉంది. మైనింగ్ విభాగం అంతా అవినీతిమయమైంది, ఇక్కడ జరుగుతున్న అక్రమ ఇసుక మైనింగ్ లో మంత్రి తానేటి వనితకి, సీఎంకి వాటాలున్నట్టు స్పష్టంగా అర్థమవుతోంది. వైసీపీ నేతలకు అధికార, ధన దాహం ఎక్కువైంది. నల్లజెర్లలో దస్తావేజు లేఖరిని తుపాకీతో కాల్చి చంపారు.

అసలు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా? హోం మంత్రి ఇంటికే పరిమితమా? ఈ రాష్ట్రంలో ఏం జరుగుతోందో ఆమెకు అవసరంలేదా? నియోజకవర్గంలో దళితులు బలౌతున్నారు. దళితులపై జరిగిన దాడుల్లో ఎంతమంది నిందితుల్ని అరెస్ట్ చేశారో చెప్పగలరా? పదవిని అడ్డం పెట్టుకుని నిందితుల్ని కాపాడుతున్నారు. తూర్పు గోదావరి జిల్లాలో హోం మంత్రి ఉంటే.. ఆ జిల్లాలోకి లైసెన్స్ లేని తుపాకులు ఎలా వస్తున్నాయి? దీనిపై విచారణ చేయాలని జవహర్ డిమాండ్ చేశారు.



### పెంచలకొన జలపాతం వద్ద 11 మంది గల్లంతు.. ఆ తర్వాత..!

నెల్లూరు: పెంచలకొన జలపాతం వద్ద కాసేపు ఆందోళనకర పరిస్థితి నెలకొంది. జలపాతం చూసేందుకు వెళ్లిన 11 మంది అయ్యప్ప స్వాములు గల్లంతు అయ్యారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలకు ఒక్కసారిగా వరద భారీగా రావడంతో అయ్యప్ప స్వాములు దారి తప్పిపోయారు. పోలీసులు, ఫైర్ సిబ్బంది రేస్క్యు ఆపరేషన్‌తో అయ్యప్ప స్వాముల ఆచూకీ లభ్యమైంది. ఘటనా స్థలం నుంచి అయ్యప్ప స్వాములు సురక్షితంగా సొంత ప్రాంతాలకు వెళ్లారు.

### రుషికొండ విధ్వంసంపై విచారణకు కమిటీని నియమించిన కేంద్రం

రుషికొండలో జరిగిన విధ్వంసం, అక్రమాలను అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. నిపు ణుడు గౌరప్పన్ ఆధ్వర్యంలో మొత్తం 5 గురు సభ్యులతో కమిటీ ని నియమించింది. ఈ అధికారుల బృందం రుషికొండను సంద ర్శించి నష్టం అంచనా వేయాలని కేంద్రం ఆదేశించింది.. రెండు వారాల్లో ఆంధ్రప్రదేశ్‌కి వెళ్లి అంచనా వేయాలని ఆదేశించింది. కమిటీకి నెలరోజుల కాల పరిమితి విధించింది.

### రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం: కన్నా



సత్తెనపల్లి, చైతన్యరథం: రాష్ట్ర అభివృద్ధి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని టిడిపి సత్తెనపల్లి నియోజక వర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని 18 వార్డులో బుధవారం రాత్రి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వ హించారు కార్యక్రమంలో పాల్గొన్న కన్నా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలపై భారాలు మోపటం తప్ప చేసిన అభివృద్ధి ఏం లేదన్నారు. అమరావతి రాజధానిగా కొనసాగాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభించాలన్నా టిడిపి జనసేన ప్రభుత్వం అధికారం లోకి రావాలన్నారు. సైకో జగన్‌ను సాగనంపాలన్నారు. తెలుగుదేశం జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావటం ఖాయమన్నారు. తెలుగుదేశం మినీ మేనిఫెస్టో పథకాలను ప్రజలకు వివరించారు. కరపత్రాలను నాయ కులు కార్యకర్తలతో కలిసి ప్రజలకు పంపిణీ చేశారు. ముందుగా వడ్లవల్లి పోలేరమ్మ గుడిలో కన్నా, టిడిపి నేతలు కార్యకర్తలు పూజలు చేశారు. అనంతరం వంగవీటి మోహన్ రంగ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు మహిళ పట్టణ అధ్యక్షురాలు ఎలినేటి లక్ష్మీ తులసి శ్రీనివాస్, టిడిపి బీసీ సెల్ నేత అనిల్ ఆధ్వర్యంలో 18 వ వార్డు బండ్ల బజార్లో కన్నాకు పూలతో ఘనంగా స్వాగతం పలికారు. లక్ష్మీ తులసి ఆధ్వర్యంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జనసేన నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

### తెలంగాణలో నేడు ఉదయం 7గంటల నుంచి పోలింగ్ ప్రారంభం

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి గురువారం దయం 7గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. బుధవారం నాడు సీఈఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో నాలుగు వేలకు పైగా అత్యంత సమస్యాత్మక ప్రాంతాలు ఉన్నాయని చెప్పారు. అక్కడ అదనపు బలగాలతో పాటు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. రిగ్గింగ్ జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలకు సంబంధించి కొన్ని ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. వెబ్ కాస్టింగ్ సిస్టం ద్వారా ఎప్పటికప్పుడు అక్కడి పరిస్థితులు మానిటరింగ్ చేస్తామన్నారు. ఈసారి ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని అన్నారు. 375 కేంద్ర బృందాలు, 45 వేలకు పైగా పోలీసు సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉంటారని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్‌లో ఉన్న ఇబ్బందులపై ప్రత్యామ్నాయం చూపించామని అన్నారు. ఏజెన్సీ ఏరియాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశామని సీఈఓ వికాస్‌రాజ్ పేర్కొన్నారు.

## కోడి కత్తి కేసు నిందితుడి బెయిల్ పిటిషన్‌పై విచారణ డిసెంబర్ 13కి వాయిదా



అమరావతి: కోడికత్తి కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ నిందితుడు శ్రీనివాసరావు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) తరపు న్యాయవాది కౌంటర్ దాఖలు చేశారు. తదుపరి విచారణను ఈ నెల 13కి న్యాయస్థానం వాయిదా వేసింది. విశాఖ విమానాశ్రయంలో అప్పటి ప్రతిపక్ష నేత జగన్‌పై దాడి చేసిన కేసులో శ్రీనివాసరావు నిందితుడిగా ఉంటూ ఐదేళ్లుగా జైల్లోనే మగ్గుతున్నాడని పిటిషనర్ తరపు న్యాయవాది హైకోర్టులో వాదనలు వినిపించారు.

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ సంచలనానికి కేరాఫ్‌గా మారిన కోడికత్తి దాడి కేసులో ఎలాంటి కుట్ర కోణం లేదని ఎన్ఐఏ మరోసారి తేల్చి చెప్పింది. హైకోర్టు సింగిల్ జడ్జి ముందు వాదనలు వినిపించిన ఎన్ఐఏ... ఈ కేసులో శ్రీనివాసరావు తప్ప వేరే వారి పాత్ర లేదని స్పష్టం చేసింది. ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై ఇద్దరు జడ్జిలతో కూడిన బెంచ్ విచారణ జరపాలని అభిప్రాయపడింది. కోడికత్తి దాడి కేసులో మరింత లోతైన దర్యాప్తు కావాలని సీఎం జగన్ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం ముందు ఎన్ఐఏ వాదనలు వినిపించింది. ఈ సందర్భంగామాట్లాడిన ఎన్ఐఏ తరుపు న్యాయ వాదులు... ఈ కేసులో శ్రీనివాసరావు తప్ప వేరే వ్యక్తి గానీ, పార్టీ ఉన్నట్టు సాక్ష్యాలు ఎక్కడా లేవని స్పష్టం చేశారు. ఏ విషయాన్ని వదలకుం డా క్షుణ్ణంగా దర్యాప్తు చేసినట్టు కోర్టుకు వివరించారు. ఇందులో ఎలాంటి కుట్రకోణం లేదని మరోసారి పునరుద్ఘాటిం చారు.

అన్నింటినీ పరిగణలోకి తీసుకొని జగన్ వేసిన పిటిషన్ కొట్టేయాలని అభ్యర్థించారు. గతంలో విజయవాడ ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై ఉన్న స్టేను కూడా ఎత్తేయాలని కోరింది. డివిజన్ బెంచ్ వద్ద విచారణకు వచ్చేలా రిజిస్ట్రీని ఆదేశించాలని పేర్కొంది. కోడి కత్తి కేసులో ఎలాంటి కుట్ర కోణం లేదని చెబుతున్నప్పటికీ సీఎం జగన్ మాత్రం ఇందులో కుట్ర ఉందంటూ న్యాయపోరాటం చేస్తున్నారు. లోతైనా దర్యాప్తు కోసం ఆయన గతంలో ఎన్ఐఏ కోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్‌ను ఈ ఏడాది జులై 25న ఎన్ఐఏ కోర్టు కొట్టేసింది. దీంతో హైకోర్టును జగన్ ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు సింగిల్‌జడ్జి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి... ఎన్ఐఏ కోర్టు ఆదేశాలపై స్టే విధించారు. ఎన్ఐఏ కోర్టులో కోడికత్తి కేసు విచారణను ఎనిమిది వారాల పాటు నిలిపివేస్తూ స్టే విధించారు.

### రాజీనామా చేసిన వాలంటీర్లు...

## ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిక

గిద్దలూరు: జగన్ ప్రభుత్వ వేదింపులకు తాళలేక తమ విధులకు రాజీనామా చేసిన ఐదుగురు వాలంటీర్లు తెలుగుదేశం పార్టీలో చేరారు. గిద్దలూరు మండలం, సంజీవరాయుని పేట పంచాయతీలో వాలంటీర్లుగా విధులు నిర్వహిస్తున్న మైల వెంకటేశ్వర్లు, కొమ్మునూరి సుమతి, కొండమల రాధిక, వలపూరి ఉదయ్, సారమేకల లీలావతి ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తోందని ఆరోపిస్తూ మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో తమ రాజీనామా లేఖలను సమర్పించారు. అనంతరం బుధవా రం జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో, గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి తెలుగుదేశం పార్టీలో చేరా రు.. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి వారికి కండు వా కప్పి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వాలంటీర్లు మాట్లాడుతూ గత ఎన్నికల్లో జగన్ రెడ్డి అబద్దపు హామీలను నమ్మి మోసపోయామని, నాలుగున్నర ఏళ్లుగా వైసీపీ ప్రభుత్వం వాలంటీర్లను వేధింపులకు, ఒత్తిడికి గురి చేస్తోందన్నారు. రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కడియం శేషగిరి, వలపూరి ప్రసాద్, కంచర్ల కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మిత్రభేదం కోసమా సింహం డైలాగులు?

సింహం సింగిల్‌గా వస్తుంది.. పందులే గుంపుగా వస్తాయ్.! ఇదో సినిమా డైలాగ్. దీన్ని రాజకీయాలకు అన్వయించి 'సింహం సింగిల్ గానే వస్తుంది, తోడేళ్ళు గుంపుగా వస్తాయి, మీ బిడ్డకు పొత్తు మీతోనే' అంటూ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న విమర్శ ఒక నాన్సెన్స్! రాజకీయమంటే ఏంటి.? ప్రజా సేవ.! రాజకీయ పార్టీ అంటే.. అదొక సమూహం! ఏ రాజకీయ నాయకుడైనా తన ప్రభుత్వ పనితీరుతో ప్రజల మన్ననలు పొందాలి కానీ సినిమా సంభాషణలతో కాదు. ఏపిలో, భారత దేశంలో రాజకీయ పార్టీల మధ్య పొత్తులు, ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వాల విషయంలో ఇసుమంత కూడా అవగాహన లేనివారు మాత్రమే ఇటువంటి విమర్శలు చేస్తారు. భారతదేశంలో ఎన్నికల వ్యూహం మారుతోంది. ఒంటరిగా పోటీ చేసే ఆలోచన తగ్గుతోంది. పొత్తుల కోసం ప్రధాన పార్టీలు పావులు కదుపుతున్నాయి. దేశంలోనే కాదు తెలుగు రాష్ట్రాల్లో అదే పరిస్థితి.

రాజకీయ పొత్తుల విషయంలో తెలుగుదేశం పార్టీపై జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సవాళ్లు వింటుంటే తాతకు దగ్గులు నేర్పినట్లుంది. తెలుగుజాతి ఆత్మ గౌరవం నినాదంతో నందమూరి తారక రామారావు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీ స్థాపించారు. 1983లో తన తొలి ఎన్నికల సమయంలోనే ఇందిరా గాంధీ తీరును వ్యతిరేకిస్తూ సంజయ్ విచార్ మంచ్‌ను ఏర్పాటు చేసిన మేనకాగాంధీతో టీడీపీ పొత్తు కుదుర్చుకున్న టీడీపీ మొత్తం 294 సీట్లకు గాను 289 స్థానాల్లో పోటీ చేసింది. మొత్తం 46.03 శాతం ఓట్లతో 201 సీట్లల్లో విజయభేరి మోగించింది. మరోవైపు సంజయ్ విచార్ మంచ్ ఐదు సీట్లల్లో పోటీ చేసి నాలుగింటిలో గెలిచింది. ఫలితంగా టీడీపీ కూటమికి 205 సీట్లు వచ్చాయి. పార్టీ పుట్టిన 9 నెలల కాలంలోనే అఖండ విజయం సాధించడం మాములు విషయం కాదు. ఒక చిన్న పార్టీతో పొత్తు కట్టిన తెలుగుదేశం ఆ తర్వాత కూడా అదే పంథాను అనుసరించింది. కొన్ని సార్లు పొత్తులు అనివార్యం కాగా.. మరికొన్ని సార్లు బలం ఉన్నా పొత్తులకు దిగిందనే చెప్పాలి. 1984లో మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు ఉదంతంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తనకు అండగా నిలిచిన బీజేపీ, వామపక్షాలు రెండింటితోను 1985 ఎన్నికలలో రాష్ట్ర స్థాయిలో ఒక అవగాహనకు వచ్చి తిరిగి రెండు వందలకు పైగా సీట్లు గెలుచుకుంది టీడీపీ. ఇక 1989లో వామపక్షాలతో పొత్తు పెటుకున్న టీడీపీ 74 సీట్లకే పరిమితమైంది. కాంగ్రెస్ గెలిచింది. ఆ ఎన్నికల్లో టీడీపీకి వచ్చిన ఓటు బ్యాంక్ 36.54 శాతం మాత్రమే.



లింగమనేని శివరామ ప్రసాద్

వామపక్షాలతో పొత్తు కొనసాగించిన తెలుగుదేశం 1994లో ఎన్నడూ లేని విధంగా 216 సీట్లు గెలుచుకుంది. తెలుగు దేశం పార్టీ స్థాపించిన తరువాత అత్యధిక సీట్లు వచ్చింది అప్పుడే. మొత్తం 44.14 శాతం (మిత్రపక్షాలు మినహా) ఓట్లతో మరోసారి అధికారంలోకి వచ్చింది టీడీపీ. ఇక 1999 ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకున్న తెలుగుదేశం 43.87 శాతం ఓట్లతో 180 సీట్లు గెలిచి అధికారాన్ని నిలబెట్టుకుంది. మళ్లీ 2004లో బీజేపీతో పొత్తు పెట్టుకున్న టీడీపీకి చేదు అనుభవం ఎదురైంది. కేవలం 47సీట్లే టీడీపీకి వచ్చాయి. ఇక 2009 ఎన్నికలలో వామపక్షాలు, టీఆర్‌ఎస్ తోను పొత్తు పెట్టుకున్నా టీడీపీకి పరాజయం తప్పలేదు. ప్రముఖ నటుడు చిరంజీవి కొత్తగా పెట్టిన ప్రజారాజ్యం పార్టీ పోటీ చేయడంతో విపక్ష ఓట్లల్లో వచ్చిన చీలిక కాంగ్రెస్ కు కలిసి రాగా.. టీడీపీని దెబ్బతీసింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 156సీట్లు, టీడీపీకి 92 సీట్లు, ప్రజారాజ్యం పార్టీకి 18 సీట్లు వచ్చాయి. 2014లో రెండు తెలుగు రాష్ట్రాల్లోను బీజేపీతో పొత్తు పెట్టుకున్న టీడీపీకి (జనసేన మద్దతు) ఏపీలో 45 శాతం ఓట్లతో 175 సీట్లకు గాను..102 సీట్లు సాధించి అధికారంలోకి రాగా, తెలంగాణలో 21.77 శాతం ఓట్ షేర్ 15 సీట్లు దక్కించుకుని తన ఉనికిని చాటుకుంది.

తెలుగుదేశం పార్టీది అక్షరాల నాలుగు దశాబ్దాల పైగా చరిత్ర. అంతే కాదు 2019 ఎన్నికల్లో 40 శాతం ఓటు షేర్ సాధించిన పార్టీ. ఈ రోజుకీ ఏపీలో ప్రతి బూత్ స్థాయిలో పటిష్టంగా ఉన్న పార్టీ. దేశంలో సంకీర్ణ ప్రభుత్వాలకు నాంది పలికిన పార్టీ. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు కేరళ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలలో వామపక్ష సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడినా జాతీయ స్థాయిలో రాజకీయ పొత్తులకు అంకురార్పణ చేసింది ఎన్టీఆర్. 1984 ఎన్నికల అనంతరం 30 మంది ఎంపిలతో లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష హోదా సాధించిన మొట్టమొదటి ప్రాంతీయ పార్టీగా రికార్డు సృష్టించిన తెలుగుదేశం పార్టీ, ఎన్టీఆర్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో కూటమి ఏర్పాటుకు ప్రయత్నాలు ఆరం భించింది. తత్ఫలితంగా ఎన్టీఆర్ నాయకత్వం వహిస్తున్న నేషనల్ ఫ్రంట్ 1989లో వి.పి.సింగ్ ప్రధానిగా కాంగ్రెసేతర సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 1996 నుండి 1998 వరకు యునైటెడ్ ఫ్రంట్, 1998 నుండి 2004 వరకు, తిరిగి 2014 నుండి 2018 వరకు ఎన్.డి.ఏ ప్రభుత్వాల ఏర్పాటులో చంద్రబాబు నాయుడు కీలకంగా వ్యవహరించారు. ఏదేమైనప్పటికీ పొత్తులు సవాళ్లు లేకుండా ఉండవు. వివిధ పార్టీల ప్రయోజ నాలు మరియు బహుళ సిద్ధాంతాల సమతుల్యత సంక్లిష్టంగా ఉండి తరచుగా అంతర్గత విభేదాలకు దారి తీస్తుంది. ఇవే కారణాలతో 1977లో మూడింట రెండు వంతుల మెజారిటీతో విజయం సాధించిన జనతా ప్రభుత్వం 1979లో కుప్పకూలి పోయింది. టిడిపి భాగస్వామిగా నేషనల్ ఫ్రంట్ ఏర్పడిన తరువాత నుండి కేంద్రంలో ఏర్పడినవన్నీ దాదాపు కాంగ్రెస్ పార్టీ ప్రధాన భాగస్వామిగా ఉన్న యు.పి.ఎ లేదా భారతీయ జనతా పార్టీ ప్రధాన భాగస్వామిగా ఉన్న ఎన్.డి.ఏ సంకీర్ణ ప్రభుత్వాలే. నేషనల్ ఫ్రంట్ చైర్మన్గా ఎన్టీఆర్, యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్గా, అటల్ బిహారీ వాజపేయి ప్రభుత్వంలో ముఖ్య భాగస్వామిగా చంద్రబాబు నాయుడు అత్యంత బలమైన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరే కంగా జాతీయ స్థాయిలో కూటమి ఏర్పాటు చేయ డంలో ప్రముఖ పాత్ర వహించడం ద్వారా జాతీయ రాజకీయాలలో బలమైన ప్రభావం చూపగలిగారు. ప్రస్తుతం కూడా కేంద్రంలో అధికారంలో ఉన్నది నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్.డి.ఏ సంకీర్ణ ప్రభుత్వం. జాతీయ స్థాయిలో, అనేక రాష్ట్రాలలో వివిధ పార్టీల మధ్య పొత్తులు కొనసాగుతున్న తరుణంలో 'సింహం సింగిల్‌గా వస్తుంది, తోడేళ్ళు గుంపుగా వస్తాయి' అనడం సమంజసమా కాదా అనేది రాజకీయ విశ్లేషకులు విమర్శ చేయాలి. సంకీర్ణ ప్రభుత్వాలలో, రాజకీయ కూటములలో భాగస్వాములైన రాజకీయ ఉద్దండులు నందమూరి తారక రామారావు, అటల్ బిహారీ వాజపేయి, జ్యోతి బసు, నరేంద్ర మోడీ, ఎంజీఆర్, కరుణానిధి, నితీష్ కుమార్, చంద్రబాబు నాయుడు, వై ఎస్ రాజశేఖర రెడ్డి, కేసీఆర్ వంటి నాయకులు తోడేళ్ళు, జగన్మోహన రెడ్డి ఒక్కరే సింహమా? మాట్లాడే మాటకు అర్థం, చేస్తున్న విమర్శకు విశ్వతనీయత ఉందా?

రాజకీయ పార్టీల మధ్య పొత్తులు రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చడంలో, పరిపాలనా గతి, విధానాల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇటువంటి రాజకీయ పొత్తులు తరచుగా భాగస్వామ్య పక్షాల సిద్ధాంతాల సారూప్యం, సమిష్టి లక్ష్యాల సాకారం లేదా పరస్పర ప్రయోజనాల సాధన కోసం ఉద్భవిస్తాయి. పొత్తుల ఏర్పాటు పార్టీల సమిష్టి బలాన్ని, విస్తృత ఓటరు పునాదిని పెంపొందిస్తుంది. విభిన్న దృక్కోణాలు మరియు ఆసక్తి ఉన్న ప్రజలకు పార్టీలు మరింత దగ్గర కావచ్చు. బహుళ పార్టీ ప్రజాస్వామ్య వ్యవస్థలలో సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాటు సహజం. పొత్తులు అప్పటి రాజకీయ పరిస్థితులకు వ్యూహాత్మక ప్రతిస్పందనగా కూడా ఏర్పడతాయి. ప్రబలమైన ప్రత్యర్థిని ఎదుర్కోవడానికి లేదా జాతీయ సమస్యను పరిష్కరించడానికి పార్టీలు ఏకం కావచ్చు. దీనికి ఉదాహరణ 1975 లో ప్రధాని ఇందిరాగాంధీ అత్యయిక పరిస్థితి విధించి ప్రజాస్వామ్య హక్కులు, పౌర హక్కులను కాలరాసినపుడు, భిన్న రాజకీయ దృక్పథాలు కలిగిన రాజకీయ పక్షాలు లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వంలో జనతా పార్టీగా ఏర్పడి అత్యంత బలమైన కాంగ్రెస్ పార్టీపై విజయం సాధించడం. సంక్లిష్టమైన రాజకీయ పరిస్థితులను అధిగమించడానికి, మరియు భాగస్వామ్య లక్ష్యాలను సాధించడానికి ఈ పొత్తులు ఉపయోగపడతాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజాస్వామ్య హక్కులు, పౌర హక్కులకు భంగం వాటిల్లి తిరిగి అలనాటి అత్యయిక పరిస్థితులను గుర్తు చేస్తున్నాయి. తన అవినీతి, అరాచక, ప్రజావ్యతిరేక విధానాలతో, రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్న అధికార వైసీపీకి వ్యతిరేకంగా టీడీపీ, జనసేన పోరాడుతున్నాయి. రెండు పార్టీల మధ్య ఇన్నాళ్లు అవగాహన రాజకీయమే నడిచింది. చంద్రబాబు అక్రమ అరెస్టు తర్వాత ఏపీ రాజకీయ పరిణామాలు శరవేగంగా మారిపోతున్నాయి. మూడేళ్లుగా పొత్తు ప్రతిపాదనల్లో ఉన్న టీడీపీ, జనసేన ఓ స్పష్టతకు వచ్చేశాయి. ఆరు నూరైనా.. నూరు ఆరైనా కలిసేవుంటామని, ఉభయ పార్టీల మధ్య సీట్ల పంపకాలు పెద్ద సమస్య కాదని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చేలనివ్వమని తేల్చి చెప్పేశాయి. అంతేకాదు ఉమ్మడి కార్యాచరణతో ప్రభుత్వంపై పోరాడనున్నాయి. ఉభయ పార్టీల మధ్య పొత్తు తన అధికారానికి ఖచ్చితంగా ప్రమాదకారి అని జగన్మోహన రెడ్డికి తెలుసు. అందుకే మిత్ర భేదం కోసం విఫల యత్నాలు, అవాకులు చవాకులు. ఏదేమైనా చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నా ప్రయోజనం ఉండదు.

# దళితుల పంతం.. జగన్‌రెడ్డి అంతం

- దళిత హక్కులను కాలరాస్తున్న వైసిపి ప్రభుత్వం
- దళితులకు ప్రత్యేక పథకాలు పెట్టిన టీడీపీ
- చంద్రబాబు పోరాట ఫలితమే ఎస్సీ,ఎస్టీ చట్టం
- ఉమ్మడి గుంటూరు జిల్లా దళిత శంఖారావం సమావేశంలో వక్తలు

గుంటూరు, చైతన్యరథం: గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ అధ్యక్షతన బుధవారం గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా దళిత శంఖారావం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు, టీడీపీ రాష్ట్ర ఎస్సి సెల్ అధ్యక్షుడు ఎమ్.ఎస్ రాజు, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంఛార్జి బూర్ల రామాంజనేయులు, తూర్పు నియోజకవర్గ ఇంఛార్జి మొహమ్మద్ నసీర్, పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జి కోవెలమూడి రవీంద్ర, గుంటూరు నగర పార్టీ అధ్యక్షుడు దేగల ప్రభాకర్ పాల్గొన్నారు.

**మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ** "వైసీపీ నాలుగున్నర సంవత్సరాల కాలంలో దళితుల హక్కులు కాలరాసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే. రాష్ట్రంలో దళితుల అణచివేతకు, దగాకు మొదటి అడుగు వేసింది వైసీపీ ప్రభుత్వం. దళితులపై దాడులు, శిరోముండనాలు, మూత్రం పోయడం, హత్యలు చేయడం వైసీపీ నేతల హక్కులుగా మారిపోయాయి. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకుల వరకు దళితులపై దాడులు అనేది పేటెంట్ రైట్ గా మారిపోయింది. దళితుల రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఎట్రాసిటీ చట్టం చివరకు దళితులపైనే పెట్టిన మొట్టమొదటి రాష్ట్రం వైకాపా ప్రభుత్వం పాలనలోని ఏపీ రాష్ట్రం. దళితుల అభివృద్ధికి కృషి చేసిన పార్టీ టీడీపీ. అన్న నందమూరి తారకరామారావు నేతృత్వంలో దళితుల కోసం ప్రత్యేక పథకాలు మొట్టమొదటగా అమలు




చేసిన ఘనత టీడీపీ పార్టీకే దక్కింది. ఎస్సి, ఎస్టీ చట్టం చంద్రబాబు పోరాట ఫలితమే.దళితుల పంతం..జగన్మోహన్ రెడ్డి అంతం" అంటూ పిలుపునిచ్చారు.

**టీడీపీ రాష్ట్ర ఎస్సి సెల్ అధ్యక్షుడు ఎమ్.ఎస్ రాజు మాట్లాడుతూ** "వైసీపీ అధికారంలోకి రాగానే మొట్టమొదటి బాధితులు దళితులు. దళితులపై దాడులు, హత్యలు, మానభంగాలు, అక్రమ కేసులు నిత్యకృత్యమైపోయాయి. రాష్ట్రంలో ఇప్పటికే 37మంది దళిత మహిళలు, బాలికలు, యువతులపై మానభంగలు చేస్తే ఏమి చేయలేని స్థితిలో దళితులు ఉండటం సిగ్గుచేటు. దళితుడుని చంపిన ఎమ్మెల్సీని పూల వర్షం కురిపిస్తూ ముఖ్యమంత్రి తన పక్కనే తిప్పుకోవడం చూస్తే సిగ్గుపడాల్సి వస్తుంది. దళితుల చైతన్యం ఏమైపోయింది. సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం అయ్యిందని కోర్టులు మొట్టికాయలు వేసినా పట్టించుకోని పరిస్థితిని దళిత సంఘాలు చూస్తూ కూర్చోవడం దారుణం. దళితుడు మద్యం రేట్లను సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తే హత్య చేస్తారా" అని ఎమ్.ఎస్. రాజు ప్రశ్నించారు.

**గంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ** "టీడీపీ హయాంలో దళితులకు జరిగిన అభివృద్ధి వైసీపీ ప్రభుత్వం చేస్తున్నదా? దళితుల ముఖ్యమైన ఆయుధాలు విద్యా, శ్రమ ఈ రెండింటిని రద్దుచేసిన ఘనుడు ముఖ్యమంత్రి జగన్. దళితుల ఆత్మగౌరవం అంబేద్కర్... అలాంటి మహనీయుడి పేరు తీసేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కింది. అలాంటి దళిత వ్యతిరేక శక్తి అయిన జగన్మోహన్ రెడ్డిని దళితులు తరిమి తరిమి కొట్టాలి" అని పిలుపునిచ్చారు.

**జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ** "దళితుల శంఖారావం పేరుతో దళిత సంఘాలు పోరాటం చేస్తున్నారంటే రాబోయే రోజుల్లో వైసీపీ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించారని అనుకుంటున్నా.

ముఖ్యమంత్రి ఒక ఆర్థిక నేరస్తుడిగా ఉండి తల్లి విజయమ్మకు చేతిలో బైబిల్ పెట్టి దళితుల ఓట్లను దోచుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసినాడా లేదా" అని ప్రశ్నించారు.

**ప్రత్తిపాడు టీడీపీ ఇంఛార్జ్ బుర్ల రామాంజనేయులు మాట్లాడుతూ** "దళితుల జీవితాన్ని బుగ్గిపాలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. దళిత శంఖారావంతో రాబోయే రోజుల్లో పల్లెల్లో ఉన్న నిశబ్దాన్ని పటాపంచలు చేయాలి. దళితుల ఓట్ల బ్యాంక్ తోనే రాబోయే రోజుల్లో టీడీపీ విజయం సాధించబోతోంది" అని జోస్యం చెప్పారు.

**పశ్చిమ గుంటూరు టీడీపీ ఇంఛార్జి కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ** "దళితుల మీద జగన్మోహన్ రెడ్డి దమనకాండ చూస్తుంటే రాష్ట్రం మొత్తం విస్తుపోతోంది. ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి బడుగుల నడ్డి విరిచారు" అని అన్నారు.

**టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ** "రాష్ట్రంలో అత్యధిక శాతం దళితులపైనే దాడులు చేసి వారిని అణచివేతకు గురిచేశారు.గత టీడీపీ ప్రభుత్వం హయాంలో దళితులకు ఇచ్చిన గౌరవం ఇప్పుడు జగన్ ఇవ్వలేకపోవడం సిగ్గుచేటు" అని అన్నారు.

# దొంగ ఓట్ల అరాచకాన్ని ఎన్నికల అధికారులు పట్టించుకోరా?

ఓటర్ల జాబితాలో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన అవకతవకలు, అరాచకం దేశంలో మరే రాష్ట్రంలో జరిగి వుండదు. దొంగ ఓట్ల అరాచకం చూస్తుంటే అసలు ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారులుగా ఉన్న కలెక్టర్లు ఉన్నారా? ఉంటే ఎవరి కోసం పని చేస్తున్నారు? ఎన్నికల సంఘం, ఎన్నికల అధికారులు కలెక్టర్లకు దొంగ ఓట్లను ఉక్కుపాదంతో అణచి వేసే భాధ్యత లేదా? ఎన్నికల సంఘం వుండి ఉంటే ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టు అయిన ఓటుపై వేటు వేస్తున్న వారిని ఉపేక్షించడం ఏమిటి? ఎన్నికల పవిత్రతను కంటికి రెప్పలా కాపాడా ల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిది, కలెక్టర్లది కాదా? మనవి కాని ప్రతిపక్షాల ఓట్లన్ని తీసిపారేయ్యండి అంటూ అధికారపార్టీ మంత్రులు, నాయకులు వైసీపీ కార్యకర్తలకు బహిరంగంగా ఆదేశాలు జారీ చేస్తుంటే ఎన్నికల సంఘం, కలెక్టర్లు నోరు మెదిపరా? ఒక్కరికైనా నోటీసు ఇచ్చి ఒక్కరి పైన అయినా కేసు నమోదు చేసారా? జిల్లా ఎన్నికల అధికారులుగా పని చేస్తున్న కలెక్టర్లు దొంగ ఓట్ల అరాచకాన్ని పట్టించుకోరా? అధికారపార్టీ దొంగ ఓట్ల అరాచకానికి పాల్పడుతుంటే కలెక్టర్లు చొద్యం చూడటం ఏమిటి? రాష్ట్రంలో ఎన్నికలు సక్రమంగా జరుగుతాయని భరోసా ఇవ్వగలరా? ఐఏఎస్‌లు అధికారపార్టీకి సహకరిస్తున్నారు. ఐఏఎస్ అధికారులు అధికార పార్టీ నాయకుల ఆదేశాలను గుడ్డిగా ఆచరిస్తూ ప్రజాస్వామ్యాన్ని పాతరేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, చట్టాల్ని, వ్యవస్థలను పరిరక్షించాల్సిన అధికారులే ఇలా వ్యవహరిస్తుంటే ఇక ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఎందుకు? నీతివంతమైన పాలనకు బాటలు వెయ్యాల్సిన ఎన్నికల వ్యవస్తే నేడు భ్రష్టుపట్టి పోయింది. దొంగ ఓట్ల అరాచకం చూస్తుంటే ఈసీ నైతిక విలువలను ప్రశ్నార్ధకం చేస్తుంది. ప్రజాస్వామ్యా నికి ప్రాణధారమైన ఎన్నికలను నిర్వహించే సమున్నత స్వతంత్ర వ్యవస్థ రాజీ పడరాదన్న సుప్రీంకోర్టు స్పూర్తిని పట్టించుకోవడం లేదు. దేశ అత్యున్నత న్యాయస్థానం చూపుతున్న చొరవ అరణ్య రోదనగా మిగిలిపోయింది.

ఎన్నికల సంఘానికి భారత రాజ్యాంగం విశేషమైన అధికారాలు కల్పించింది. ప్రజాస్వామ్యానికి ఊపిరి వంటి ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగాలంటే ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. అలా చేసి చూపిన ఒకే ఒక్కడు టీఎన్ శేషన్ అని చెప్పాలి. ఆయన ఎన్నికల ప్రక్రియలో అనేక సంస్కరణలు అములు చేశారు. అప్పటి వరకు ఉన్న వ్యవస్థలనే వాడుకుంటూ, అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించారు. మాజీ ఎన్నికల సంఘం కమీషన్ టి.ఎన్ శేషన్ వ్యవహరించిన విధానాన్ని చూసి ఇప్పుడు వున్నవారు సిగ్గు తెచ్చుకొని పని చేయాలి. ప్రజాస్వామ్యాన్ని ఓడించి అయినా సరే తాను గెలిచి తీరాలనుకునే ఒకటో నెంబర్ దొంగ జగన్‌రెడ్డి కుట్రలు నెగ్గితే ప్రజాకాంక్షలు ఏమి కావాలి? 324వ రాజ్యాంగ అధికరణ ప్రకారం పార్లమెంటు, శాసనసభ ఎన్నికల కోసం ఓటర్ల జాబితాను పవిత్రంగా, నిష్టగా తయారు చేయాల్సిన భాధ్యత ఎన్నికల సంఘానిదే. కానీ ఆంధ్రప్రదేశ్ ఓటర్ల జాబితాలో అక్కమాలు, తప్పుల తడకలు, దొంగ ఓట్లు చేర్పించడం పరాకాష్టకు చేరింది. విధి నిర్వహణలో అన్ని స్వతంత్ర అధికారాలు వున్నప్పటికి ఎలెక్షన్ కమిషన్ కఠినంగా వ్యవహరించకపోవడం ఏమిటి? వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు తమ అడుగులకు మడుగులోత్తే అధికారులను ఉపయోగించుకొని అధికారపార్టీ తయారు చేసిన ఏపీ ఓటర్ల జాబితాలో పాపాల పర్వాలేన్నో బయట పడుతున్నాయి. వాటి వెనుక ఉన్న పాపాల భైరవులను బొనెక్కించలేనప్పుడు కమీషన్ ఆ పదవిలో కొనసాగడం అవసరమా? దొంగ ఓట్లతో జరగబోయే జనస్వామ్య విద్వంసానికి ఎవరు బాధ్యత వహించాలి? రానున్న ఎన్నికల్లో ప్రజా తీర్పు తనకు అనుకూలంగా మార్చేసేందుకు కంకణం కట్టుకున్నట్లు కనపడుతున్న జగన్‌రెడ్డి దొంగ ఓట్ల అరాచకాన్ని నిలువరించడానికి కేంద్ర ఎన్నికల సంఘం కఠినంగా వ్యహరించి దొంగఓట్లను తొలగించడానికి తీసుకొన్న చర్యలు ఏమిటీ? రాష్ట్రంలో లక్షల సంఖ్యంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తూ వైసిపి సానుభూతి పరుల ఓట్లను నమోదు చేయిస్తున్న కుట్రలు విచ్చల విడిగా సాగుతున్నాయి. అధికార పార్టీ వైసీపీ అడ్డదారిలో గెలుపొందాలనే ఉద్దేశంతో ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు అధికంగా చేర్పి స్తూ, ప్రతిపక్షాల ఓట్లను తొలగించే కుతంత్రాలు నిర్లజ్జగా సాగిస్తుంది. జనాభిప్రాయంతో సంభందం లేకుండా ఎన్నికల్లో గెలిచి గద్దెనెక్కవచ్చు తర్వాత జన ఖజానా భోంచెయ్యవచ్చని జగన్‌కుట్ర. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయించి తెలుగుదేశం అభిమానులు, ప్రజల దృష్టి మళ్లించి అధికారులను అడ్డుపెట్టుకొని తెలుగుదేశం పార్టీ అభిమానుల ఓట్లు తొలగించేశారు.

వైసీపీ ఎన్నికల వ్యూహకర్తగా పనిచేస్తున్న ఐ ప్యాక్ సంస్థకు వలంటీర్ల ద్వారా ప్రజల మొత్తం సమాచారం ఇచ్చి ఆ సంస్థ సూచనల మేరకు దొంగ ఓట్లు చేర్చడం, ప్రతిపక్ష ఓట్ల తొలగించడం చేస్తున్నారు. దీనికి అడ్డుకట్ట వేసేలా ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకొలేదు. ప్రజల సమస్త సమాచారాన్ని వలంటీర్ల ద్వారా రాం ఇన్ఫో సేకరించింది. ఈ సమాచారం ద్వారా ఎవరు ఏ పార్టీ అభిమానులో నిర్ధారించడం, దాని ప్రకారం ఎక్కడ దొంగ ఓట్లు చేర్పించాలో, ఎక్కడ ప్రతిపక్షాలవారి ఓట్లు తొలగించాలో ఐ ప్యాక్ నిర్ణయిస్తోంది. జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వలంటీర్ల వ్యవస్థపై పర్యవేక్షణ బాధ్యత మూడు సంస్థలకు అప్పగించారు. అందులో రాం ఇన్ఫో కంపెనీ ప్రధానమైంది. ఐప్యాక్ ఉద్యోగులను అందులో నియమించి వారి ద్వారా పని చేయించుకుంటున్నారు. వలంటీర్ల పర్యవేక్షణ పేరుతో రాం ఇన్ఫోకు ఏటా రూ.68 కోట్లు ప్రభుత్వ ధనాన్ని చెల్లిస్తున్నట్లు సమాచారం. ఈ కంపెనీ ఉద్యోగుల జాబితాలో ఉన్న ఐ ప్యాక్ ఉద్యోగులకు ప్రభుత్వ ధనంతోనే జీతాల చెల్లింపు జరుగుతోంది. వలంటీర్ల సాయంతో వేల సంఖ్యలో దొంగ ఓట్లను వైసీపీ నేతలు చేర్పించినట్లు సమాచారం. ఐ ప్యాక్ సంస్థ అండతో జగన్ ప్రభుత్వం పెద్ద ఎత్తున దొంగ ఓట్ల నమోదు చేయిస్తుంది. దీనిని అడ్డుకోవాల్సిన ఎన్నికల కమిషన్ కళ్ళకు గంతలు కట్టుకుంది. సచివాలయ సిబ్బందిని, వలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని ఎన్నికల సంఘం ఆదేశాలను ప్రభుత్వం పట్టించుకోకపోయినా ఎన్నికల కమీషన్ చేష్టలుడిగి చూస్తుంది.

ఓటర్ల జాబితాలో ఎన్నెన్నో అక్రమాలు. ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకొన్న వారి పేర్లు మాత్రం జాబితాలో వుండవు. స్థానికంగా వుండని, శాశ్వతంగా వలస వెళ్ళిన వారి పేర్లు మాత్రం జాబితాలో వుంటాయి. వైసీపీ నాయకుల ఇళ్ల చిరునామాలతో పదుల సంఖ్యలో ఓట్లు నమోదు అయి ఉన్నా వాటిని తొలగించే సాహసం ఏ అధికారి చేయరు. పొరుగు రాష్ట్రం ఒడిషా వారికి సైతం ఇక్కడి జాబితాలో పేరు వుండటం విశేషం. అసలు వారెవరో ఎవరికి తెలియకపోయినా వారి పేర్లు జాబితాలో ఎక్కించారు. ఒకే ఇంట్లో పది నుంచి పదిహేను దొంగ ఓట్లు ఉన్నట్లు సమాచారం. 2024 ఎన్నికల ముసాయిదా జాబితా తప్పులతడకగా రూపొందించడం ఎన్నికల సంఘం వైపల్యానికి నిదర్శనం. దాదాపు 10 నుంచి 15 ఏళ్ల మధ్య చనిపోయిన వారి పేర్లు కూడా ఓటర్ల మసాయిదా జాబితాలో వుండటంపై ప్రతిపక్ష పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. తాజా ముసాయిదా జాబితా ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 4,02,21,450 మంది ఓటర్లు ఉన్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్‌కుమార్ మీనా ఇటీవల ప్రకటించారు. వివిధ రాజకీయ పక్షాల అభ్యంతరాల మేరకు ఇప్పటివరకు 10లక్షల బోగస్ ఓటర్లను తొలగించినట్లు మీనా మీడియాకు వెల్లడించారు. బోగస్ ఓటర్ల ఏరివేత ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, డిసెంబర్ 9 వరకు ఎవరైనా తమ అభ్యంతరాల్ని తెలియ జేయవచ్చని ఎన్నికల అధికారి ప్రకటించడంతో ఆ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఫిర్యాదులు వరద వెల్లువెత్తింది. రాష్ట్ర ఎన్నికల సంఘం అధ్వర్యంలో ఈ మధ్య రాష్ట్ర వ్యాప్తంగా బూత్ లెవెల్ అధికారులు బీఎల్‌ఓలు నియోజకవర్గాల్లో ముసాయిదా జాబితాను విడుదల చేశారు. అందులో చనిపోయిన వారి పేర్లు, బయట ప్రాంతాలకు వెళ్లి స్థిరపడిన వారి పేర్లు ఉండటంతో పాటు అర్హుల ఓట్లు గల్లంతవడం, ఒక వ్యక్తికి రెండేసి చోట్ల ఓట్లు ఉండటం వంటి తప్పులు బయట పడ్డాయి. లేని ఓట్లను చేర్చేందుకు ఫామ్-6, చనిపోయిన వారి పేర్లను తొలగింపుకు ఫామ్-7, ఓట్ల చిరునామా మార్పుల కోసం ఫామ్-8 ఆధారంగా ఆయా జాబితాలను సరిచేయాల్సి ఉంది. అవన్నీ చేయకుండా, రాజకీయ పార్టీలు, ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల్ని పరిశీలించకుండా హడావుడిగా బీఎల్‌ఓలు జాబితాను ప్రదర్శించిన తీరు అభ్యంతరకరంగా మారింది. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఈ తరహా సంఘటనలు అనేకం వెలుగులోకి వచ్చాయి. ఇక్కడే చెట్లకు కూడా ఓటు హక్కు కల్పించిన ఘనత వైసీపీ నాయకులదే. చట్ట బద్ధమైన ప్రక్రియకు సమాధి కడుతూ రాష్ట్రంలో ఓటర్ల జాబితాలో వాలంటీర్లే మార్పులు, చేర్పులు చేస్తున్నారు. వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా వుండాలన్న ఎన్నికల సంఘం ఆదేశాలు మట్టి కొట్టుకుపోయ్యాయి. జగన్ రెడ్డి ఏడాదికి రూ.1500 కోట్లు ప్రజాధనాన్ని వెచ్చించి గౌరవవేతనాలు ఇస్తూ వలంటీర్లను పోషిస్తుంది ఇటువంటి దొంగ పనులు చేయించుకోవడానికే తప్ప ప్రజలకు సేవ చెయ్యడానికి మాత్రం కాదు. సంభందిత వ్యక్తి వాదనలు వినకుండా ఎవరి ఓటును తొలగించరాదని కేరళ హైకోర్టు గతంలో తీర్పు ఇచ్చింది. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే బోగస్ ఓట్లను చేర్పించే వారిని ఉక్కుపాదంతో అణచివేయాలని గతంలో న్యాయస్థానం ఆదేశించింది. ముందస్తు నోటీసులు పంపించి వాటికి ఆయా వ్యక్తులు ఇచ్చే సమాదానాలను పరిశీలించిన తరువాతనే ఓట్ల తొలగింపుపై యంత్రాంగం నిర్ణయం తీసుకోవాలి. కానీ జగన్ వానరసేన వాలంటీర్లు మాత్రం తెలుగుదేశం సానుభూతి పరుల ఓట్లను అడ్డంగా తొలగించి వేస్తున్నారు. తాజాగా వెలువడిన ముసాయిదాలో బయట బాగోతాలు కొన్ని మాత్రమే, బయటకు రాని దొంగ ఓట్ల బాగోతాలు కోకొల్లలు వున్నట్లు సమాచారం.

రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యతను ఎన్నికల సంఘం సమర్ధవంతంగా నిర్వహించాల్సి ఉంది. ఓటర్ల ముసాయిదా జాబితాను బీఎల్‌ఓలు ప్రదర్శించి ఆయా కేంద్రాల్లో వారు అందుబాటులో లేకుండా తప్పుకున్నట్లు సమాచారం. దీంతో ఓటర్ల అభ్యంతరాలను ఆలకించే వారు లేకపోవడంతో వారంతా ఆవేదన చెందారు. ఒక వ్యక్తికి రెండు ఓట్లు ఉన్నప్పటికీ తొలగించకుండా ఉంచినట్లు సమాచారం. ఓటర్ల డోర్ నంబర్లు తప్పుల తడకగా ఉన్నాయి. మొత్తం ఓటర్ల జాబితా చూస్తే గందరగోళంగా మారినట్లు స్థానిక నేతల పేర్కొంటున్నారు. 10 నుంచి 15 సంవత్సరాలకుపైగా చనిపోయిన వారి పేర్లు జాబితాలో ఉండటం దారుణం. బీఎల్‌ఓలు డోర్ నంబర్లతో సంబంధం లేకుండా ఇష్టానుసారంగా జాబితాను రూపొందించడంతోనే ఈ దుస్థితి నెలకొంది. చాలా ప్రాంతాల్లో ఓటర్లకు స్థానికంగా దగ్గర్లోని పోలింగ్ కేంద్రం కాకుండా దూర ప్రాంతంలోని పోలింగ్ కేంద్రానికి మార్చారు.దీనివల్ల ఎన్నికల సమయంలో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వెళ్లకుండా చెయ్యడానికి, చాలా మంది ఓటు వేసేందుకు దూరమయ్యే పరిస్థితి తెచ్చారు. దీని తెర వెనుక అధికార పార్టీ వైసీపీ నేతలు ఉన్నారని స్పష్టంగా అర్ధం అవుతుంది. ఈ తప్పుల తడక ఓటర్ల జాబితాను తక్షణమే సరిదిద్దాల్సిన భాధ్యత ఎన్నికల సంఘంపై వుంది. కావునా ఇప్పటికైనా రాష్ట్ర ఎన్నికల సంఘం స్పందించి ఓటర్ల ముసాయిదా జాబితాలోని తప్పులను సవరించి, సరైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. ఎన్నికల సంఘానికి వెన్నుముక లేకపోతే, అధికార పక్షం ముందు సాగిల పడితే ప్రజాస్వామ్యానికి ఇక అర్ధమేముంటుంది? ఎన్నికల సంఘాన్ని తోలు బొమ్మని చేసి అధికార పక్షం వైసీపీ సాగిస్తున్న దొంగ ఓట్ల దందాకు అడ్డుకట్ట వేయాలిసిన భాధ్యత ఎన్నికల సంఘంపై వుంది.ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టు అయిన ఓటు పై వేటు వేస్తున్న వారిని ఉపేక్షించడం సమర్ధనీయం కాదు. దొంగ ఓట్లపై చర్యలు చేపట్టి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సంఘం వుందని నిరూపించుకోవాల్సి ఉంది.

# ఇసుక అక్రమ తవ్వకాలపై టీడీపీ నిరసన.. దేవినేని ఉమా అరెస్ట్



ఇబ్రహీంపట్నం, చైతన్యరథం: తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇసుక అక్రమాలపై టీడీపీ ధర్నాకు పిలుపునిచ్చింది. ఆందోళనలో భాగంగా ఇబ్రహీంపట్నంలో దేవినేని ఉమా నిరసన వ్యక్తం చేశారు. ఈ ఆందోళనలో భాగంగా ఇబ్రహీంపట్నంలో ఫెర్రీలో ఇసుక కుప్పలపై కూర్చుని దేవినేని ఉమా నిరసన తెలిపారు. ఈ నిరసనలో టీడీపీ కౌన్సిలర్లు, టీడీపీ నేతలు, కార్యకర్తలు భారీగా వచ్చి మద్దతు తెలిపారు. మైనింగ్ డైరెక్టర్ వెంకటరెడ్డికి వీడియో కాల్ చేసి దేవినేని ఉమా ఇసుకను చూపించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వైసీపీ దొంగలపై కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. కాగా.. ఆందోళనకు అనుమతి లేదని పోలీసులు టీడీపీ నేతలను వారించారు. నిరసనలో పాల్గొన్న దేవినేని ఉమాని, టీడీపీ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో పోలీసులకు, టీడీపీ నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.



ఇసుక దోపిడీని ఆపకుండా మమ్మల్ని అరెస్టు చేయడం ఏంటని పోలీసులపై ఉమా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుకను దోపిడీ చేస్తున్న వారిని అరెస్టు చేయమని అడిగితే ప్రశ్నిస్తున్న టీడీపీ నేతల నోరు నొక్కాలని చూస్తున్నారని దేవినేని ఉమా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే పోలీసులు వైసీపీ ప్రభుత్వానికి తొత్తులుగా మారి తమను అడ్డుకుంటున్నారని పోలీసుల తీరుపై మండిపడ్డారు. రాష్ట్రంలో యథేచ్ఛగా ఇసుక ఆక్రమ రవాణా అవుతున్న వైసీపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వం చర్యలు తీసుకునే వరకు ఆందోళనను విరమించచోమని దేవినేని ఉమామహేశ్వరరావు హెచ్చరించారు.

## ఐదేళ్లుగా కుప్పం ప్రజలు పడుతున్న కష్టం కనిపించదా..



**- ఎమ్మెల్సీ డా.కంచర్ల శ్రీకాంత్ విమర్శ**

**కుప్పం (చైతన్యరథం):** కుప్పం ప్రాంతానికి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏమి చేశారంటూ విమర్శించే వైసీపీ నాయకులకు ఐదేళ్లుగా కుప్పం ప్రజలు పడుతున్న అవస్థలు కనిపించడం లేదా ఎమ్మెల్సీ డా.కంచర్ల శ్రీకాంత్ విమర్శించారు. ప్రజల సౌకర్యార్థం శాంతిపురం మండలం నుండి కేజీఎఫ్ కు కనుమలదొడ్డి మీదుగా డబుల్ రోడ్డు వేస్తే.. నెలల తరబడి రోడ్డుపై పడిన గుంతలు పూడ్చలేని వైసీపీ ప్రభుత్వం అంటూ విమర్శించారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ను విమర్శిస్తున్న వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ భరత్ కు శాంతిపురం మండలం కనుమల దొడ్డి రోడ్డుపై ఏర్పడిన భారీ గుంత, ఈ గుంట కారణంగా ప్రజలు పడుతున్న అవస్థలు కనిపించకపోవడం విడ్డూర మన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి డబల్ రోడ్డును మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు వేయిస్తే, వైసిపి నాయకులు అక్రమ గ్రానైట్ తరలించి రోడ్డు దుస్థితికి చేరుకునేలా చేశారన్నారు. ఈ గుంట కారణంగా ద్విచక్ర వాహనాలు ప్రమాదాలు గురైన సంఘటనలు ఉన్నా యని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ గుంత కారణంగా ఎవరికైనా ఏదైనా ప్రమాదం జరిగితే అందుకు పూర్తిగా వైసీపీ ప్రభుత్వాన్నిదేనని అన్నారు.

## కురుబ నాగార్జునను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి



**- టీడీపీ కురుబ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, జిల్లా కురుబ సంగం డిమాండ్**

**అనంతపురం (చైతన్య రథం):** అనంతపురం జిల్లా సింగనమల తాలూకా యల్లనూరు మండలం లోని మేడికుర్తిలో హత్య గావించబడ్డ కురుబ నాగార్జున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి, మండల పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సీఐతో హంతకులను చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని టీడీపీ కురుబ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, జిల్లా కురుబ సంగం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కురుబ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గంగులకుంట రమణ, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి గంజి నాగరాజు, జిల్లా కురుబ సంగం అధ్యక్షులు తుప్పటి ఈశ్వర య్య, చిత్రా సినయ్య, రాష్ట్ర యువత అధ్యక్షులు బిల్లే మంజు, టీడీపీ రాష్ట్ర కురుబ డైరెక్టర్‌లు కురుబ నారాయణ స్వామి, నీళ్లపాలు రాజగోపాల్, రాగే మురళి, లోలూరు నారాయణ స్వామి, రిటైర్డ్ ఎంఈఓ మాధవ, లాయర్ గోపాల్, గొడ్డుమర్రిశివ, స్థానిక కురుబ సంగం నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబుపై పగతో రగిలిపోతున్న జగన్ రెడ్డి

**- బెయిల్ రద్దు చేయాలని సుప్రీంకోర్టుకు వెళ్లడం అర్థరహితం**
**- మండిపడ్డ ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్**



**జగ్గయ్యపేట (చైతన్యరథం):** 99 శాతం హామీలు అమలు చేశాం... అద్భుతమైన పరిపాలన అందజేస్తున్నామని చెబుతున్న జగన్మోహన్‌రెడ్డి... ప్రజా క్షేత్రంలోకి నేరుగా ఎందుకు రాలేకపోతున్నారు? లక్షల కోట్ల కుంభకోణాలతో ప్రజాధనాన్ని దోచుకోకపోతే స్వేచ్ఛగా ఎందుకు ప్రజల్లోకి రాలేకపోతున్నారని మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ ప్రశ్నించారు. బుధవారం జగ్గయ్యపేటలో తన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... చంద్రబాబు, లోకేష్‌లు చేపట్టిన బహిరంగ సభలకు ప్రజల నుంచి వస్తున్న విశేషమైన స్పందన చూసి ప్రభుత్వంలో భయం పుట్టిందని... కాబట్టే చంద్రబాబు, లోకేష్‌ల పర్యటనలను అడ్డుకుంటున్నారని అన్నారు. చంద్రబాబుకు బెయిల్ రావడం తదుపరి హైకోర్టును తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో కేసు వేయడం చూస్తుంటే చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ రెడ్డి ఎంతటి పగతో రగిలిపోతున్నాడో అర్థం చేసుకోవచ్చునన్నారు. చంద్రబాబును ప్రజాక్షేత్రంలోకి వెళ్లకుండా అడ్డుకునేందుకు కేసులు వేయడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు, లోకేష్ లు ప్రజల మధ్య ఉంటే తన అవినీతి ఆటలు సాగవని గుర్తించిన జగన్ రెడ్డి లేనిపోని కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలన ప్రజలకు లబ్ధి చేకూర్చి ఉంటే ప్రతిపక్షాలపై కక్ష సాధింపులు ఎందు కోసం? అని ప్రశ్నించారు. చంద్రబాబు ఎటువంటి తప్పు చేయలేదు కాబట్టే సుప్రీం కోర్టు సైతం ఎటువంటి ఆంక్షలు పెట్టలేదని, స్కిల్ కేసు గురించి బయటకు మాట్లాడ వద్దని మాత్రమే చంద్రబాబుకు సూచించిందన్నారు. స్కిల్ కేసులో అసలు అవినీతి జరగలేదని త్వరలోనే క్వాష్ పిటిషన్ పై సైతం అనుకూలమైన తీర్పు వస్తుందన్నారు.

## టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టగానే ప్రజలపై ఎటువంటి భారం లేకుండా సంక్షేమ పాలన అందిస్తాం

**- టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**



**జగ్గయ్యపేట (చైతన్యరథం) :** టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టగానే ప్రజలపై ఎటువంటి భారం లేకుండా సంక్షేమ పాలన అందిస్తామని టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పేర్కొన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు జగ్గయ్యపేట పట్టణంలో 64,66 బూత్ లలో మహాలక్ష్మి అమ్మవారి వెండి దేవాల యం వీధిలో బాబు షూరిటీ - భవిష్య త్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియో జకవర్గ టీడీపీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని కరపత్రాలను పంపిణీ చేసి జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిం చారు. ఈ సందర్భం గా తాతయ్య మాట్లాడుతూ.. నిత్యావసర సరుకుల ధరలు, గ్యాస్, ఇంటి పన్ను, చెత్త పన్ను అంటూ ప్రభుత్వం సామాన్యుడిపై పెను భారం మోపిందని మండిపడ్డారు. పెరిగిన ఖర్చులతో ప్రజలు బతకడం కష్టంగా మారిందన్నారు. టీడీపీ ప్రభు త్వం వచ్చిన తరువాత ప్రజలపై ఎటువంటి భారం లేకుండా సంక్షేమ పాలన అందిస్తామ న్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందిస్తామని, జగన్ 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచేశాడని... బిల్లు పట్టుకుంటే షాక్ కొడుతుందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పన్నుల భారం తగ్గించడం జరుగుతుందన్నారు. రాక్షస పాలన సాగిస్తున్న వైసీపీని ప్రజలు శాశ్వతంగా నమ్మ బోరని, వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైం దని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ పతనం కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ,పున్న ఉపేంద్ర, గెల్లా వైకుంఠేశ్వరరావు, మారేపల్లి శౌరి,కేళి నాగేశ్వర రావు, కర్నాటి రమేష్, చిట్టిప్రోలు నవీన్, దేవుల పల్లి పల్లి రామస్వామి, పొట్లబత్తిన గంగాధర్, ఏనుగుల సాయి, దేవరశెట్టి మహేష్, గోశిక శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించిన చరిత రెడ్డి

**పాణ్యం (చైతన్యరథం):** బాబు షూరిటీ– భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం లో భాగంగా పాణ్యం నియోజకవర్గం పాణ్యం టౌన్ ఎస్సీ కాలనీ, తెలుగు పేట కాలనిలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే, పాణ్యం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరు చరిత రెడ్డి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచి రచ్చబండ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జయరామి రెడ్డి,మాజీ జెడ్పీటీసీ నారాయ ణమ్మ, మండల నాయకులు రమణ మూర్తి,లాయర్ బాబు,ఎంపీటిసి రంగ రమేష్,,ఖాదర్ బాషా,కుమార్ రెడ్డి,ఇర్ఫాన్, సురేంద్ర, ఇప్పు సుధాకర్, బీటెక్ పుల్లా రెడ్డి, జనసేన పార్టీ మండల నాయకులు జగదీష్,సురేష్,సబ్బం కృష్ణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దానం,నేర్వడ అమరసింహా రెడ్డి,కొండజూటూరు కేశవ్, బలపనూరు శివ శంకర్ రెడ్డి,కొత్తూరు సుబ్బారెడ్డి, మద్దూరు మనోహర్ రెడ్డి, వడుగండ్ల మోహన్, భువనపాడు సునీల్, మరియు టీడీపీ అభిమానులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దళితుల ఆత్మీయ సమ్మేళన సభను జయప్రదం చేయండి

**- రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి జింకల జగన్నాద్**



**గుంతకల్లు (చైతన్యరథం):** నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ సూచనల మేరకు రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి జింకల జగన్నాద్ ఆధ్వర్యంలో జితేంద్ర గౌడ్ క్యాంపు కార్యాలయం నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జింకల జగన్నాద్ మాట్లాడుతూ.. డిసెంబర్ 6వ తారీకున రాయదుర్గం పట్టణం నందు రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు ఆధ్వర్యంలో దళితుల సమ్మేళనం సభ నిర్వహించడం జరుగుతుందని, ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క దళిత సోదరుడు తప్పకుండా ఈ సభకు హాజరు కావాలని జింకల జగన్నాద్ పిలుపునిచ్చారు.. ఈ సభ ముఖ్య ఉద్దేశ్యం 'దళితుల పంతం వైసీపీ అంతం' అని.. జగన్ మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చినప్పటినుండి దళితుల పైన అనేక రకాలుగా జరిగిన దాడులకు నిరసనగా ఈ దళితుల ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో జింకల జగన్నాద్, దశరథ రామ్, చికెన్ జగన్, ఓ. చంద్రయ్య, మహాదేవ్, మల్లేష్, రవి, నెలగొండ సుంకన్న, సుంకన్న, పులగుట్ట పల్లి వన్నూరప్ప, గుండాల అంజనప్ప, కసాపురం రామాంజనేయులు, మణి, కొంగనపల్లి సురేంద్ర, నల్లదాసపల్లి మునెయ్య, భగవంతప్ప, శ్రీరాములు, కుళ్లాయప్ప, దంచెర్ల సురేంద్ర, రవి కుమార్, విజయ్ కుమార్, శ్రీరాములు, మాధవి, శేఖర్, చింతలంపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

### ఉరవకొండ ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద

## ధర్నా చేపట్టిన టీడీపీ నాయకులు, పట్టణ ప్రజలు



**ఉరవకొండ (చైతన్యరథం) :** ఉరవకొండ పట్టణము, ఏడు గ్రామాలకు నీటి సరఫరా చేసే ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణ ప్రజలు ముట్టడించి ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐసిడిసి స్టేట్ మాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం మాట్లాడుతూ.. ఉరవకొండ పట్టణంతో పాటు 7 గ్రామాలకు నీరు సరఫరా చేసే నింబగల్లు ఎస్ ఎస్ ట్యాంక్ పూర్తిస్థాయి నింపడంలో ఆర్డబ్ల్యు అధికారులు చాలా నిర్లక్ష్యం వహించారని, హెచ్ఎల్‌సి కెనాల్ లో నీటి సరఫరా ఆగిపోతుందని, రెండు నెలల క్రితం ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ నింబగల్లు ఎస్ఎస్ ట్యాంక్‌ను సందర్శించి పూర్తి స్థాయిలో నీటిని నింపాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని, డీఈతో చర్చించి తగు చర్యలు తీసుకోవాల్సిందని సూచించారు. కానీ వారు నిర్లక్ష్య ధోరణితో ఎస్ ఎస్ ట్యాంకులు పూర్తిస్థాయిలో నింప లేకపోయారనీ హెచ్ఎల్‌సి కెనాల్‌లో నీరు ఆగిపోతుందని తెలిసిన హెచ్ఎల్‌సికు అడ్డుకట్టు క్రాస్ బండ్ వేయలేదని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఇంత నిర్లక్ష్య వైఖరితో ఉన్నారని ఉరవకొండ పట్టణ ప్రజలకు మరియు ఏడు గ్రామాల్లో ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసి స్టేట్ మాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం, ఉరవకొండ టిడిపి మండల అధ్యక్షులు విజయభాస్కర్, ఉరవకొండ పట్టణ అధ్యక్షులు సినిమా రామాంజనేయులు, చిన్న ముష్టూరు రాంబాబు, మైనార్టీ నాయకులు రహమతుల్లా, వార్డు మెంబర్ మీనుగా రామాంజనేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వరప్రసాద్,టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ప్యారం భరత్, నూర్ ,పెద్దముష్టూరు రామకృష్ణ, ఇతర టీడీపీ నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఓటు హక్కు బలమైన ఆయుధం

**- మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య**

**ఎన్టీఆర్ జిల్లా/నందిగామ (చైతన్యరథం) :** సమాజంలో ఓటు హక్కు ఒక బలమైన ఆయుధమని మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయం ఆసన్నమౌతున్న తరుణంలో ఎన్నికల సంగ్రామానికి ప్రతిఒక్కరూ సంసిద్ధంగా ఉండాలన్నారు. బుధవారం క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, పోలింగ్ బూత్ కన్వీనర్లు, సమన్వయ కమిటీ సభ్యులు, టీడీపీ మండల ముఖ్యనేతలతో సౌమ్య ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకుని టీడీపీ సానుభూతిపరుల ఓట్లను తొలగించడమే కాకుండా... ఓటర్ జాబితాను తప్పుడు తడకలుగా సృష్టిస్తోందన్నారు. ప్రభుత్వం నియమించిన వాలంటీర్లు గ్రామాలలో/వార్డులలో దొంగ ఓట్లు సృష్టించే కార్యక్రమంలో ఉన్నారని... ఓటర్ నమోదు కార్యక్రమంలో ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓట్ల పరిశీలన వాటి అభ్యర్థనలపై ప్రతి ఒక్క బూత్ కన్వీనర్ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డోర్ నెంబర్, మార్పులు - చేర్పులు తొలగింపులపై డిసెంబర్ 2,3



తేదిల్లో పోలింగ్ బూత్ అధికారులు పోలింగ్ బూత్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారని క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు పోలింగ్ బూత్ కన్వీనర్లు సమన్వయంతో చురుకుగా పనిచేయాలన్నారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ప్రతి ఇంటికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిత!

**- వైసీపీ దుర్మార్గ పాలనకు బుద్ధి చెప్పాలి**
**- టీడీపీ నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు**



**మైలవరం (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వ దుర్మార్గ పాలనకు ప్రజలంతా తగిన బుద్ధి చెప్పాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు కోరారు. బుధవారం కొండపల్లి మున్సిపాలిటీ 9వ క్లస్టర్ 43 యూనిట్ 218 పోలింగ్ బూత్ పరిధి ఫెర్రీలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు మాట్లాడుతూ... రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అరాచక, అసమర్ధ పాలన అంతమే లక్ష్యంగా టీడీపీ-జనసేన పనిచేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే వైసీపీ ప్రభుత్వం తప్పుడు కేసులను బనాయిస్తుందన్నారు. చంద్రబాబు అధికారంలో ఉంటేనే ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ లభిస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలంతా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. అందువల్ల రానున్న ఎన్నికల్లో చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు అందరూ కృషి చేయాలన్నారు.

## నియోజకవర్గానికి నీళ్లు వదిలి రైతుల కన్నీళ్లు తుడవండి



**- ఇ.ఇ ని కలిసి వినతిపత్రం అందజేసిన టీడీపీ, జనసేన నాయకులు**

**నెల్లూరు (చైతన్యరథం) :** నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి నీళ్లు వదిలి రైతుల కన్నీళ్లు తుడవాలని, నీళ్లు వదలకుంటే మరో పోరాటం తప్పదని, నెల్లూరు రూరల్ నియోజకవర్గ రైతులతో కలసి ఇరిగేషన్ కార్యాలయంలో ఇ.ఇ.ని కలసి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జనసేన పార్టీ నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, సీపీఎం నాయకులు జనార్ధన్,అంజయ్య వినతిపత్రం అందజేశారు. గతంలో సాగునీటి సలహామండలి సమావేశంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ రైతుల సమస్యలను ప్రస్తావించి, నీళ్లు వదిలి రైతులను ఆదుకోవాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి విజ్ఞప్తి చేసారు. దాదాపు 10 వేల ఎకరాలలో రైతులు నార్లు పోసుకున్నారని, 2 టీఎంసీల నీళ్లు తప్పకుండా రైతులకు ఇవ్వాల్సిందేనని, లేకుంటే పోరాటం తప్పదని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి నీళ్లు ఆపి, వేరొక ప్రాంతంలో నీళ్లు ఇవ్వడం చాలాబాధాకరమని అన్నారు. అధికారుల్లారా ఏ.సి. రూముల్లో కూర్చోవడంకాదు, పొలాల్లోకి వెళ్లి రైతులు పడుతున్న బాధలు చూడండని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రూరల్ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, రైతులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల పంతం -వైసీపీ అంతం

**- దళిత శంఖారావం విజయవంతం చేయాలి**
**- కృష్ణాజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ**

**విజయవాడ (చైతన్యరథం) :** వైసీపీ ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న అరాచకాలను, ధమన కాండను నిరసిస్తూ నేడు విజయవాడ బెంజ్ సర్కిల్ లోని లారీ ఓనర్స్ అసోసియేషన్ కన్వెన్షన్‌లో అఖిలపక్ష దళిత సంఘాల దళిత శంఖారావంను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంటరీ కార్యాలయం నందు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... దళితులకు మేనమామ అంటూ గద్దెమెక్కిన జగన్మోహన్‌రెడ్డి తన పరిపాలనలో దళితులపై జరుగుతున్న దమన కాండను చూడలేకపోతున్నాడా? అని అలాగే పేరుకే పదవులు తప్ప ఎటువంటి అధికారాలు లేని వారిగా వైసిపి ప్రభుత్వంలో దళిత మంత్రులు ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న అన్యాయాలపై నోరు



మెదపకుండా సొంత రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడటం దారుణమన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటి నుంచి దళితులపై మరణ హోమం సృష్టిస్తున్నారనేందుకు సొంత పార్టీ ఎమ్మెల్సీ అనంత బాబు ఉదంతమే నిదర్శనమన్నారు. రాష్ట్రంలోని దళితులంత ఏకమై జగన్మోహన్ రెడ్డిని గద్దె దించి దళితుల పంతం -వైసీపీ అంతం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్సీ అధికార ప్రతినిధి కలపాల కిషోర్, చీలి సుమన్,టౌన్ మహిళా ప్రెసిడెంట్ నలిగిలి వసంత కుమారి, చిట్టురు యువరాజు, జుజ్జువరపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దొంగ ఓట్ల నమోదుపై చర్యలు తీసుకోవాలి



**- జిల్లా కలెక్టర్ కు వినతిప్రతం అందజేసిన గన్ని వీరాంజనేయులు**

**ఏలూరు (చైతన్యరథం):** ఏలూరు జిల్లా పరిధిలో ఫారం 7 ద్వారా తెలుగుదేశం సానుబూతిపరుల ఓట్లు తొలగింపుకు ప్రయత్నం చేస్తున్నారని, 27.11.2023 న విడుదల చేసిన డ్రాఫ్ట్ ఓటరు లిస్ట్‌లో అనేకమంది రెండు లేదా మూడు నియోజకవర్గాలలో ఓట్లు ఉన్నాయని, శాశ్వతంతా వలస వెళ్ళినవారు, చనిపోయినవారు, ఓటరు ఆచూకీ దొరకనివారు అనేకమంది ఇంకనూ ఓటర్ల జాబితాలో కొనసాగుతున్నారని ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులుగారు అన్నారు. జిల్లా వ్యాప్తంగా 14325 మంది చని పోయిన వారు, 4618 మంది వేర్వేరు నియోజకవర్గ ఓటర్లుగా ఉన్నారు. 5536 మంది శాశ్వతంగా వలస వెళ్లారు. ఒకే ఇంటి నెంబరుపై పదిమందికి పైబడి 3319 మంది, 0 డోర్ నెంబరుతో 4678 మంది, డుప్లికేట్ ఓట్లు 10613 మంది, డూప్లికేట్ ఓటరు కార్డులు 24, నాట్ అవైలబుల్ ఓట్లు 14556 మంది ఇంకా ఓటర్ల జాబితాలో కొనసాగుతున్నారని జాయింట్ కలెక్టరుకి వినతిపత్రం అందజేశారు. వీటన్నింటిపై సరైన విచారణ జరిపించి అనర్హులను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నియోజకవర్గ తెదెపా భాద్యులు బడేటి రాధాకృష్ణ, పోలవరం నియోజకవర్గ తెదెపా భాద్యులు బొరగం శ్రీను, చింతలపూడి మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీకృష్ణ, చింతలపూడి సీనియర్ నాయకులు ముత్తారెడ్డి మరియు ఇతర తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భవిష్యత్‌పై బెంగతో వైసీపీ నాయకులు

**- మూడో రోజు యువగళం పాదయాత్ర ఏర్పాట్లు పర్యవేక్షించిన ప్రత్తిపాటి**

**ముమ్మిడివరం (చైతన్యరథం):** జగన్ అరాచక పాలన దెబ్బకు తమ రాజకీయ భవిష్యత్తే ప్రమాదంలో పడిందనే బెంగలో వైకాపా నాయకులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. పగ,ప్రతీకారాలతో పాలన పూర్తిగా గాలికి వదిలేసి జగన్ సాగిస్తున్న అక్రమ కేసులు, అరాచకాలు, అవినీతి, అవకతవకలకు ప్రజల దృష్టిలో తాము దోషిగా నిలబడాల్సి వస్తోందని ఎవరికి వారు వాపోతున్నారన్నారని ఆయన అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 3వ రోజు ఉత్సాహంగా సాగుతోన్న యువగళం పాదయాత్రలో లోకేష్‌తో కలసి ప్రత్తిపాటి పాల్గొన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర ఏర్పాట్లను ఆయన దగ్గర ఉండి పర్యవేక్షించారు. రూట్ మ్యాప్, ఏర్పాట్లపై సమన్వయ బాధ్యతల నిర్వహిస్తున్న నేపథ్యంలో ముమ్మిడివరం సెంటర్‌లో లోకేశ్‌బాబు బహిరంగ సభ ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించి స్థానిక నాయకులకు పలు సూచనలు



చేశారు. ఈ సందర్భంగ మాట్లాడిన ప్రత్తిపాటి జగన్ చేసిన ప్రతి తప్పుకి శిక్షను ఎదుర్కొనే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. ఆ విషయంలో తెలిసే వైకాపా నాయకులు కూడా వేరే పార్టీల్లో తమ భవిష్యత్ వెదుక్కునే పనిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. వారి ఎక్కడికి వెళ్లి దాక్కోవాలి అనుకున్నా... ప్రభుత్వం మారిన తర్వాత ఇంతకు ఇంతా మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఇంతకాలంగా తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకుల్ని వేధించినవారి, అక్రమకేసులు పెట్టిన వారిని, పెట్టించిన వారిని, ప్రజల సొమ్మును, ప్రకృతి వనరుల్ని దోచుకుతిన్న ఏ ఒక్కర్నీ వదిలి పెట్టే ప్రసక్తే ఉండదని హెచ్చరించారు.

## పార్థసారధి ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం

**పెనుకొండ (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర అధ్యక్షులు అచ్చెం నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జీ బి కే పార్థసారథి ఆధ్వర్యంలో పరిగి మండలం, ఆనందపల్యామ్ గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి భవిష్యత్తు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, మండల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు తెలుగుదేశం కుటుంబ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# ఐకమత్యంతో ఓటేద్దాం... టీడీపీని గెలిపిద్దాం !





- మైనారిటీ సోదరులకు మాజీ శాసనమండలి చైర్మన్ ఏమ్.ఏ షరీఫ్ పిలుపు
- ఉమ్మడి నెల్లూరు జిల్లా టీడీపీ ముస్లిం నాయకుల అవగాహన సదస్సు
- పెద్ద ఎత్తున హాజరైన ఉమ్మడి జిల్లా ముస్లిం నాయకులు

**నెల్లూరు (చైతన్యరథం):** మైనారిటీల అభ్యున్నతికి కోసం టీడీపీ 17 సంక్షేమ పథకాలు అమలు చేస్తే అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసిందని మాజీ శాసనమండలి చైర్మన్ మొహమ్మద్ అహ్మద్ షరీఫ్ మండిపడ్డారు. మైనారిటీల సంక్షేమం గురించి ప్రశ్నిస్తుంటే నవరత్నాల పేరు చెప్పి జగన్ రెడ్డి తప్పించుకుంటున్నారని అన్నారు. ముస్లిం సామాజికవర్గాన్ని మోసం చేస్తూ... మైనారిటీల సామాజికవర్గానికి రావాల్సిన నిధులు నవరత్నాలకు దారి మళ్లిస్తుంటే ఉప ముఖ్యమంత్రిగా ఉన్న అంజద్ బాష ఏం వెలగబెడుతున్నాడు? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ముస్లిం సామాజిక వర్గ ఓట్లు చీలిపోకుండా అందరం కలిసి ఐకమత్యంతో ఒకే పార్టీకి ఓటు వేయాలని, మైనారీటిల సంక్షేమం కోసం పాటుపడిన టీడీపీని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. ఐకమత్యంతో ఓటేద్దాం... టీడీపీని గెలిపిద్దాం అని పిలుపునిచ్చారు. బుధవారం నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్లా ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా ముస్లిం నాయకుల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్.ఏ షరీఫ్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి ప్రత్యేక దువా కార్యక్రమం చేపట్టారు. అనంతరం షరీఫ్ మాట్లాడుతూ... ముస్లిం సామాజికవర్గం ఓట్లతో గత ఎన్నికల్లో వైసీపీ 151 స్థానాలు గెలుచుకుందని, ఈసారి ఆ పరిస్థితులు లేకుండా చూడాలన్నారు. చంద్రబాబునాయుడుతో కలిసి మా తరం ముస్లిం నాయకులు ప్రజలకు ఎనలేని సేవ చేశామని, చంద్రబాబు తర్వాత లోకేష్ రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. 60 లక్షల మంది మైనారిటీ ప్రజానీకానికి దిక్సూచిగా నిలిచే శక్తి, చొరవ, పట్టుదల సమర్థత అజీజ్ కు ఉన్నాయని, రాబోయే రోజుల్లో నారా లోకేష్‌తో కలిసి మైనారిటీ ప్రజానీకానికి అజీజ్ కచ్చితంగా ఒక దిక్సూచిలా నిలబడతారని అన్నారు.

**ఏపీని చంద్రబాబు మాత్రమే కాపాడగలరు : అబ్దుల్ అజీజ్**

ముస్లింల స్థితిగతులు మారాలంటే ముందు మనం మరాలి... అభివృద్ధికి సహకరించాలి. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఏపీని ఒక్క చంద్రబాబు నాయుడు మాత్రమే కాపాడగలరని, మన బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మైనారిటీలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలన్నారు. ముస్లిం సమాజంలో చేతివృత్తుల పనులవారు చిరు వ్యాపారస్తులు అధికంగా ఉన్నారని, అండగా నిలబడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. బడుగు బలహీన వర్గాలకు సబ్సిడీతో వ్యాపారాలకు సహకరిస్తున్నట్టు మైనారిటీలకు కూడా 50% సబ్సిడీతో పరిశ్రమల ఏర్పాటుకు కోటి రూపాయలు రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టెలా చూస్తామన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకోండి ప్రజా సమస్యలను రాయండి సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. గత ఎన్నికల శైలి వేరు ఈ ఎన్నికల శైలి వేరు. ఈసారి ఎన్నికల్లో సానుభూతితో కాదు చైతన్యంతో పని చేయాలని సూచించారు.

**జగన్‌రెడ్డి గద్దె దిగడం ఖాయం : రాష్ట్ర మైనారిటీ అధ్యక్షుడు ముస్టాక్ అహ్మద్**

చంద్రబాబు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం... జగన్మోహన్ రెడ్డి గద్దె దిగడం ఖాయమని అన్నారు. చంద్రబాబును సీఎంను చేసుకునే బాధ్యత ముస్లిం సమాజంపై ఉందన్నారు. మైనారిటీ అభ్యున్నతికి చంద్రబాబు ఎంతో కృషి చేశారని, కానీ జగన్ మాత్రం మైనారిటీలను నిలువునా మోసం చేస్తున్నారని అన్నారు. మైనారిటీ కేటాయించిన నిధులను జగన్ ప్రభుత్వం పక్కదారి మళ్ళించిందని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని అత్యధిక స్థానాల్లో గెలిపించాలని ముస్టాక్ అహ్మద్ కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రఫీ, టిడిపి హెచ్ ఆర్ డి కమిటీ మెంబర్ ఎస్పీ సాహెబ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కరీముల్లా, జాఫర్ షరీఫ్, హయాద్ భాషా, నన్నే సాహెబ్, రఫీ, ఖాదర్ భాషా, సాబీర్ ఖాన్ పాల్గొన్నారు.

# ఓట్ల దొంగల విషయంలో అప్రమత్తంగా ఉండండి

- దొంగలే దొంగ అంటూ అధికారులను, ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు
- క్షేత్రస్థాయిలో ప్రతి ఓటును పరిశీలించండి
- మేనిఫెస్టోలో పథకాలు ప్రతి ఒక్కరికి తెలిసేలా ప్రచారం చేయండి
- చెన్నేకొత్తపల్లి మండల నాయకులతో మాజీ మంత్రి పరిటాల సునీత



**రాప్తాడు (చైతన్యరథం):** రాప్తాడు నియోజకవర్గంలో ఓట్ల దొంగల విషయంలో మనం అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి పరిటాల సునీత నాయకులు, కార్యకర్తలకు సూచించారు. చెన్నేకొత్తపల్లి మండల పరిధిలో ఉన్న బిఎల్ఎలు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిల సమావేశం నిర్వహించారు. రామగిరి మండలం శ్రీహరిపురం లో జరిగిన ఈ కార్యక్రమంలో ఓటర్ వెరిఫికేషన్, బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ చెన్నేకొత్తపల్లి మండలంలో వైసీపీ నాయకులే ఆ పార్టీకి వ్యతిరేకంగా మారారని ఇలాంటి సమయంలో అక్రమ దారుల్లో గెలిచేందుకు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మరోసారి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగించడమే కాకుండా అక్రమంగా ఓట్లు ఎక్కించారని ఆరోపించారు. పైగా మనల్ని ఓట్లు తొలగిస్తున్నారంటూ బుకాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే ప్రతి ఒక్కరూ ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటు మీద ఎంక్వైరీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. అలాగే 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్ జాబితాలో చేర్చేందుకు చొరవ తీసుకోవాలన్నారు. సమయం తక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరు ఇదే పని మీద ఉండాలని సునీత అన్నారు. మరోవైపు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. అన్ని వర్గాలకు ఉపయోగపడేలా రూపొందించిన పథకాలను ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గాన్ని ముందు వరుసలో ఉంచేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎవరూ నిర్లక్ష్యం వహించవద్దన్నారు.

# బలిపీఠంపై ఆంధ్రా నిరుద్యోగుల భవిష్యత్తు..

- ప్రభుత్వంపై మండిపడ్డ టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మిర్జా మాజేద్ రజా

**పామర్రు (చైతన్యరథం):** టీడీపీ హయాంలో లోటు బడ్జెట్‌లో సైతం నిరుద్యోగులకు ఉపాధి కల్పనతో పాటు పెద్దఎత్తున్న ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మిర్జా మాజేద్ రజా వ్యాఖ్యానించారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... నిరుద్యోగుల భవిష్యత్తును బలిపీఠంపై ఉంచారని మండిపడ్డారు. నాడు నిరుద్యోగ భృతి ఇవ్వడంతో పాటు చదువుకున్న యువతకు సిల్క్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి శిక్షణ కల్పించి నిరుద్యోగులకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. కానీ అందులో సైతం అవినీతి జరిగిందని వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి 53 రోజులుగా జైల్లో ఉంచిందన్నారు. నాడు ప్రత్యేక హోదాతోనే ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని పదే పదే హోదా గురించి మాట్లాడిన జగన్ రెడ్డి... అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లు గడిచినా హోదాపై కనీసం నోరెత్తకపోవడం దారుణమన్నారు.



గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల ఉద్యోగాలు కల్పించి యువతకు పెద్దఎత్తున మేలు చేసినట్లు జగన్ రెడ్డి ప్రభుత్వం డప్పు కొట్టుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ రెడ్డి మోసపూరిత హామీలు నమ్మి ఓట్లేసిన యువత నేడు మోసపోయారని ఏపీలో ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారని అన్నారు. నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకుని టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంట నే 20 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించడం... నిరుద్యోగులకు రూ.3 వేలు భృతి కల్పిస్తామని మ్యానిఫెస్టోలో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్న చంద్రబాబుకు యువత, ప్రజలంతా అండగా ఉండాలని మిర్జా మాజేద్ రజా కోరారు.

# రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించేందుకే బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ

- పుట్టపర్తిలో మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఇంటింటి ప్రచారం

**పుట్టపర్తి (చైతన్యరథం) :** రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించేందుకు చంద్రబాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం దోహదం చేస్తుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం పుట్టపర్తి నియోజకవర్గంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. టీడీపీ విడుదల చేసిన మినీ మేనిఫెస్టోలోని విషయాలను ఇంటింటికి వెళ్లి వివరించారు. వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందని, టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు సంక్షేమ పథకాలు అందజేయనున్నట్లు పల్లె తెలిపారు. వైసీపీ పాలనలో సర్వనాశమైన వ్యవస్థలను గాడిలో పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. వైసీపీ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే బాబు రావాల్సిందే..!



- వ్యవస్థల్ని విధ్వంసం చేయడం తప్ప జగన్ రెడ్డి సాధించిందేంటి?
- ప్రజాస్వామ్య గొంతు నొక్కుతున్న జగన్ రెడ్డిని బటన్ నొక్కి తరిమేద్దాం
- అభివృద్ధి బాంధవుడు చంద్రబాబును గెలిపించుకుందామన్న వర్ల కుమార్ రాజా

**పామర్రు (చైతన్యరథం) :** అధికారంలోకి వచ్చి ఐదేళ్లు పూర్తవుతున్నప్పటికీ, రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఇదీ అని చెప్పుకోలేని దుస్థితిలో జగన్ రెడ్డి ఉన్నారని తెలుగుదేశం పార్టీ పామర్రు ఇంఛార్జి వర్ల కుమార్ రాజా ధ్వజమెత్తారు. బటన్ నొక్కుడు పేరుతో హడావుడి చేస్తూ ధరలు, పన్నుల బాదుడు, ఛార్జీల మోతతో పేదల గొంతు నొక్కుతున్నాడు. ఇలాంటి జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమినపుడే రాష్ట్రాభివృద్ధి సాకారమవుతుందన్నారు. ఈ మేరకు పెద్దపారుపూడి మండలం గుర్విందగుంట గ్రామంలో 'బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. మినీ మేనిఫెస్టోలోని పథకాలను గురించి వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమాన్ని వివరించారు. మహాశక్తితో ఇచ్చే ఆడబిడ్డ నిధి, చదువులకు అందించే ప్రోత్సాహకాలు, ఉచిత సిలిండర్లు, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, అన్నదాత, బీసీ రక్షణ చట్టం, పూర్ టు రిచ్ పథకాల ద్వారా జరిగే మేలును గడపగడపనా వివరించారు. జగన్ రెడ్డి బటన్ నొక్కుడు పేరుతో పేదల్ని దగా చేశాడు. కానీ, చంద్రబాబు సంపద సృష్టించి పేదల్ని సంపన్నులుగా మార్చేందుకు ప్రణాళికలు రచించారని, సంపద సృష్టించగల సత్తా కలిగిన నాయకుడు చంద్రబాబు మాత్రమేనని వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు.

# అబద్దయ్యను ఆర్కే బెదిరించడాన్ని ఖండించిన టీడీపీ నేతలు

- కరకట్ట కమలహాసన్ కు భారీ ఎత్తున డబ్బులు ముట్టడంతోనే బూదాటికి టీటీడీ బోర్డు మెంబర్ పదవి
- మంగళగిరి అంటే ఎమ్మెల్యే ఆర్కేకు ఏటీఎం... ఎనీ టైం దోచుకోవడమే ఆర్కే పని
- ఇప్పటికే వందలాది కోట్ల అవినీతికి పాల్పడిన ఆళ్ల రామకృష్ణారెడ్డి
- అభివృద్ధి గోరంత.. అవినీతి కొండంత
- బీసీల సత్తా 2024 ఎన్నికలలో ఆర్కేకు చూపిస్తాం



**మంగళగిరి (చైతన్యరథం):** మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్యను ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఫోన్ చేసి బెదిరించడాన్ని టీడీపీ నేతలు ఖండించారు. ఈ మేరకు మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి ఆర్కే బెదిరింపుల పట్ల తీవ్రంగా ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా **రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ....** ఆర్కే ఫోటో షూట్లకు తెరదించి.. టీడీపీ నాయకుల పట్ల బెదిరింపులకు పాల్పడు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నందం అబద్దయ్య బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాబట్టే ప్రతి సారి ఆర్కేతో పాటు అతని అనుచరులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. బీసీ ఓట్లతో గెలిచిన ఆర్కే అదే బీసీలను బెదిరింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి అనుచరుడు దాసరి వీరయ్య బెదిరిస్తే ఇప్పుడు స్వయంగా ఎమ్మెల్యేనే నాయకులకు ఫోన్లు చేసి బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో వందల కోట్ల అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యే ఆర్కే శాసనసభ్యుడుగా అనర్హుడని మండిపడ్డారు. మంగళగిరి నియోజకవర్గంలో సహజ వనరులను ఆర్కే బినామీ పేర్లతో కొల్లగొడుతున్నారని ఆరోపించారు. ఇసుక తరలింపు, మట్టి మాఫియాతో పాటు తాజాగా కొండలను సైతం పిండి చేసి సొమ్ము చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికలలో బీసీల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు.

**గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ...** సాహితీ కనస్ట్రక్షన్ కంపెనీ ఎండీ బూదాటి లక్ష్మీనారాయణ నుంచి ఆళ్ల రామకృష్ణారెడ్డి భారీ ఎత్తున డబ్బులు తీసుకొని 2021 సెప్టెంబరులో టీటీడీ బోర్డు మెంబర్ పదవి ఇప్పించారన్నారు. ఇదే విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. బీసీ సామాజికవర్గానికి చెందిన నాయకుడు, మృదు స్వభావి అయిన నందం అబద్దయ్య స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అక్రమాలు, సాక్షి పత్రిక అసత్యాలను ప్రశ్నిస్తే.. ఆయనను బెదిరించడం పిరికిపంద చర్య అన్నారు. ఆయన ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేక ఫోన్లు చేసి బెదిరింపులకు పాల్పడటం అతని అహంకారాన్ని తెలియజేస్తోందన్నారు. మీ అవినీతిని ప్రశ్నించిన ప్రతి ఒక్కరినీ ఎమ్మెల్యే అధికారాన్ని అడ్డంపెట్టుకొని బెదిరిస్తారా అని ప్రశ్నించారు. నందం అబద్దయ్య ప్రెస్ నోట్‌కి ఖండన ఇవ్వాలి కానీ.. ఫోన్లు చేసి ఏ విధంగా బెదిరిస్తారని ప్రశ్నించారు. గతంలో కూడా ఆళ్ళ రామకృష్ణారెడ్డి అనుచరుడు దాసరి వీరయ్య నందం అబద్దయ్యకు ఫోన్ చేసి చంపేస్తామని బెదిరించారు. ఆ సంఘటనపై నియోజకవర్గంలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదు చేయగా వీరయ్యపై ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. బూదాటి లక్ష్మినారాయణ 2019 ఎన్నికలలో టీడీపీకి ఫండ్ ఇచ్చినట్లు సొంత పత్రిక సాక్షిలో అవాస్తవాలు రాసినట్లు తెలిపారు. సొంత పత్రిక ఉందని అవాస్తవాలు రాయడం తగదన్నారు.

**రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ...** 2019 ఎన్నికలలో నారా లోకేష్‌కు డబ్బులు ఇచ్చినట్లు సాక్షి పత్రికలో అసత్యాలు రాయడం సరైన పద్ధతి కాదన్నారు. ఎమ్మెల్యే అవినీతి గురించి ప్రశ్నిస్తే బెదిరిస్తారా అని మండిపడ్డారు. గతంలో టిడ్కో గృహాలలో అవినీతి జరిగిందని బీసీ, ఎస్సీ కౌన్సిలర్ల మీద కూడా ఎమ్మెల్యే ఆర్కే కేసులు పెట్టించారని విమర్శించారు. ఆ రోజు టిడ్కోలో అవినీతి జరిగిందని మీరు ఎవరిపైన ఆరోపణలు చేశారో.. ఇప్పుడే అదే వ్యక్తి అయిన గంజీ చిరంజీవితో కలిసి మీరు తిరుగుతున్నారంటే ఆనాటి నుంచే మీ ఇద్దరి మధ్య సత్సంబంధాలు ఉన్నాయని అర్థమవుతుందన్నారు. ఎమ్మెల్యే అక్రమాలు, దోపిడీలు, అన్యాయాలు అన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.మంగళగిరి నియోజకవర్గంలోని బీసీ సామాజికవర్గం మొత్తం ఎమ్మెల్యే పనితీరును చూస్తున్నారని, కచ్చితంగా బుద్ధి చెప్పేందుకు సిద్ధం గా ఉన్నారని, ఇకపై నియోజకవర్గంలో ఆర్కే రాజకీయ నాటకాలు సాగవని హెచ్చరించారు. వచ్చే ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

**మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు మాట్లాడుతూ...** మంగళగిరి నియోజకవర్గం అంటే ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డికి ఏటీఎం లాంటిదని పేర్కొన్నారు. ఏ అంటే ఆర్కే అని, టీ అంటే తాడేపల్లి అని, ఎం అంటే మంగళగిరి కాబట్టి తాడేపల్లి మంగళగిరి కార్పొరేషన్ ను ఎనీ టైం దోచుకోవడమే ఆర్కే పని అని మండిపడ్డారు. ఆర్కేకు చిత్తశుద్ధి ఉంటే మీరు చేసే అభివృద్ధిలో ఏ యొక్క కాంట్రాక్టర్ పేరు అయిన చెప్పగలరా అని ప్రశ్నించారు. అధికారులతో రూ. 10 వర్కు చేయించి రూ.1000 వర్కు చేసినట్లు దోచుకోవడమే ఆర్కే పని అని విమర్శించారు. నారా లోకేష్ పై అవాస్తవాలు వ్రాసే సాక్షి పేపర్ పై పరువు నష్టం దావా వేసే హక్కు మాకు ఉంటుందన్నారు. అభివృద్ధి చేసింది గోరంత అయితే దాని వెనుక అవినీతి అనకొండంత అని విమర్శించారు.

**మాజీ కౌన్సిలర్ డాక్టర్ మునగపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..** ఆర్కే బీసీలను బెదిరించి ఓట్లు వేసుకోవాలని ప్రయత్నిస్తున్నారన్నారు. 74 మంది బీసీలను చంపిన ఘనత వైసీపీది అన్నారు. ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి అవినీతిపరులు కాకపోతే సమాచార చట్టం ద్వారా మేము అడిగిన 25 ప్రశ్నలకు ఎందుకు సమాధానం ఇవ్వలేదని ప్రశ్నించారు. ఉండవల్లి కొండను నామ మాత్రపు అనుమతితో వందల కోట్ల దోపిడీ చేశారని ఆరోపించారు. గిరి ప్రదిక్షణ పేరుతో కొన్ని కోట్ల రూపాయల మట్టిని దోచుకెళ్ళారు. గౌతం బుద్ధ రోడ్డు వెడల్పుపై బినామీ కాంట్రాక్ట్ తో దోపీడి చేయించింది నిజం కాదా అని పశ్నించారు. మీరు నిజాయితీపరులు అయితే మేము అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, మంగళగిరి రూరల్ మండల అధ్యక్షులు తోట పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో రాష్ట్రం రావణకాష్టం

- మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు



**రాయదుర్గం (చైతన్యరథం):** దేశానికే ఆదర్శవంతంగా ఉన్నటువంటి ఆంధ్ర రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి రాష్ట్రాన్ని రావణకాష్టగా తయారుచేసిందని మాజీ మంత్రి పొలిటి బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు మండిపడ్డారు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి 'బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు మండలంలోని సోమలాపురం గ్రామంలో మంత్రి కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టినటువంటి మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా కాల్వ శ్రీనివాసులు వివరించి ఈ రాష్ట్రానికి టీడీపీ అవసరం ఎంతైనా ఉందని ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు బూటకపు హామీలు ఇచ్చి అధికారాన్ని చేపట్టి రాష్ట్ర అభివృద్ధిలో చిత్తశుద్ధి కోల్పోయి రాష్ట్రంలో విచ్చలవిడిగా వైసీపీ ప్రజా ప్రతినిధులు అక్రమార్జనకు పూనుకొని రాష్ట్ర అభివృద్ధిని తుంగలో తొక్కి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని మండిపడ్డారు ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అని ప్రజలకు ఊదరగొట్టు ప్రసంగాలు వినిపించి అధికారం చేపట్టి రాష్ట్ర పాలన చేతకాక ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యలను కొనసాగిస్తున్నారని కావున రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడునటువంటి ఇలాంటి వైసీపీ ప్రభుత్వాన్ని రాష్ట్రం నుండి తరిమికొట్టి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవడం కోసం ప్రజలందరూ సంసిద్ధంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మోహన్ రెడ్డి, పుష్పవతి నాగల్లి,ఎంపీటీసీ మొండి మల్లికార్జున, శంకర్,భిమలింగ, రామాంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి,నాగరాజు, వెంకటేశురామకృష్ణ, సోమన గౌడ, తాయప్ప, బసప్ప, బసవరాజు,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఓట్లు అయితే ఒకే... టీడీపీ ఓట్లు తీసేయ్

- ఓటర్ల జాబితాపై జిల్లా కలెక్టర్ కు వనమాడి కొండబాబు ఫిర్యాదు



**కాకినాడ (చైతన్యరథం):** నగరంలో వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి చెప్పినట్లు అధికారులు వ్యవహరిస్తూ.. తమ వారి ఓట్లనుట్ల తొలగించారని తెలుగుదేశం నేత వనమాడి కొండబాబు మండిపడ్డారు. ఓటమి భయంతో కేవలం దొంగ ఓట్లతోనే నెగ్గాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశంపార్టీకి చెందిన వారి ఓట్లను తొలగించేలా జగన్ కుట్రపన్నుతున్నారని కొండబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడలో ఓటర్ల లిస్ట్ సరిచేయాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని తెలిపారు. ఓటర్ల జాబితా విషయాన్ని కలెక్టర్ కృతికా శుక్లా దృష్టికి తీసుకెళ్లి, ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. వైసీపీకి చెందిన వారి ఓటర్లలో చనిపోయినవారు ఉన్నా తొలగించడం లేదన్నారు. డబుల్ ఎంట్రీలు... మైగ్రేషన్ వారున్నా అసలు తొలగించడం లేదని కొండబాబు మండిపడ్డారు. ఓట్ల అక్రమాలపై అధికారులకు ఫిర్యాదు చేస్తే సమాధానం ఉండటం లేదన్నారు. వైసీపీ నేతల ఓట్ల అక్రమాలపై పూర్తి వివరాలను కలెక్టర్‌కు అందజేసినట్లు తెలిపారు. అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## చంద్రబాబు, లోకేష్ లను ప్రజా క్షేత్రంలోకి రాకుండా అడ్డుకోవడానికే జగన్ సర్కార్ అక్రమ కేసులు : గన్నే ప్రసాద్ (అన్నా)




**విజయవాడ (చైతన్యరథం):** స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్ ఇచ్చిన హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టుకు వెళ్లిన జగన్ సర్కార్ సుప్రీం తీర్పుతో బుద్ధి తెచ్చుకోవాలని గన్నే ప్రసాద్ మండిపడ్డారు. చంద్రబాబు సభలు సమావేశాలు జరపకుండా అడ్డుకోవాలని వేసిన సిఐడి పిటిషన్ చూస్తే జగన్ మోహన్ రెడ్డి.. చంద్రబాబుకు ఎంత భయపడ్డుతున్నారో అర్థం అవుతుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పులను వక్రీకరించి నీలి మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం జగన్ రెడ్డి బరితెగింపుకు నిదర్శనమన్నారు. ప్రజా సమస్యల పై , ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి వైసీపీ ప్రభుత్వం పని చేసి ఉంటే ఈరోజు ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెట్టి కష్టపడాల్సిన అవసరం వచ్చి ఉండేది కాదన్నారు. తప్పులు చేసి, జైలుకు వెళ్లి బెయిల్ పై తిరుగుతున్న జగన్ మోహన్ రెడ్డికి న్యాయ స్థానాలు అంటే భయం పోయింది, ఎన్ని సార్లు న్యాయస్థానాల్లో మొట్టికాయలు తిన్నా తీరు మారలేదు. అధికార గర్వంతో భయపెట్టి ప్రలోభ పెట్టి తనకు లాభం కలిగించే విధంగా జీవోలు ఇచ్చేలా.. ప్రతిపక్షాలపై అక్రమ కేసుల పెట్టిస్తూ రాజ్యాంగ వ్యవస్థలను జగన్ రెడ్డి నాశనం చేశాడన్నారు. చేసిన ప్రతి తప్పుకు శిక్ష అనుభవించవలసిన సమయం జగన్ కు దగ్గర పడిందని ఆయన అన్నారు.

చైతన్యరథం

# తెలంగాణలో పోలింగ్‌కు సర్వం సిద్ధం

- ఉదయం 7 నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్
- మొత్తం ఓటర్లు 3 కోట్ల 26 లక్షల మంది
- కొత్త ఓటర్లు దాదాపు పది లక్షల మంది
- విధి నిర్వహణలో 2.5 లక్షల మంది పోలింగ్ సిబ్బంది
- 13 సమస్యాత్మక నియోజకవర్గాలు గుర్తింపు

హైదరాబాద్: ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో భాగంగా చివరి రాష్ట్రమైన తెలంగాణలో గురువారం (ఈరోజు) పోలింగ్ జరగనుంది. సింగిల్ ఫేజ్‌లో జరగనున్న ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కాగా వచ్చేనెల మూడో తేదీన ఫలితాలు వెలువడనున్నాయి. గురువారం నాటి ఎన్నికలకు ఎన్నికల సంఘం పూర్తి ఏర్పాట్లను చేసింది. మొత్తం 35,655 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో 27,094 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణా వ్యాప్తంగా మూడు కోట్ల 26 లక్షల రెండు వేల 799 మంది ఓటర్లు ఉండగా అందులో మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకోబోతున్న యువ ఓటర్లు 9 లక్షల 99 వేల 667 మంది ఉన్నారు. ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదుగంటల వరకు పోలింగ్ జరగనుంది. సమస్యాత్మక ప్రాంతాల్లో మాత్రం ఒక గంట ముందుగానే పోలింగ్‌ను ముగించనున్నారు. దాదాపు 600మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు ఉన్నాయి. 13 నియోజకవర్గాలను సమస్యాత్మకం అని గుర్తించారు. రాష్ట్ర వ్యాప్తంగా 12వేల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. ఈ ప్రాంతాల్లో నాలుగు గంటలకే పోలింగ్ ముగుస్తుంది. సమస్యాత్మక ప్రాంతాల్లో మూడెంచల భద్రత ఏర్పాటు చేయనున్నారు. అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో ఐదెంచల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేస్తారు. పోలింగ్‌ప్రక్రియను పరిశీలించేందుకు 22వేల మంది అబ్జర్వర్లను, స్క్వాడ్లను నియమించారు.

### తెలంగాణా పోలింగ్ లెక్కలు

తెలంగాణలో 3కోట్ల 26లక్షల 2799మంది ఓటర్లు
పురుషులు:1కోటి 62లక్షల 98వేల 418ఓట్లు
మహిళలు: 1కోటి 63లక్షల 1705 ఓట్లు
రాష్ట్ర వ్యాప్తంగా 2676 ట్రాన్స్జెండర్ ఓట్లు
కొత్తగా యంగ్ ఓటర్లు (18-19): 9లక్షల 99వేల 667 మంది
అబ్బాయిలు: 570274
అమ్మాయిలు: 429273
ట్రాన్స్ జెండర్స్: 120 మంది
సీనియర్ సిటిజన్ ఓటర్లు( 80ఏళ్ల పైబడి): 4,40,371 మంది
పురుషులు: 1,89,519
మహిళలు: 2,50,840
ట్రాన్స్ జెండర్లు: 12 మంది
ఎన్ఐఆర్ ఓటర్లు: 2933
దివ్యాంగులు:5లక్షల 6వేల921 మంది
రాష్ట్రవ్యాప్తంగా 12వేల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు
గ్రేటర్ హైదరాబాద్‌లో 1800
పోలింగ్ విధుల్లో 2.5 లక్షల మంది సిబ్బంది



### సమస్యాత్మక నియోజకవర్గాలు

సిర్పూర్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వరావుపేట, భద్రాచలం

## బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిపై కేసు

హుజూరాబాద్: హుజురాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రచారం చివరి రోజున మంగళవారం కమలాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ తనను గెలిపించకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని చేసిన వ్యాఖ్యలపై పోలీసులు కేసు ఫైల్ చేశారు. ఐపీసీ 171సీ,ఎఫ్, 188, 506, 123 ఆర్పీ యాక్ట్ కింద బీఆర్ఎస్ అభ్యర్థిపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ సంజీవ్ తెలిపారు. ఎవరు కూడా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించరాదన్నారు. ప్రతి ఒక్కరు నిర్భయంగా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇన్‌స్పెక్టర్ సంజయ్ కోరారు. మరోవైపు పాడి కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై ఈసీ కూడా సీరియస్ అయ్యింది. నిన్న ఎన్నికల ప్రచారంలో భాగంగా కౌశిక్‌రెడ్డి ఓటర్లను ఒక విధంగా ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేశారు. తనను గెలిపించకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తక్షణమే స్థానిక ఆర్వోకు వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు.

### బిర్లా టెంపుల్‌కు కాంగ్రెస్ నేతలు.. అడ్డుకున్న పోలీసులు

హైదరాబాద్:బిర్లా టెంపుల్‌కు బయలుదేరిన కాంగ్రెస్‌నేతలను పోలీసులు అడ్డుకున్నారు. బుధవారం ఉదయం గాంధీభవన్ నుంచి టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ ఇంఛార్జి మాణికం ఠాక్రే, అంజన్‌కుమార్‌యాదవ్, వీ.హనుమంతరావు సహాపలువురు నేతలు బిర్లాటెంపుల్‌కు బయలుదేరారు. అయితే గాంధీభవన్ ముందు కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఎన్నికలకోడ్ అమలులో ఉన్నందున ఐదుగురు మాత్రమే వెళ్లాలని పోలీసులు సూచించారు. దీంతో పోలీసుల సూచనల మేరకు కేవలం రేవంత్, ఠాక్రే, అంజన్‌కుమార్‌యాదవ్, మల్లు రవి మాత్రమే బిర్లా టెంపుల్‌కు వెళ్లారు. బిర్లా టెంపుల్‌లో శ్రీ వేంకటేశ్వరస్వామికి కాంగ్రెస్ నేతలు ప్రత్యేక పూజలు చేశారు. వేంకటేశ్వరస్వామి ముందు కాంగ్రెస్ గ్యారెంటీ కార్డు పెట్టి మరీ రేవంత్‌రెడ్డి పూజలు చేశారు.

### తెలంగాణలో ఓటేసే ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు

హైదరాబాద్: తెలంగాణలో ఓటు వేసే ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేస్తూ ఏపీ ప్రభుత్వం జీవో ఇచ్చింది. సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా సెలవు మంజూరు చేశారు. సరైన ఆధారాలు చూపించి సెలవు పొందేలా ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

### అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ఎన్నికల నేపథ్యంలో.. తెలంగాణ ప్రజలకు గవర్నర్ తమిళిసై సందేశం**

హైదరాబాద్: తెలంగాణ ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమె తెలుగులోనే విజ్ఞప్తి చేయడం గమనార్హం. ఓటర్లందరికీ నమస్కారం.. తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో అందరు ఓటర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతున్నాను. ఓటు వేయడం అనేది ప్రజాస్వామ్య ప్రక్రియలో అత్యంత ప్రాధాన్యత కలిగిన హక్కు' అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మరీ మరీ కోరుతున్నాను అని గవర్నర్ పేర్కొన్నారు.

## ఈ సారైనా నగరం ఓటేస్తుందా!

హైదరాబాద్: తెలంగాణ అంటేనే జన చైతన్యానికి పెట్టింది పేరు. అలాంటి రాష్ట్రంలో గుండెకాయ వంటి హైదరాబాద్ ప్రజలు మాత్రం ప్రజాస్వామ్య పండుగకు దూరంగా ఉంటున్నారు. మహానగరంలో సమస్యలు ఉన్నప్పుడు సామాజిక మాధ్యమాల్లో ప్రశ్నించేవారే.. ఎన్నికలప్పుడు నాకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఈ ట్రెండ్ గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ఓ రెండ్రోజులు సెలవులొస్తే హాయిగా కుటుంబంతో కాలక్షేపం చేస్తున్నారే గానీ.. ఐదేళ్లు తమని పాలించే నాయకుడిని ఎన్నుకోవడానికి మాత్రం ఆసక్తి చూపడంలేదు. ఓటింగ్ కోసం ఇచ్చిన సెలవును వ్యక్తిగత పనుల కోసం.. విశ్రాంతి తీసుకోవడానికి వాడుకొంటున్నారన్న అపవాదు ఉంది. రాష్ట్ర రాజధానితో పోలిస్తే తెలంగాణ మారుమూల ప్రాంతాల్లోని ప్రజలు ఎన్నికల విషయంలో అత్యంత చైతన్యంగా వ్యవహరిస్తున్నారు. ఒక్కసారి అక్షరాస్యత ప్రకారం చూస్తే.. హైదరాబాద్ 83 శాతం, రంగారెడ్డి 71, మేడ్చల్- మల్కాజ్‌గిరి 82 శాతం ఉంది. 2009, 2014, 2018 ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 24 అర్బన్: నియోజక వర్గాల్లో ఒక్క పటాన్‌చెరు మినహా మరెక్కడా పోలింగ్ 60 శాతాన్ని మించలేదు.

పటాన్‌చెరులో 2014ఎన్నికల్లో 68శాతం పోలింగ్ నమోదు కాగా.. 2018లో మరికొంత మెరుగుపడి 75.90శాతం ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకొన్నారు. గ్రేటర్ పరిధిలో నమోదైన అత్యధిక ఓటింగ్‌శాతం ఇదే. ఇక అత్యంత సంపన్న ప్రాంతంగా పేరున్న జూబ్లీహిల్స్‌లో కేవలం 45 శాతం మందే ఓటుహక్కు వినియోగించుకున్నారు. యాకుత్‌పురా,మలక్‌పేట నియోజ క వర్గాల్లో ఇది మరీ 42శాతానికే పరిమితమైంది. మిగిలిన అన్ని నియోజకవర్గాల్లో 45-60శాతం లోపే పోలింగ్ నమోదైంది. ఓటేసిన వారిలోకూడా అత్యధిక మంది పట్టణ పేదలే ఉండటం గమనార్హం.

### ప్రజస్వామ్యానికి అండగా నిరక్షరాస్యుడే...

అక్షరాస్యత శాతం అతి తక్కువ ఉన్న కొమరం భీమ్ జిల్లా ఒకటి. ఇక్కడ కేవలం 56శాతం మంది మాత్రమే అక్షరాస్యులున్నారు. కానీ, ఈ జిల్లాలోని సిర్పూర్ నియోజకవర్గంలో 2018 ఎన్నికల్లో 85 శాతం ఓటర్లు పోలింగ్ బూత్‌లకు కదలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. ఇక యాదాద్రి జిల్లా అక్షరాస్యత శాతం కేవలం 65, కానీ, ఈ జిల్లాలోని భువనగిరిలో 90శాతం మంది ఓటర్లు గత ఎన్నికల్లో పోలింగ్ బూత్‌లకు కదిలి వచ్చారు. నల్గొండ జిల్లాలో కేవలం 63శాతం మంది విద్యావంతులున్నారు. కానీ, ఇక్కడ మునుగోడు అసెంబ్లీ స్థానంలో 91శాతం మంది ఓటు హక్కు వినియోగించుకొన్నారు. పాలేరు 92శాతం, మధిర 92, ఆంథోల్, కోదాడ, పాలకుర్తి, డోర్నకల్, పార్కల్, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల్లో 89 శాతం మంది ఓటుహక్కు వినియోగించుకోవడం విశేషం, ఇవేవీ హైదరాబాద్ పోలిస్తే అక్షరాస్యత రేటులో ముందున్న ప్రాంతాలు కాదు. పైగా ఇక్కడి నుంచి నగరానికి వలస వచ్చి పనులు చేసుకొనే వారు చాలా మంది ఉన్నారు. వారు కూడా ఎన్నికల కోసం స్వస్థలాలకు వెళ్తుండడం విశేషం.

ఇప్పటికే నవంబర్ 30వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించింది. వాస్తవానికి చాలామంది అర్బన్ ఓటర్లు రాజకీయాల తీరుతో విసిగిపోయి ఉండటంతో ఓటింగుకు దూరంగా ఉంటున్నారన్న వాదనలు ఉన్నాయి. దీనికి తోడు పోలింగ్ బూత్‌లకు వెళ్లిన సమయంలో ఓటర్ల జాబితాలో పేరు లేకపోతే అక్కడ వారితో వాదనలు పడలేక దూరంగా ఉంటున్నారు. వాస్తవానికి అర్బన్ ఓటర్లు తమ పోలింగ్‌స్టేషను మొబైల్ నేషనల్ ఓటర్స్ సర్వీస్ పోర్టల్లో వెతుక్కోవచ్చు. ఓటర్ ఐడీ(ఎపిక్) లేకపోతే ప్రభుత్వం జారీ చేసిన 12రకాల కార్డులను చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చు.

ఆధార్, ఉపాధి హామీ, జాబ్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్కార్డ్, ఇండియన్ పా స్పోర్టు, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఐడీకార్డులు, ఫొటో ఉన్న పాస్బుకు, ఆర్బిఐ జారీచేసిన స్మార్ట్ కార్డు, కార్మిక శాఖ జారీచేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డులు, సామాజిక న్యాయశాఖ జారీచేసిన యూనిక్ డిజెబిలిటీ ఐడి వంటివి చూపించవచ్చు. ఈసారి గ్రామీణ ప్రాంతాలకు ఆదర్శంగా నిలిచేట్లు హైదరాబాద్ వాసులు పోలింగ్ బూత్లకు ఓటెత్తాలని ఆశిద్దాం..

## నగరవాసుల పల్లెబాట!

**ఓటేసేందుకు స్వస్థలాలకు తరలిన హైదరావాద్ వాసులు**

హైదరాబాద్: ఐదేళ్లకోసారి వచ్చే ఓట్ల పండుగకు భాగ్యనగరవాసులంతా పల్లెబాట పట్టారు. మరోవైపు గురువారం ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు సెలవులు ప్రకటించాయి. దీంతో నగరవాసులంతా సొంత ఊళ్లకు వెళ్లిపోతున్నారు.
తెలంగా ణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం జరగనుండగా ప్రయా ణికుల రద్దీతో ఎంజీబీఎస్, జేబీఎస్‌బస్ స్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. ఇంకోవైపు రైల్వే స్టేషన్లు కూడా రద్దీగా మారాయి. రైళ్లు, బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసి నడుస్తున్నాయి.
ఎలాగైనా సొంతూ ళ్లకు వెళ్లాలన్న ఉద్దేశంతో ఓటర్లం తా ఇబ్బందులు పడుతూనే ఊళ్లకు వెళ్లిపోతున్నారు. ఇక సొంత కార్లు ఉన్నవారు కూడా గ్రామాలకు బయ ల్దేరారు. ఒకేసారి కార్లు అన్ని రోడ్ల పైకి రావడంతో నగరంలో ఆయా చోట్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బుధవారం రాత్రికి కొంత మంది.. శుక్రవారం ఉదయాన్నే మరికొంత మంది సొంతూళ్లకు చేరనున్నారు. ఓట్లు వేసేందుకు నగర వాసులు సొంతూళ్లకు వెళ్లిపోవడంతో భాగ్యనగరం బోసిపోయింది. ఇదిలా ఉంటే హైదరాబాద్‌లో ఉన్న ఓటర్లకు ర్యాపిడో బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఓటర్లకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ ప్రకటన విడుదల చేసింది. హైదరాబాదీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది.



# చైనాలో శ్వాసకోశ సంబంధిత వ్యాధులు

## భారత్‌లో ఆరు రాష్ట్రాల్లో ముందస్తు హెచ్చరికలు

**ఢిల్లీ:** చైనాలో గత కొంతకాలంగా చిన్నారుల్లో వ్యాపిస్తున్న శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు... ప్రపంచ దేశాలను మళ్లీ కలవరపాటుకు గురిచేస్తున్నాయి. భారత ప్రభుత్వం ఇటీవల దీనిపై స్పందిస్తూ... రాష్ట్రాలకు పలు సూచనలు చేసింది. ఈ నేపథ్యంలోనే దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాలు అలర్ట్ అయ్యాయి. రాజస్థాన్, కర్ణాటక, గుజరాత్, ఉత్తరాఖండ్, హరియాణా, తమిళనాడు రాష్ట్రాలు తమ ఆరోగ్య వ్యవస్థలను అప్రమత్తం చేశాయి. శ్వాసకోశ సమస్యలు తలెత్తితే వాటిని పరిష్కరించేందుకు సంసిద్ధంగా ఉండాలని ఆసుపత్రులు, ఆరోగ్య సిబ్బందిని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ఆదేశించాయి. ఆ సీజనల్ ఫ్లూ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కర్ణాటక ఆరోగ్యశాఖ సూచించింది. సీజనల్ ఫ్లూ లక్షణాలను వివరిస్తూ ఓ అడ్వైజరీ జారీ చేసింది. తుమ్ము, దగ్గు వచ్చినప్పుడు నోటిని, ముక్కును కవర్ చేసుకోవాలని, తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించింది. రద్దీ ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని పేర్కొంది. పదే పదే చేతులతో ముఖాన్ని తాకవద్దని తెలిపింది. ఆ ఈ శ్వాసకోశ వ్యాధి పట్ల ప్రస్తుతానికి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాజస్థాన్ ఆరోగ్యశాఖ తమ అడ్వైజరీలో వెల్లడించింది. అయితే, ఈ ఇన్ఫెక్షన్ వ్యాప్తిని అరికట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బందిని ఆదేశించింది. పిడియాట్రిక్ యూనిట్లలో అన్ని వసతులను అందుబాటులో ఉంచాలని సూచించింది. ఆ ఉత్తరాఖండ్‌లోని చమోలి, ఉత్తర్‌కాశీ, పిథోర్‌గఢ్ జిల్లాలు చైనాతో సరిహద్దును పంచుకుంటున్నాయి. దీంతో ఆయా జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించింది. రాష్ట్రంలో శ్వాసకోశ సమస్య కేసులపై నిఘా పెట్టాలని పేర్కొంది. ఆ అసాధారణ శ్వాసకోశ సమస్యలతో ఎవరైనా ఆస్పత్రిలో చేరితో ఆ సమాచారాన్ని తక్షణమే రిపోర్ట్ చేయాలని హరియాణా ఆరోగ్యశాఖ.. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులను ఆదేశించింది. ఆ తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలు కూడా ఇదే విధమైన అడ్వైజరీలు జారీ చేశాయి. ఫ్లూ వ్యాప్తి పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులను హెచ్చరించాయి. చైనాలో గత కొన్ని రోజులుగా నిమోనియా వ్యాప్తి తీవ్రంగా ఉంది. ముఖ్యంగా చిన్నారుల్లో ఈ సమస్య ఎక్కువగా ఉండటంతో ప్రపంచ



దేశాలు ఆందోళనకు గురవుతున్నాయి. అయితే, అవి శీతాకాలంలో వచ్చే సాధారణ శ్వాసకోశ సమస్యలే అని, ఈ కేసుల్లో కొత్త వైరస్‌లను గుర్తించలేదని చైనా చెబుతోంది. ఈ నేపథ్యంలోనే అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం... ఇటీవల రాష్ట్రాలకు లేఖ రాసింది. ప్రజారోగ్య సంరక్షణ, ఆస్పత్రుల సంసిద్ధతపై తక్షణమే సమీక్ష జరపాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించింది. మానవ వనరులు, ఆస్పత్రి పడకలు, అవసరమైన ఔషధాలు, ఆక్సిజన్, యాంటీబాడీలు, పేపీఈ, టెస్టు కిట్ల వంటివి అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపింది.

### కార్మికుల రెస్క్యూ అపరేషన్ లైవ్‌లో చూస్తూ

## భావోద్వేగానికి గురైన ప్రధాని మోడీ

**ఢిల్లీ:** ఉత్తరాఖండ్‌లోని ఉత్తర్‌కాశీలో గల సిల్‌క్యారా సొరంగంలో చిక్కుకున్న 41 మంది కార్మికులు.. 17 రోజుల తర్వాత బాహ్య ప్రపంచాన్ని చూశారు. మంగళవారం రాత్రి కూలీలను ఒక్కొక్కరిగా సొరంగంలో నుంచి బయటకు తీసుకొచ్చారు. అదే సమయంలో దిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్ర కేబినెట్ సమావేశం జరిగింది. ప్రధానితో సహా కేబినెట్ మంత్రులంతా ఈ రెస్క్యూ ఆపరేషన్‌ను లైవ్ స్ట్రీమింగ్‌లో చూశారు. సొరంగం నుంచి కార్మికులంతా క్షేమంగా బయటపడగానే ప్రధాని మోదీ చాలా భావోద్వేగానికి గురయ్యారని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. మంగళవారం నాటి కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన బుధవారం మీడియాకు వెల్లడించారు. సమావేశంలో ఉత్తరాఖండ్ సొరంగం ఆపరేషన్ కూడా చర్చకు వచ్చినట్లు ఠాకూర్ తెలిపారు. ఇదీ చదవండి: తొలుత భయపడ్డాం.. కానీ, నమ్మకాన్ని వీడలేదు: మోదీతో కార్మికుల సంభాషణ "ఈ ఆపరేషన్ విజయవంతమవడం కోసం ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంది. కార్మికుల ప్రాణాలు కాపాడటం కోసం ప్రతి ప్రయత్నం చేసింది. ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారంలో ఉన్నప్పటికీ... సొరంగం ఆపరేషన్‌ను ఎప్పటికప్పుడు సమీక్షించారు. కనీసం రోజుకు రెండు సార్లు దీని గురించి అప్‌డేట్ తెలుసుకున్నారు. ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామితో పలుమార్లు ఫోన్‌లో మాట్లాడారు" అని ఠాకూర్



వెల్లడించారు. సొరంగం నుంచి బయటకు వచ్చిన తర్వాత కార్మికులతో ప్రధాని ఫోన్‌లో మాట్లాడి వారి క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్న విషయం తెలిసిందే. రిషికేశ్ ఎయిమ్స్‌కు కార్మికులు... నిన్న రాత్రి సొరంగం నుంచి కార్మికులంతా బయటకు రాగానే వారికి సిల్‌క్యారాకు సమీపంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తీసుకెళ్లారు. ఈ మధ్యాహ్నం వరకు వారిని అబ్జర్వేషన్‌లో ఉంచారు. మరిన్ని వైద్య పరీక్షల నిమిత్తం వారిని చినూక్ హెలికాప్టర్లలో రిషికేశ్‌లోని ఎయిమ్స్‌కు తరలించారు. కార్మికుల మానసిక పరిస్థితిని కూడా వైద్యులు పరిశీలించనున్నారు.

## గ్రామీణ మహిళా గ్రూపులకు డ్రోన్లు...
## పేదలకు ఉచితంగా మరో ఐదేళ్లు రేషన్

**- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు**



**ఢిల్లీ:** గ్రామీణ ప్రాంతాల్లో శాస్త్ర సాంకేతిక విజ్ఞాన ప్రయోజాలను విస్తరించడమే లక్ష్యంగా కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 15 వేల మహిళా 'స్వయం సహాయక బృందాల'కు డ్రోన్లను అందించాలని నిర్ణయించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేబినెట్ సమావేశం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ బుధవారం మీడియాకు వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంతో మొదలుకొని 2025-28 వరకు డ్రోన్ల అందజేతను కొనసాగించనున్నట్లు అనురాగ్ ఠాకూర్ తెలిపారు. దీనికోసం రూ. 1261 కోట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఈ డ్రోన్ల ద్వారా 'స్వయం సహాయక బృందాలు గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అద్దె ప్రాతిపదికన వ్యవసాయ ఆధారిత సేవలు అందించాల్సి ఉంటుందని తెలిపారు. ఫలితంగా ఒక్కో బృందం ఏటా రూ.లక్ష వరకు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. స్వయం సహాయక బృందాలకు డ్రోన్ టెక్నాలజీని అందించనున్నట్లు ఆగస్టు 15న ఎర్రకోటపై చేసిన ప్రసంగంలో మోదీ ప్రకటించిన విషయం తెలిసిందే.

**ఉచిత రేషన్ పొడిగింపు...**

కొవిడ్ మహమ్మారితో నెలకొన్న సంక్షోభ పరిస్థితుల్లో పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం మొదలుపెట్టిన ఉచిత రేషన్ పథకం మరికొన్నేళ్లు కొనసాగనుంది. జాతీయ ఆహార భద్రతా చట్టం పరిధిలోకి వచ్చే దాదాపు 80కోట్ల మంది ప్రజలకు మరో ఐదేళ్ల పాటు ఉచిత రేషన్ అందించాలని కేబినెట్ నిర్ణయించింది. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన (పీఎంజీకేఏవై) పథకాన్ని 2024 జనవరి 1 నుంచి మరో ఐదేళ్ల పాటు పొడిగిస్తున్నట్లు అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. ఈ ఏడాది డిసెంబరు 31తో ఈ పథకం ముగియనుండగా... దీన్ని మరో ఐదేళ్ల పాటు పొడిగిస్తామని ఇటీవల ఛత్తీస్‌గఢ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ స్వయంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కేంద్ర కేబినెట్ దీనికి ఆమోదం తెలిపింది. కరోనా మహమ్మారి కారణంగా లాక్‌డౌన్ విధించడంతో అనేక మంది ఉపాధి కోల్పోవాల్సి వచ్చింది. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలను ఆదుకోవడం కోసం కేంద్రం 200 ఏప్రిల్‌లో ఈ పథకాన్ని తీసుకొచ్చింది. అప్పటి నుంచి దీన్ని పలుమార్లు పొడిగిస్తూ వస్తున్నారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 80 కోట్ల మందికి నెలకు 5 కిలోల చొప్పున ప్రతి నెలా ఉచిత రేషన్ అందిస్తోన్న విషయం తెలిసిందే.

## కేంద్ర ప్రభుత్వంతో యుఎన్‌ఎల్‌ఎఫ్ శాంతి ఒప్పందం



**- మణిపూర్‌లో అపూర్వ ఘట్టం**

**ఢిల్లీ:** మణిపూర్‌లో ఎప్పటి నుంచో సాయుధ పోరాటం చేస్తున్న ఉగ్రవాద సంస్థ యునైటెడ్ నేషనల్ లిబరేషన్ ఫ్రంట్(యుఎన్‌ఎల్‌ఎఫ్) హింసను వీడనాడింది. బుధవారం రోజు కేంద్ర ప్రభుత్వంతో శాంతి ఒప్పందం చేసుకుంది. ఈ వివరాలను ఎక్స్‌లో కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్ షా వెల్లడిస్తూ చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైందని, ఈశాన్య భారతదేశంలో శాంతిని నెలకొల్పాలన్న ప్రధాని మోడీ ప్రయత్నాలు ఫలించాయని, యుఎన్‌ఎల్‌ఎఫ్ ఆయుధాలను వదలి కేంద్ర ప్రభుత్వంతో శాంతి ఒప్పందం చేసుకుందని వెల్లడించారు. ఆరు దశాబ్దాల సాయుధ పోరాటాన్ని వీడనాడి యుఎన్‌ఎల్‌ఎఫ్ శాంతి ఒప్పందం చేసుకోవడం మణిపూర్ అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని అన్నారు. ఈశాన్య భారతంలో సమ్మిళిత అభివృద్ధి సాధించాలని, యువతకు మంచి భవిష్యత్ ఇవ్వాలన్న ప్రధాని మోడీ విజన్‌ను ఆచరణలో పెట్టేందుకు ఈ శాంతి ఒప్పందం పని చేస్తుందని అన్నారు.

## ఢిల్లీ చీఫ్ సెక్రటరీ పదవీకాలం 6 నెలలు పొడిగింపు... సుప్రీం అనుమతి

**న్యూఢిల్లీ:** ఢిల్లీ చీఫ్ సెక్రటరీ నరేష్ కుమార్ పదవీకాలాన్ని మరో 6 నెలలు పొడిగించేందుకు సుప్రీంకోర్టు బుధవారం నాడు అనుమతించింది. షెడ్యూల్ ప్రకారం ఈనెల 30వ తేదీతో నరేష్ కుమార్ పదవీకాలం ముగియాల్సి ఉంది. అయితే నిర్దేశిత రిటైర్మెంట్ గడువును మరో ఆరు నెలలు పొడిగించాలని అనుకుంటున్నట్టు సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది. ఇందుకు అత్యున్నత న్యాయస్థానం సమ్మతి తెలిపింది.

కేంద్ర నిర్ణయం రాజ్యాంగం నిర్దేశించిన అధికారాల పంపిణీని ఉల్లంఘించడం లేదని కోర్టు అభిప్రాయపడింది. ఢిల్లీ ప్రభుత్వ పరిధిలోకి రాని పోలీస్, ల్యాండ్, పబ్లిక్ ఆర్డర్ అంశాలను డీల్ చేసే చీఫ్ సెక్రటరీ పదవీ కాలం పొడిగించే అధికారం కేంద్రానికి ఉందని పేర్కొంది.

ప్రిమా ఫేసియా వ్యూ ఆధారంగా ఆరు నెలల పొడిగింపు నిర్ణయాన్ని తాము తీసుకున్నట్టు తెలిపింది. ఇది చట్ట, రాజ్యాంగ నిబంధనలకు లోబడి ఉందా అనే విషయాన్ని ఐదుగురు సభ్యుల ధర్మాసనం పరిశీలిస్తుందని తెలిపింది.

# ఇక అమెరికాలోనే 'హెచ్-1బీ' వీసా రెన్యువల్!




అమెరికాలో హెచ్-1బీ వీసా రెన్యువల్ ప్రక్రియను మరింత సులభంగా మార్చింది. కొన్ని కేటగిరీల హెచ్-1బీ వీసాలను దేశీయంగానే రెన్యువల్ చేసుకునేలా. ఓ పైలట్ ప్రోగ్రామ్ ను డిసెంబరులో ప్రారంభించనుంది. మూడు నెలల పాటు ఈ ప్రోగ్రామ్ అందుబాటులో ఉంటుందని వీసా సేవల డిప్యూటీ అసిస్టెంట్ సెక్రటరీ జూలీ స్టఫ్ వెల్లడించారు. తొలుత 20వేల మందికి ఈ పైలట్ ప్రోగ్రామ్ కింద వీసా రెన్యువల్ చేయనున్నారు.

"భారత్‌లో అమెరికా వీసాలకు డిమాండ్ ఎక్కువ. భారతీయ ప్రయాణికులకు వీలైనంత త్వరగా వీసా అపాయింట్‌మెంట్‌లు ఇచ్చేందుకు మేం ప్రయత్నిస్తున్నాం. అందులో ఒకటి దేశీయ వీసా రెన్యువల్ ప్రోగ్రామ్. ప్రస్తుతానికి దీన్ని పైలట్గా ప్రారంభించనున్నాం. డిసెంబరు నుంచి మూడు నెలల పాటు అమెరికాలో ఉంటున్న హెచ్-1బీ వీసాదారులు.. వారి స్వదేశాలకు వెళ్లకుండానే వీసాలను రెన్యువల్ చేసుకోవచ్చు. పైలట్ ప్రోగ్రామ్ కింద తొలుత 20వేల మందికి వీసాలను ఇక్కడే పునరుద్ధరిస్తాం. ఇందులో మెజార్టీ భాగం భారతీయులే ఉంటారు. క్రమక్రమంగా ఈ ప్రోగ్రామ్‌ను విస్తరిస్తాం" అని జూలీ వెల్లడించారు.

ఈ ప్రోగ్రామ్‌తో భారతీయులే అధిక ప్రయోజనం పొందుతారని తాము విశ్వసిస్తున్నట్లు ఆమె తెలిపారు. "ఈ సదుపాయంతో భారతీయులు వీసా అపాయింట్మెంట్ కోసం వారి దేశానికి వెళ్లాల్సిన అవసరం లేదు. అంతేగాక, భారత్‌లోని అమెరికా దౌత్య కార్యాలయాలు కూడా కొత్త దరఖాస్తులపై దృష్టిపెట్టొచ్చు" అని జూలీ పేర్కొన్నారు. త్వరలోనే దీనిపై అధికారిక నోటీసులు జారీ చేస్తామని, ఈ వీసా రెన్యువల్‌కు ఎవరు అర్హులు? ఎలా దరఖాస్తు చేసుకోవాలి? అన్న వివరాలను వెల్లడిస్తామని ఆమె తెలిపారు. ప్రస్తుతానికి ఈ ప్రోగ్రామ్‌ను కేవలం హెచ్-1బీ కేటగిరీ వర్క్ వీసాలకు మాత్రమే అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు స్పష్టం చేశారు.

అమెరికా కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు హెచ్-1బీ వీసా అవకాశం కల్పిస్తుంది. ఈ వీసాలను వినియోగిస్తున్న వారిలో భారతీయులే అధికం. గతంలో హెచ్-1బీ వీసా కలిగిన వారు తమ వీసా పునరుద్ధరణ లేదా స్టాంపింగ్ కోసం అమెరికాను విడిచి బయటకు వెళ్లాల్సిన అవసరం ఉండేది కాదు. 2004 వరకు ఇదే విధానం అమలయ్యేది. ఆ తర్వాత ఈ విధానంలో మార్పు చేశారు. హెచ్-1బీ వీసా కలిగిన వారు రెన్యువల్ కోసం తమ సొంత దేశానికి వెళ్లాల్సి ఉంటుంది. అక్కడి యూఎస్ కాన్సులేట్ కార్యాలయాల్లో వీసా పొడిగింపు ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే, కొన్ని సార్లు ఈ స్టాంపింగ్ కోసం వీసా అపాయింట్మెంట్‌కు నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంటోంది. ఈ క్రమంలోనే అలాంటి వారికి ప్రయోజనం చేకూర్చేలా ఈ డొమెస్టిక్ వర్క్ వీసా రెన్యువల్ ప్రోగ్రామ్‌ను అమెరికా అందుబాటులోకి తీసుకొస్తోంది.

**1.40లక్షల స్టూడెంట్ వీసాలు జారీ..**

అమెరికాలో ఉన్నత విద్యకోసం వెళ్లేవారిలో భారతీయుల సంఖ్య ఏటా పెరుగుతోంది. గతేడాది రికార్డు స్థాయిలో 1,40,000 పైగా మందికి అమెరికా విద్యార్థి వీసాలు జారీ చేసినట్లు జూలీ వెల్లడించారు. ఈ ఏడాదిలో ఈ సంఖ్య మరింత పెరగనున్నట్లు తెలిపారు. ఇక, భారతీయులకు వీసా అపాయింట్మెంట్ వెయిటింగ్ సమయాన్ని కూడా తగ్గించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## రేపటి నుండి జీ మెయిల్ ఖాతాలను తొలగింపు..

Gmail

ప్రపంచ వ్యాప్తంగా దీర్ఘకాలంగా వాడకంలోని Gmail ఖాతాలను తొలగిస్తున్నట్టు గూగుల్ ప్రకటించింది. గూగుల్ తన కొత్త ఇన్‌యాక్టివ్ పాలసీని ఆగస్ట్ 4న విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా డిసెంబర్ 1 తర్వాత యాక్టివ్‌గా లేని జీమెయిల్ ఖాతాలను తొలగించడం ప్రారంభించనున్నట్లు వినియోగదారులకు హెచ్చరించింది. వినియోగదారు రెండేళ్లలోపు లాగిన్ చేయకపోతే ఆ ఖాతాలను ఇన్‌యాక్టివ్‌గా పరిగణిస్తారు. ఒకసారి తొలగించిన తర్వాత కొత్త ఖాతా కోసం అదే Gmail చిరునామాను మళ్లీ ఉపయోగించ లేరని పేర్కొంది. అయితే ఖాతాను తొలగించే ముందు వినియోగదారులకు పలు మార్లు సమాచారం అందించిన తర్వాతే తుది చర్య తీసుకుంటామని తెలిపింది. కనీసం 8 నెలల ముందు ఈ రిమైండర్ ఇ-మెయిల్‌ను పంపుతామంది. ఇందులో భాగంగా గూగుల్ యాజమాన్యంలో ఉన్నందున యూట్యూబ్ అకౌంట్లను కూడా తొలగించనున్నారు.

**మీ ఖాతాను యాక్టివ్ ఉంచుకోవడం ఎలా**

వినియోగదారులు తమ ఖాతాలను యాక్టివేట్‌గా ఉంచడంలో సహాయపడే కొన్ని సులభమైన మార్గాలను గూగుల్ సూచించింది. అవి, ఇ-మెయిల్ చదవడం లేదా పంపడం, గూగుల్ డిస్క్‌ని ఉపయోగించడం, యూట్యూబ్ వీడియో చూడటం, ఫోటోను షేర్ చేయడం, యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవడం, గూగుల్ సెర్చ్‌ను ఉపయోగించడం, థర్డ్ పార్టీ అప్లికేషన్ల సేవకు గూగుల్‌తో సైన్ ఇన్ చేయడం ద్వారా అకౌంట్లను యాక్టివేట్‌గా పెట్టుకోవచ్చని తెలిపింది.

## పోప్ అనారోగ్యంతో దుబాయ్ పర్యటన రద్దు



అనారోగ్య కారణాలతో దుబాయ్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి ప్రపంచ వాతావరణ సదస్సుకు పోప్ హాజరుకావడం లేదని సమాచారం. డిసెంబరులో 87 ఏళ్లు నిండిన పోప్ ఫ్రాన్సిస్ చిన్న వయస్సులోనే ఊపిరితిత్తుల భాగాన్ని తొలగించారు. ఆయన గత వారం రోజులుగా న్యుమోనియా, జ్వరంతో బాధపడుతున్నారని వాటికన్ ప్యాలెస్ అడ్మినిస్ట్రేషన్ తెలిపింది. దీంతో పోప్ ఫ్రాన్సిస్ ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ స్థితిలో వైద్యుల సూచన మేరకు పోప్ దుబాయ్ పర్యటనను రద్దు చేసుకున్నట్లు సమాచారం.

## జపాన్ సముద్ర తీరంలో కూలిన అమెరికా యుద్ధ విమానం



అమెరికా సైనిక ఎయిర్‌క్రాఫ్ట్ ఘోర ప్రమాదానికి గురైంది. నివేదికల ప్రకారం.. అమెరికన్ సైనిక విమానం ఓస్ప్రే జపాన్ సమీపంలోని సముద్రంలో కూలిపోయింది. యకుషిమా దీవ్ సమీపంలో విమానం కూలి పోయింది. ప్రమాద సమయంలో ఎయిర్‌క్రాఫ్ట్‌లో 8 మంది ఉన్నట్టు ప్రాథమిక సమాచారం. దీనికి సంబంధించి మరింత సమాచారం అందాల్సి ఉంది. అయితే యుఎస్ మిలిటరీ వి-22 ఓస్ప్రే విమానం బుధవారం జపాన్లోని యకుషిమా ద్వీపం వద్ద సముద్రంలో కూలిపోవడంతో అందులో ఉన్న ఎనిమిది మంది మరణించారు. విమానంలో ఉన్నవారి భద్రతతో సహా ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు ఏమీ లేవని జపాన్ కోస్ట్ గార్డ్ ప్రతినిధి తెలిపారు.

జపాన్ స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2.47 గంటల సమయంలో సముద్రంలో ఓ విమానం కుప్పకూలినట్లు యకుషిమాకు చెందిన మత్స్యకారులు గుర్తించారు. వెంటనే వారు స్థానిక కోస్ట్‌గార్డ్‌కు సమాచారం అందించారు. తక్షణమే స్పందించిన కోస్ట్ గార్డ్ రెస్క్యూ టీమ్స్ ఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టాయి. కాగా, విమానం ఎడమ ఇంజిన్ మండిపోతూ సముద్రంలో పడిపోయిందని స్థానికులు మీడియాకు వెల్లడించారు. ఈ ప్రమాదంపై అమెరికా సాయుధ బలగాల నుంచి ఎలాంటి స్పందన రాలేదు.

ప్రమాదానికి గురైన ఓస్ప్రే ఎయిర్‌క్రాఫ్ట్ అమెరికా సైన్యానికి చెందిన ప్రత్యేకమైన విమానం. ఇది హెలికాప్టర్‌గా, విమానంగా పనిచేస్తుంది. ఈ ఏడాది ఆగస్టులో కూడా అమెరికా మెరైన్ విభాగానికి చెందిన రెండు ఓస్ప్రే విమానాలు డార్విన్ నుంచి 80 కిలోమీటర్ల దూరంలోని తివి ద్వీపానికి బయల్దేరాయి. వీటిల్లో ఒకటి కూలిపోయింది. ఇప్పటికే ఈ రకం విమానాలు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నాయి.

### ఉత్తరాఖండ్‌లో రెస్క్యూ ఆపరేషన్ విజయవంతం

## భారత్‌కు ఆస్ట్రేలియా ప్రధాని అభినందన

ఉత్తరాఖండ్‌లో కూలిపోయిన సిల్క్యారా సొరంగంలో చిక్కుకున్న 41 మంది కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకురావడానికి భారత అధికారులు విజయవంతంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నందుకు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ప్రశంసించారు. ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో, మిస్టర్ అల్బనీస్ ఆస్ట్రేలియాకు చెందిన అంతర్జాతీయ టన్నెలింగ్ నిపుణుడు ప్రొఫెసర్ ఆర్నాల్డ్ డిక్స్ పాత్రపై గర్వం వ్యక్తం చేశారు, అతను అనేక సవాళ్లను నావిగేట్ చేస్తూ రెండు వారాల పాటు సాగిన ఆపరేషన్‌ను పర్యవేక్షించాడు.




భారతదేశంలోని ఆస్ట్రేలియన్ హైకమిషనర్, ఫిలిప్ గ్రీన్ కూడా రెస్క్యూ ఆపరేషన్‌ను ప్రశంసించారు, ఇది అపారమైన విజయంగా పేర్కొన్నారు.

## అమెరికాలో భారత్ విద్యార్థిపై ట్రిపుల్ మర్డర్ కేసు





అమెరికాలోని న్యూజెర్సీలో 23 ఏండ్ల భారత విద్యార్థి ఓం బ్రహ్మదత్‌పై ట్రిపుల్ మర్డర్ కేసు నమోదు. సోమవారం తన నివాసంలో తాత, నాయినమ్మతో పాటు మామను కూడా కాల్చి చంపినట్టు స్థానిక పోలీసులు అభియోగాలు మోపారు. దిలీప్ కుమార్ బ్రహ్మదత్(72), బిందు బ్రహ్మదత్(72), యశ్‌కుమార్ బ్రహ్మదత్‌లను(38) ఓమ్ బ్రహ్మదత్ అనే వ్యక్తి హత్య చేసినట్టు పోలీసులు తేల్చారు. న్యూ దర్శమ్ రోడ్డులోని కొప్పోలా డ్రైవ్ వద్ద కాల్పుల శబ్దం వినబడడంతో పోలీసులు అక్కడకు వెళ్లినట్లు ప్రకటనలో తెలిపారు. భార్యాభర్తలు దిలీప్, బిందులు మర్డర్ కాగా, వాళ్ల కుమారుడు యశ్‌కుమార్ కూడా మరో ఫ్లోర్‌లో శవమై తేలాడు. హత్య జరిగిన రోజున ఓమ్‌కి ఫోన్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఆన్‌లైన్‌లో కొన్ని హ్యాండ్‌గన్‌తో హత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది.




## వంట నూనెతో నడిచిన విమానం

జెట్ ఫ్యుయల్ కాకుండా వంట నూనె ఇంధనంగా బ్రిటీష్ విమానాయన సంస్థ వర్జిన్ అట్లాంటిక్‌కు చెందిన కమర్షియల్ విమానం నింగిలోకి దూసుకెళ్లింది. దీంతో వందశాతం సుస్థిర విమాన ఇంధనం వినియోగించిన తొలి వాణిజ్య విమానంగా రికార్డు సృష్టించింది. సస్టెయినబుల్ ఏవియేషన్ ఫ్యూయెల్గా పిలిచే ఈ ఇంధనంతో గతంలో రాయల్ ఎయిర్ఫోర్స్ సరకు రవాణా విమానాన్ని నడిపించినప్పటికీ.. వందశాతం వంటనూనెతో నడిచిన ప్రయాణికుల విమానం మాత్రం ప్రపంచంలో ఇదే తొలిసారి కావడం విశేషం.

వంటనూనె ఇంధనం కలిగిన వర్జిన్ అట్లాంటికకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం లండన్ నుంచి న్యూయార్క్‌లోని జాన్ ఎఫ్ కెనడీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బయలుదేరింది. అందులో వర్జిన్ అట్లాంటిక్ వ్యవస్థాపకుడు రిచర్డ్ బ్రాన్సన్, ట్రాన్స్‌పోర్ట్ సెక్రటరీ మార్క్ హార్పర్ సహా ఇతర సిబ్బంది మాత్రమే అందులో ప్రయాణించారు. సాధారణ ప్రయాణికులను మాత్రం అనుమతించలేదు. 38వేల అడుగుల ఎత్తులో.. అట్లాంటిక్ సముద్రం మీదుగా ప్రయాణించి చరిత్ర సృష్టించినట్లు వర్జిన్ విమానయాన సంస్థ వెల్లడించింది.

సాధారణంగా జెట్ ఫ్యుయెల్ ఆధారంగానే విమానాలు ప్రయాణిస్తుంటాయి. కానీ, వీటివల్ల విడుదలయ్యే కర్బన ఉద్గారాలు వాతావరణ కాలుష్యానికి కారణమవుతున్నాయనే వాదన ఉంది. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఇంధనం కోసం అన్వేషణ సాగుతోంది. ఇందులో భాగంగా సుస్థిర విమాన ఇంధనం తయారీపై ఇంధన సంస్థలు దృష్టి సారించాయి.

సుస్థిర విమాన ఇంధనాన్ని రకరకాల పదార్థాలు, వ్యర్థాలు, పునరుత్పాదక బయోమాస్‌తో తయారు చేస్తారు. వేపుళ్ల వంటివి వండిన తర్వాత మిగిలి పోయిన నూనెలు, కొవ్వు పదార్థాలూ దీని తయారీలో వాడతారు. నూనె శాతం ఎక్కువగా ఉండే క్యామెలీనాను ఇందులో వినియోగిస్తారు. సంప్రదాయ విమాన ఇంధనంలోనూ ఈ ఎస్ఏఎఫ్‌ను గరిష్ఠంగా 50శాతం వరకు వాడుకోవచ్చు. సుస్థిర విమాన ఇంధనాన్ని వాణిజ్యపరంగా విమాన ప్రయాణాలకు వాడుకునేందుకు 2011లోనే ఆమోదం లభించింది. ఇటీవల రాయల్ ఎయిర్ఫోర్స్ ఈ తరహా విమానాన్ని నడిపించగా.. తాజాగా వందశాతం సుస్థిత ఇంధనంతో వర్జిన్ ఎయిర్‌లైన్స్ ప్రయాణికుల విమానం సుదీర్ఘ ప్రయాణం చేసింది.


యువగళంపై వైసీపీ
దిక్కుమాలిన రాజకీయాలు
లోకేష్ పాదయాత్రకు పోటెత్తుతున్న ప్రజలు
తట్టుకోలేక బయర్లు కమ్ముతున్న వైసీపీ నేతల కళ్లు
జనమే లేరని చెప్పుకునేందుకు ఆపసోపాలు
స్పందన లేదంటూ బ్లూ మీడియా అడ్డగోలు రాతలు
వైసీపీ డైవర్షన్ రాజకీయాలు ఇక పనిచేయవు
జనం డిసైడ్ అయిపోయారు.. ఎవరిని గెలిపించాలో!